UNIVERSAL LIBRARY
OU_206103
UNIVERSAL LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 80-1 P37K   Accession No. T 1514

Author పెద్దయ్య మహాకవి

Title కావ్యాలంకార చూడామణి

This book should be returned on or before the date last marked below

శ్రీరస్తు

కావ్యాలంకారచూడామణి

విన్నకోట పెద్దయ మహాకవి ప్రణీతము

తృతీయ ముద్రణము.

వేదము, వేంకటరాయ శాస్త్రి చేత

ముద్రితము.

చెన్నపురి

కేసరిముద్రాక్షరశాల

1929

వెల రు. 1.

కావ్యాలంకారచూడామణి

ప్రథమోల్లాసము

శ్రీవాగాస్పదయోః పరస్పరయుజోః ప్రత్యుత్సవశ్లాఘయోః
రాగాలాపనిరూఢయోర్యతిగణవ్యాపారపారీణయోః
సారస్యస్ఫురితేశ్వరయోరివ సదా సంగీతసాహిత్యయోః
ర్విద్వద్విశ్రమహేతుకం విహరతాం చాళుక్యవిశ్వప్రభోః. ౧

ఉ. పంకజముల్ గొలంచి తగ పొంతచరన్మధుపప్రసక్తికిన్
గొంకక పుష్పబాణరూపములన్ జనునాథుని వింతయుక్తిపైఁ
శంకకుఁ గాఁగ లచ్చి తిలకించి యజస్రము నుండుఁగాత ని
శ్శంకఁ జళుక్యవిశ్వమనుజప్రభుపుణ్యకటాక్షదృష్టులన్. ౨

చ. వరచతురాననప్రసిద్ధ వాసికి నెక్కుడు భద్రక్రమంబులన్
దిరుగుచు సంగతిప్రథనము కొమ్ముకొంబులఁ గానిపించుచున్
సరసవచస్సవిత్రి యగువాణి యలంకృతులన్ దనర్చి సు
స్థిరతఁ జళుక్యవిశ్వనృపచిత్తమునన్ విలసిల్లుచుండెడున్. ౩

సీ. శ్రీకంఠమౌండాద్రిశృంగాగ్రరంగమౌ రాజున కన్యయాంగ్రకరుఁడు
చాళుక్యవంశభూషణుఁడు శ్రీవిష్ణువర్ధనుఁ డనుమోదితారతులకుఁ దార
వృతకుమారాదాణాఖ్యుండు చాళుక్యభీముఁ డెన్నపకులాబ్ధి విధుండు
రాజమహేంద్రపురస్థాతి రాజనరేంద్రుఁ డెక్కునగాల యేలిభువన

తే. చంద్రధరకీ దానవాచేంద్రుఁ డగును చంద్ర
ధరణివల్లభుఁ డారాజుతండ్రితండ్రి
ఘనుఁడు మహేంద్రాఖ్యుఁ డెవ్వనికన్నతండ్రి
యతఁడు విశ్వేశ్వరుఁడు లక్కమాంబసుతుఁడు. ౪

శా. సర్వశ్రీఁ దనరారెవాఁ డగుటచే సంతుష్టచేతస్కుఁడై
సర్వజ్ఞత్వము రాజశేఖరతయున్ శంభుత్వము విశ్వనా
థోత్కర్షంబును విశ్వనాథుఁడు శివుం బోలించెఁ గాకున్న ని
ర్వ్యాజప్రతిభాతిభాగ్యశుభదస్తుత్యత్వముల్ గల్గునే. ౫

ఉ. అక్షరవైరివర్గుఁడు సమాశ్రితధర్ముఁడు దివ్యవాహినీ
విశ్రుతకీర్తి పుణ్యగుణవైభవవిభూషితమూర్తి మానసో

న్విశ్రుతరాజనీతి యధవీకృతభూవరభూతి సర్వలో
కాశ్రయచక్రవర్తి సమరారిచమూసమవర్తి శూరతన్. ౬

సీ. లక్ష్మీధరిత్రీసుపాలనప్రౌఢిమ రాజనారాయణప్రథ వహించి
హవ్యకవ్యార్థనిత్యప్రదానవ్యాప్తి సర్వలోకాశ్రయక్షమతఁ జెంది
త్రస్తశస్త్రాఖిలోద్ధరణక్రియాసిద్ధి ధరణీవరాహశబ్దమునఁ బేర్చి
గర్వితారాతివిఖండనోదారతఁ గరవాలభైరవఖ్యాతి వడసి

తే. కదనభీతులఁ బులు మేపి కాచి రాయ
గండగోపాలబిరుదసంగతిఁ దనర్చి
యవనిఁ బొగడొందు బహువిజయప్రవర్తి
చాగచాళుక్య విశ్వేశచక్రవర్తి. ౭

ఉ. ఎంచుఁ జళుక్యవిశ్వధరణీశ్వరు రాయకటారిసాళువ
స్పందన మొప్పఁ జెప్ప బహుపక్షబలంబునఁ గ్రందుఁ జేసి మి
న్నందినరాజసింహనివహంబులఁ బట్టి వధించి ప్రస్తుతిం
బొందినధార్తరాష్ట్రికులపూగములన్ గణియించు నాజులన్. ౮

వ. మఱియును;

సీ. వేదశాస్త్రరహస్య విధు లెల్లఁ బరికించి సవిఁ జతుర్వర్గప్రశస్తి నొంది
రాజవిద్యాతంత్రరక్తి సంభావించి వర్ణక్రమంబుల వల నెఱింగి
ఖ్యాతిపాయుర్వేదసంగతి నెగడొంది సంగీతసాహిత్యసరణి నేర్చి
తురగేభగోహణాదుల విశ్రుతికి నెక్కి యాయుష్యవిద్యల నతిశయిల్లి

తే. యచట నచ్చట నున్న కావ్యాగమములఁ
దెలిసి సత్కవిసౌకర్యసిద్ధికొఱకు
నొక్కచోటనె యొడఁగూర్ప నుత్సహించి
సత్కళావర్తి విశ్వేశచక్రవర్తి. ౯

మ. ననుఁ గావ్యక్రమవేది నర్చితబుధానందాదరాలోకితున్
మనితశ్రీగిరిజేశపాదయుగళున్ మాన్యున్ గళాకౌశలున్
వినుతున్ గౌశికగోత్రుఁ బెద్దనసుకవిఖ్యాతు రావించి స
ద్వినయం బొప్పఁగ నాదరించి తగ నావిశ్వేశ్వరుం డిట్లనున్. ౧౦

ఉ. భావరసప్రపంచమునఁ బర్వ నలంకృతిలక్షణంబు, ఛం
దోవిచితిప్రచారము, గుణాకలదస్ఫురదాంధ్రదేశభా
షావిధప్రసంగములచందము నందముగా నొనర్చి వి
ద్యావిధ గానిపించుటగదా చతురత్వ మనంగ మేదినిన్. ౧౧

క. అను నవ్విశ్వేశ్వరవిభు-ననుమతి యనునూత్నపోత మాధారము గా
ఘనరసరత్నాకరమునఁ-గనుఁగొని యొడఁగూర్చి యిత్తుఁ గబ్బపుమణులన్. ౧౨

షష్ఠ్యంతములు

క. లక్ష్మీపుత్త్రునకు నుపేం-ద్రక్ష్మావరనందనునకు ధర్మజ్ఞునకున్
లక్ష్మవిభేదనలాఘవ-లక్ష్మణునకు సర్వశాస్త్రలంపటమతికిన్. ౧౩

క. సింధురసత్త్వునకు మరు-త్సింధురసక్రీడదహితతృప్తికునకున్
బంధురశుభానుభవునకు-బంధురమావృద్ధికరణబహువిభవునకున్. ౧౪

క. చాళుక్యవిశ్వధరణీ-పాలునకు సమస్తభూపాలపరిపాలునకున్
శ్రీలునకు సమరవిజయ-శ్రీలలనాశ్లేషసౌఖ్యశీలున కెప్పుడున్. ౧౫

వ. అభ్యుదయపరంపరలకు కంపితస్థితి యావహిల్లునట్లుగా మద్విరచనీయం బగు కావ్యాలంకారచూడామణి యను నలంకార లక్షణంబునకుఁ బ్రథమావతరణం బెట్టిదనిన: ౧౬

చ. సరళవిరాజదుచ్చరణశస్తము వర్ణము, వర్ణపంక్తివి
స్తరము పదంబు, తత్పదవితానము వాక్యము, వాక్యభేదసుం
దరతర మర్థ, మర్థఘనతత్త్వవిబుద్ధము భావ, మట్టిభా
వరుచిరసుప్రసన్నవిభవంబు రసం బాడఁ గూర్ప నేర్చినన్. ౧౭

భావము

క. బహిరర్థాలంబనమై-విహరించు మనోవికారవిలసితము సువి
హితముగు భావ మన; నది-మహి విజ్ఞానంబు నా సుమతులం బరఁగున్. ౧౮

క. ఘనవిజ్ఞానం బాత్మకు-మనసున నే కలుగు నట్టిమనసున కబ్బుం
గనదింద్రియములచేతన్-వినఁగా వీనులకు నాదవు ప్రసయప్రాప్తిన్. ౧౯

భావభేదములు

తే. అట్టి విజ్ఞానకలిత మై యమరుభావ
మాత్మఁ బ్రవ్యక్త మై విభావానుభావ
సాత్త్వికవ్యభిచారి సంజ్ఞలఁ దనర్చు
నాల్గుతెఱఁగుల రసనిదానంబు గాఁగ. ౨౦

క. నవరసవిస్ఫుటకరణ-ప్రవణము లగు నుచితరుచిరభావము లెల్లన్
వివిధ స్త్రీపురుషులయం-దవిరళముగఁ బొడముఁ దెలియ నగు నవిభ్రాంతిన్. ౨౧

విభావములు

ఆ. అట్టి భావ మొప్పు నాలంబనంబు ను
ద్దీపనంబు నాఁగ ద్వివిధ మగుచు
నిఖిల రస విబోధ నిర్మాణ కారణంబు
లిత్తెఱంగు లెల్ల తెలియఁ దలయు. ౨౨

ఆలంబనవిభావము

క. ఆలంబనంబు నాఁగ ర-సాలంబన మైనరూపయౌవనకాంతి
శ్రీలావణ్యాదిక; మఱి-మూలము తద్వ్యక్తికిఁ బ్రబోధప్రద మై. ౨౩

ఉదాహరణము.

చ. చెలువుల నిండుచన్నుఁగవ నిక్కును, గామునితూపు కైవడిన్
వెలిఁగెడు రూపవిభ్రమము, విస్ఫురదారతఁ దేజరిల్లుఁ జా
పులజిగి, సొంపు వెట్టనివిభూషణ మై మెయి నంతకంతకున్
బలియుఁ, జళుక్యవిశ్వజనపాలునిమన్ననఁ గన్నయింతికిన్. ౨౪

ఉద్దీపనవిభావము

క. చలియింపక రస మింపుల-నొలయుచు నెవ్వానిచేత నుద్దీపించున్
గలఁగొన బుధులకు నవి యి-మ్ముల నుద్దీపనవిభావములు నాఁ బరఁగున్. ౨౫
క. ఆలంబనోక్తగుణములు-నాలంబనచేష్టితములు హారాలంకా
రాళియు నుత్సవశీలలు-నోలిన్ ఋతురాహ్వయంబు లుద్దీపనముల్. ౨౬
సీ. రూప లావణ్య తారుణ్యాది శారీర గుణము లాలంబనగుణము లరయ,
నంగనోచిత భావ హావ హేలాది సంగతియుఁ జేష్టితము గా సంగ్రహించు,
హార కేయూర మంజీర కంకణ కంఠికాదు లలంకరణాఖ్యఁ జెందు,
నుపవన జల చంద్రికోత్సవ వాస్తవశీల లాత్మ విహారంబు లనఁగఁ బరఁగు;
తే. నిట్టి యుద్దీపన విభావ హిత వినోద
విధవములఁ గాంచుఁ జాళుక్యవిశ్వవిభుఁడు
అలరువిల్తునిభంగి జయంతుపోల
భద్రచందమున నలకూబరునిపగిది. ౨౭

అనుభావములు

శా. భ్రూతాటానన రాగ దృగ్విలసనంబుల్ సాత్త్వికాంగికవా
క్పారుష్యంబును నోష్ఠకంపనము నాఁగం జెప్పు చేష్టాసమ
గ్ర్యాత్రం బై యనుభూతి కై రసము సొంపుల్ జెందఁ జేసి వి
ఖ్యాతం బై యనుభావ మొప్పు లలితవ్యక్త్యాకృతిన్ నోఁచుచున్. ౨౮
చ. వదనవికాసముల్, బొలయు వాలికచూపులు, లేఁతనిగ్గులోఁ
జాదలెడితారకల్, బొమల పాల్పడుపోకలు, మోవికెంపు లైఁ
గదిరెడిచిన్నినవ్వు, చెలికత్తెల కందము సేయుమాటలున్,
సుదతి చళుక్యవిశ్వనృపసుందరుఁ గెంగటఁ జెప్ప నొప్పగున్. ౨౯

సాత్త్వికభావములు

తే. సత్త్వ మన మనోవృత్తి, తజ్జంబు లైన
భావములు సాత్త్వికము లష్టభావితములు,

స్తంభ రోమాంచ బాష్ప వైస్వర్య కంప
విలయ వైవర్ణ్య ఘర్మ సంజ్ఞలఁ దనర్చు. ౩౦

స్తంభము

క. మే నెఱుఁగ కున్నయునికిన-నానాథయపార్ష్ణ దర్శన శ్రవణములన్
ప్రానువడి యునికి చేష్టా-హీన స్తంభంబు నాఁగ నెఱుఁగఁగ వలయున్. ౩౧
క. చాళుక్యవిభుని ఖేల-త్కౌలేయధ్వజపటముఁ గాంచి శ్రీధ్వజి, యని ను
న్నాల స్తంభస్థితికి-న్నాలుపడున్ బగఱ సాలభంజిక వోలెన్. ౩౨

రోమాంచము

క. ఆనందాతిశయంబునఁ-గానఁ బడుట రోమహర్ష కల్పనము సువి
మానిత రోమాంచం బనఁ-గా నిష్టస్పర్శన ప్రకాశనవిధులన్. ౩౩
క. మనమున విశ్వేశ్వరు నిడి-కొని గాఢాలింగనముల గొలబెడి చోటన్
దనువునఁ బొడమెడి పులకలు-వనితకు రాగాంకురముల వడువున నొప్పున్. ౩౪

అశ్రువు

క. అతిగాఢ సుఖహర్ష రోగముల-బ్రతిపాదిత మైన నేత్రపాథఃకణము
...తి యశ్రు వండ్రు, నఖముఖ-కృతిసూగ్గనవిషములు దానిక్రియ లగుఁగాన్. ౩౫
క. కలములలో విశ్వేశ్వ-పాలునికై వాలు మెఱయఁ బరిస్నపవనితా
లోలనయనాంబుదంబులు-వాలాయము గురియు నశ్రువర్షం బోలెన్. ౩౬

వైస్వర్యము

క. భయరోషహర్ష రోగల-నియతం బగు గద్గదస్వనిత్వం బది ని
శ్చయముగ వైస్వర్యం బగు-రయ ... బగుట. ౩౭
క. రాగముగ నలుకఁ జెప్పఁగ-నా ... విభుని ... లోకము చే
రాగాలాపక్రమము వి-రాగాలాపక్రమము ... కలదే. ౩౮

కంపము

అకస్మికయ ఁయితా-లోకన ... సుజను లో నగుదానన్
జేకూలుఁ గంప ...-వ్యాకులచల నాది నెఱుఁగవచ్చుం దెలియన్. ౩౯
క. మృదులతర చంద్రహాసము-... చాళుక్యవిభునిఁ గని భీరువు లై
మదవిమతులు వడవడ వడఁకు-... రాతఁ డుపేంద్రపుత్త్రకుఁడు గానఁ బాపా. ౪౦

ప్రళయము

క. ప్రళయము నా సుఖదుఃఖాదుల నింద్రియమార్గ్యనంబు దొలఁగుట; దానిన్
... యనది ధూమిపతన-... కారములచేఁ గను గొని చతురుల్. ౪౧
క. ఇమ్మహి నుపేంద్రపుత్త్రుఁడు-... సత్త్వం, బరిని
నెమ్మిఁ గనుఁగొన్నయంతనె... మూర్ఛిల్లి మేను నిలుకక పడలున్. ౪౨

వైవర్ణ్యము

క. మద రోష విషాదులఁ-గదిరెడుసహజాంగరుచివికల్పమునకుఁ జే
రొదవును వైవర్ణ్యం బన-నది వర్ణవ్యత్యయమున నగుఁ దెలియంగన్. ౪౩
క. సారమతి విశ్వనృపతిని-గోరిన సమకూఱ కున్నె కోర్కులు ధరణిన్?
గౌరయశస్స్ఫురణంబున సారూప్యపదంబు గలిగెఁ జామకు నోడలన్. ౪౪

స్వేదము

క. దయితాలింగనసురత-ప్రయాసకలనములఁ జెమరు వాటిల్లు మిథః
ప్రియదంపతులకు, నది గా-త్రయుతార్ద్రత్వమునఁ దెలియఁ దగుఁ జతురులకున్.
క. ఇల విశ్వనృపతిచంద్రుని-లలితకరస్పర్శనములఁ లలన గరంగెన్,
దలపోయ దీనియొడ లి-మ్ముల నలవిధి చంద్రకాంతమునఁ జేసెఁ జుమీ. ౪౬

సంచారిభావములు

తే. స్థాయిభావంబునందు నిత్యత్వ ముడిగి
వ్యభిచరించుచు నబ్ధిభంగాళివోలె
నోలిఁ బొడముచు నడఁగుచు నుంటఁ జేసి
యొసఁగు సంచారిభావంబు లెఱుఁగవలయు. ౪౭
సీ. గ్లాని నిర్వేద శంకా మదాసూయలు నాలస్య దైన్య శ్రమాహ్వయములు
స్మృతి మోహ చపలతా చింతలును విషాద సుప్తి విబోధ కౌత్సుక్యములును
నావేగ గర్వ హ ర్షామర్ష నిద్రలు మ త్యపస్మార కో న్మాదములును
త్రా సోగ్రతా జడతా వితర్కంబులు నవహిత్థ ధృతి మరణాభిధములు
తే. వ్యాధియును వ్రీడయును ననవరుసఁగృతుల-సాగు ముప్పదిమూఁడు సంచారిభావ
చయము వాని నెఱుంగక జరుగ దంద్రు-రసవివేచనచాతుర్యరంజనంబు. ౪౮

గ్లాని

క. మానస మెరియఁగ మేనికి-నానాదౌర్బల్యకారణం బై యొంటన్
మాననిపశ్చాత్తాపము-గ్లాని యనఁగఁ బరఁగు సుకవికల్పనవిధులన్. ౪౯
క. శ్రీకరుఁ డగువిశ్వేశ్వరు-భీకర ధరణీవరాహ బిరుద భరాత్మున్
జేకొని మది ధరియించిన-యీకోమలి క్లేశ ముడుప నింతులతరమే? ౫౦

శంక

క. ఇదియును నదియును నట్లయి-యొదవెడునో కో యనఁగఁ బొడము నూహాపోహా
స్పద మై చనునను మానము-మది శంక యనంగ బుద్ధిమంతుల కెక్కున్. ౫౧
క. స్తనితము తత్ప్రతిననదము-విని ధాటీపటహనాదవిభ్రాంతి మెయిన్
వెనుకకు ముందటిదెసకును-జన శంకింపుదురు విశ్వజనపతిశత్రుల్. ౫౨

నిర్వేదము

క. దుర్విధఫలత నిష్కారణ-దుర్వారప్రతిభ గలిగి తోఁపమి మొదలై
పర్వెడుచిత్తవ్యథచే-నిర్వేదం బావహిల్లు సోష్ణనిశ్వసనంబై. ౫౩

క. ఈనోములేల నోమఁగ? నీ నవశశిరోపచార మేటికి? చెలఁతా
మానుప విశ్వేశ్వరుఁడే; నానాఁటికి మనుప రాజనారాయణుఁడే. ౫౪

మదము

క. మదిరాకృతమోహము సం-పదుదిత హాస్యము గళాదిసాటవమును స
మ్మదమున కుదయింపఁగ నా-స్పదములు, తెలియంగవలయు భావజ్ఞు లిలన్. ౫౫

క. కించిత్స్వల్పదవిద్యో-దంచిత మదిరా మదావిలాత్ముల నేర్పుల్
మించుఁ బిశాచకోలుపుల, నించునె విశ్వేశుమేటి నిర్వ్యసనసభలోన్ ? ౫౬

అసూయ

క. పరబలముపవిద్యాసుం-దరతలకు సహింపలేక తలు పరదోషా
చరణము గల్పించుటచే-నరయ నసూయాభిధాన మై నెగడొందున్. ౫౭

క. ఈమహి విశ్వేశ్వరుచే-శ్రీమహిమన్ గన్నకవిగరిష్ఠు లసూయల్
వేమఱు భావింతురు చిం-తామణి సురధేను కల్పతరువులతోడన్. ౫౮

ఆలస్యము

క. పొందుగ నిజకృత్యంబుల-మందోద్యోగంబు చేసి మసలుటయు కదా
గొందును నాలస్యం బీ-చందం బతిప్రీతి నెఱుఁగ జనుఁ జతురులకున్. ౫౯

క. చాళుక్యవిశ్వవిభుతో-నాలమునకుఁ గడఁగువిమతు లలసు లగుటయున్;
జాలఁగ వన్నెలు వెట్టక-యాలస్యము చేసి రచట నవరాంగనలున్. ౬౦

దైన్యము

క. విపదాప్తి విత్తహరణ-స్వపతినిరాకృతుల నుద్భవం బయ్యెడు త [౬౧
త్కృపణత్వము దైన్యం-బగుఁ గృప కాస్పదమగుచుఁ జూడఁ గృతపుణ్యులచేన్.

క. పరగండభైరవునియు-ద్ధురధాటీపటుత యెట్టిదో రిపుభూభృ
త్పురవరపురంధ్రిముఖములు-సరి నొక్కట దైన్య మంద్రు జను లరయంగన్. ౬౨

శ్రమము

క. సురతక్లేశాయాసా-తురనిరమనాదికములఁ దోఁతెంచు శ్రమం;
బరసి తెలియంగవలయును-దరశ్వాసాది ఘర్మతనువిదశనలన్. ౬౩

క. అడవులకై యగ్రములకై-యడుగడుగున సలఁత వొడమ నడలుచుఁ జని రీ
పడఁతుకలు పతులు మనుగడ-వడరఁగ గరవాలభైరవార్భటి సేయన్. ౬౪

స్మృతి

క. అమరఁ బురాకృతసుఖదుః-ఖములం దలపోసి పోసి కనుఁగొనుటకు నై
నమితోన్నమితాననముగ-నెమకుట సంస్మృతి యనంగ నెలకొనుఁ దలఁపన్. ౬౫

ఉ. ''ఈసుగచాపదీప్తులకు నీడు సుమీ మన సాలరత్న వి
న్యాసము, శీతటిల్లతలయచ్చు గదా మన లాసికాతనూ
ల్లాసము, శీఘనోపలములం దెగడున్ మన మౌక్తికావళీ
భాసము,'' లంచు విశ్వజనపాలవిరోధి దలంచుఁ గానలన్. ౬౬

మోహము

క. భయదుఃఖావేశమహా-మయచింతనవిధుల నెఱయ మునుఁగొను మూర్ఛా
దయ మగు మోహం బనఁజను నయుక్త మవివేకసరణి ననుఁ దెలియంగన్. ౬౭

ఉ. అద్దముఁ జూచి బిట్టులుకు, నానతిఁ జేసిన సందలించు, న
మ్ముద్దియ విశ్వనాథునుపయి ముచ్చట చేసినయంతనుండి; యి
కద్దె నెకోంగి సంగరుని గానఁగ నీదు, పికంబు గూయ న
న్నిద్దపుద్రోఁతె మాన్పుడుదు, నెవ్వేళ లిచ్చ యెకోంగి నిచ్చలున్. ౬౮

చపలత

క. రాగద్వేషాదులచే-సాగదు చంచలత పేరు చపలత, నిజనా
థాగోవిస్ఫురతతికా రాగవి నెఱుఁగంగవలయు నంభ్రము రసజ్ఞుల్. ౬౯

ఉ. నెయ్యపుబోటి మున్న చెలి నించినవార్త తెలుంగ కున్న యీ
బోయ్యలి విశ్వభూవిభుని మార్గమునం గని రాగశక్తి పై
తియ్యపునవ్వు హాతెఱకుఁ దెచ్చె, వడి న్నుచమండలంబు పైఁ
బయ్యెద చక్కఁ జేర్చెఁ, బొలపంబు నమర్చెఁ గటాక్షవీక్షలన్. ౭౦

చింత

క. తనయ దనిష్టాగమనం-బున నగు తలపోఁత పేరు వో చింత యనన్;
మనసున నెలకొనుదానిన్-గనునది సంతాపసోత్సుకధ్యానమునన్. ౭౧

ఉ. తిగముగ విశ్వభూవిభుఁడు చేర్చిన దేరక త్రోచి పిమ్మటన్
దరుణి తనీకుతో వెస యుదంబునఁ జన్నమనంబుఁ బ్రిప్పఁగా
వెర వతీ చింతినొంగ, పృథివీతల మూరక వ్రాయు, బోటులన్
బరువడిఁ జూచి నిట్టపడుఁ, బాయనిశీరత మూరు బుద్ధిలోన్. ౭౨

విషాదము

క. అచ్చెఁ దగులాభ మని మడి-నుచ్చైడుచో నంతరాయ మొనఁగూడుటయున్
బ్రచ్చిరొను వెఱగుపా టని-నిబ్బరపువిషాద మనఁగ నెగడుం జూడన్. ౭౩

క. 'ఇనుఁ డరిగెఁ, దిమిర మది కను-కని పర్విడు, విశ్వనాథుకడ కేఁగద నే'
నని యొకమానిని దలఁపఁగ-ఘనకరములు నిగుడ ధవళకరుఁ డుదయించెన్. ౧౪

సుప్తి

క. లీనేంద్రియ మై విషయ-ధ్యానంబునఁ గొలుపనంతరంగములోనన్
గానఁబడు కలల కెల్ల ని-దానం బగు సుప్తి, దానిఁ దనుఁ దెలియంగన్. ౧౫

క. నుత్యచరిత విశ్వేశ్వర-కృత్యము సంకల్పసుప్రకీర్ణము నగు సా
హిత్యమును మరగి సుప్తికి-నిత్యత్వము గలుగఁ గోరు నెలఁతుక యొప్పుదున్. ౧౬

బోధము

క. ఇంద్రియములు చిత్తమున క-తంద్రత లో నగుటఁ జెప్పఁ దగు బోధముగా,
రంద్రవికారవిలోచన-సాంద్రవికారముల నెఱుఁగఁ జనుఁ దజ్ఞులకున్. ౧౭

క. విశ్వేశ్వరుండు పాలిత-విశ్వంభరుఁ డనుచు బుధులు వేదప్రముఖా
నశ్వరవిద్యలయందున్-శశ్వత్ప్రతిబోధసిద్ధిఁ జాటిరి జగతిన్. ౧౮

ఔత్సుక్యము

క. గురుబంధు ప్రియ ధరణీ-వరవనితాలోకనాగి వాంఛలచేతన్
బరు వగు నౌత్సుక్యము త-త్త్వరత విలంబమునఁ గానవచ్చుఁ జెలిమిన్. ౧౯

క. ధరణీవరామాలక్ష్మణుఁ-డరిలక్ష్మి వహింప వచ్చునప్పుడు నగరీ
తరుణులు తొడవులు వీడ్వడఁ-బోరిఁ దొడిగెదు రౌత్సుకంబు పొల్పుగఁ జూడన్. ౨౦

ఆవేగము

క. అమితవిచిత్రాలోచన-సముదయంబుల సంభ్రమించుసంభ్రమ మావే
గము నాఁబడు; ననుచిత ని-ర్గమనస్థలనాదికములఁ గనుఁగొనవలయున్. ౨౧

క. సౌభాగ్యవిశ్వభూవర-ప్రబలజయశ్రీలఁ జూడఁ బఱతెంచు తఱిన్
గబరీకుచజఘనంబుల-నిబిడత ననియాడఁ బదము నెలఁతలనడుముల్. ౨౨

గర్వము

క. రిపుతర్జనవాచాటము-విపులాత్మోత్కర్షకథనవికటము రూపా
లుపమును నగుభుజదర్పము-నిపుణులు గర్వం బనంగ నెగడుచునుందున్. ౨౩

క. బాణకళాగర్వమునఁ గృ-పాణాహంకారగరిమఁ బాటిరొ సమర
శ్రేణీవిహారణవికట-క్షోణీశులు రాయగండ గోపాలునకున్. ౨౪

హర్షము

క. దయితాలోకన విధవో-దయ కదన స్తుతులవలనఁ దగ నుదయించున్
బ్రమోదమదము హర్షం బం-గయుతప్రస్వేదపులకకలితం బగుచున్. ౨౫

క. కరవాలభైరవాంకుని-కరవాలభుజంగి పోరఁ గడు హర్షించున్
బరువడిఁ బరభూపాలక-సరసప్రాణానిలముల సరిఁ జవిఁ గొనుచున్. ౨౬

అమర్షము

క. అపరాధులపై మనమునఁ-గుపితాత్మున కుద్భవించుకోప మమర్షం
బుపగతమత్సరపాప-వ్యపదేశంబులను నెఱుఁగ నగుఁ జతురులకున్. ౨౭

క. పరబలములఁ గనుఁగొని. జము-కరణిం గనుఁగొనల నగ్నికణము లురులు నీ
వరగండభైరవునిభట-వరుల యమర్షంబు పొగడవశమే పోరన్ ౨౮

నిద్ర

క. అలవున నలసత సురతా-కులతన్ బ్రణయోపపన్నభోగులచే
నలవడు నిద్ర, యది యి-మ్ముల ముకుళితనయనమాత్రమున నెఱుఁగఁబడున్.

గీ. చెలువ చళుక్య విశ్వనృపుచే మరుతాపుల నెల్ల గెల్చి యి
ష్టుల సుఖనిద్ర సేయుతతి బోటులచూపుల కిం పొనర్చె న
య్యలికములఁ ద్రాలునలకోటియుఁ దిన్ననియూర్పుతావికిన్
తేలఁ గడుం దేంట్లనఁ గాని సేయుచుఁ గొండొకసేపు శయ్యపై. ౩౦

మతి

క. సహజార్థతత్త్వసంశయ-మహితవినిర్వాహణశక్తి మతి యనఁ బరఁగున్
ముహురుద్భూతప్రతిభా-విహరణమున నెఱుఁగఁ దగు వివేకప్రౌఢిన్. ౩౧

ఉ. సాయక కొల్చువారల సుపర్వులఁ జేయుట, వైరులం బలో
పాయసుదర్శనాంచలవిధగ్నులఁ జేయుట, నుర్వి రాజనా
రాయణుఁ డంట, నిశ్చయమ యంచు సుధీంద్రులు విశ్వమేదినీ
నాయకు సత్ప్రభావకథనంబు మహిన్ బ్రచరింతు రెప్పుడున్. ౩౨

అపస్మారము

క. భూతావేశక్లమమో-హాతురవికృతులఁ దనర్చి యాత్మలయం బు
ద్భూత మగు నపస్మారము-చేతోగతి నెఱుఁగవలయుఁ జేష్టాదులచేన్. ౩౩

క. భేరీరావంబులు విని-వైరులు కరవాలభైరవభ్రాంతి నప
స్మారులగతిఁ దూగులుచుఁ దల-జీరఁ దెలుంగరు భయోపచితి యుట్టిపడన్. ౩౪

ఉన్మాదము

క. చిత్తప్రియవనితాహృతిఁ-బిత్తోద్రేకమునఁ గలుగుఁ బ్రథమోన్మాదం
బిత్తెఱఁ గెఱుఁగుదు రుల్లా-యత్తాచేతన సచేతనామలయంగున్. ౩౫

మ. హరిణశ్రేణిఁ గురంగమప్రతతిగా నర్పించి మేఘంబులన్
గరులన్ జేసి ద్రుమంబులన్ భటులఁగాఁ గల్పించి పోరాటకున్

నిరుగక జాతురు భ్రాంతు లై తలుచు ధాత్రీపాలు రున్మాదకా
తరబుద్ధిఁ బరగండభైరవునితోఁ దత్తత్ప్రదేశంబులన్. ౯౬

త్రాసము

క. చిత్తమున నున్న యునికిని-హత్తెదుభయకలన త్రాస మనఁ జనుఁ గ్రూరో
ద్వృత్త నృప దర్శనాదిని-మిత్తంబులఁ బుట్టు నెతిఁగి మెలఁగఁగవలయున్. ౯౭

క. ధరణీవరాహుశౌరీ-విరావ మాలించి వైరివీరులు విక్రా
తురులై సాగర గిరి గహ్వర-దరద్ర్యమస్థలముల కరుగుదు రోలిన్. ౯౮

ఉగ్రత

క. దండించుచోట నుండెడు-చండతయే యుగ్రతాఖ్యఁ జనుఁ గలియంగా
ఖండన తాడన తర్జన-ఖండనముల చేత నెఱుఁగఁదగు భావజ్ఞుల్. ౯౯

క. మ్రొక్కఁడు బిరుదము లుడిగియు-మ్రొక్కం డెట్టి సేయు నన్నమనుజపతుల కా
యక్కజ మగువిశ్వేశ్వరు-డ్రెక్కలఁ గమరిపోక డ్రిమ్మర వరసి. ౧౦౦

జడత

క. జడత యది కడు ముదంబునఁ-బడు నిష్టానిష్టకర్మ భంజనములచే
నడరెడుభయమోహాదులు-నొడగెడు నెమ్మిఁ బనులవరుసఁ దోఁపింపన్. ౧౦౧

క. ప్రణయమున రాజనారా-యణుఁడు దతిశౌర్యముగఁ జేయు నాదరము గని
క్షణమాత్ర నఖిలనృపతులు-ప్రణతిప్రముఖులకుఁ జొరరు పరమాత్ములు న్. ౧౦౨

వితర్కము

క. నిగిడి యనుమానత్వ-మగున వితర్కంబు, దానిఁ గనుఁగొనఁ బనుల
పూనమునఁ జరురుదు తర్క-గణకార్యవిభేదబుధరసికతచేతన్. ౧౦౩

క. శ్రీవిశ్వవిభుఁడు చేసిన-యీవెరగుల కలుగవలయు నలిగిన పదపున్
భావింప నతఁడు ధీరుఁడు-వారిని ననుఁదేర్పఁ దలనువడిఁ బడవలయున్. ౧౦౪

అవహిత్థ

క. కడు హర్షంబున మదిలో-నడగెడు ననురాగ మొప్ప వచ్చెదు వెరవ
ప్పుడఁ తెలిపి నవహిత్థ యనం-బడు నూత్నవిచేష్టితములు పరికింపంగన్. ౧౦౫

క. ఆవిరళముగ విశ్వమహీ-ధవుగుణములు పొగడుచోటఁ దదలతమతి గా
చెవిఁ బెట్టుచు నొకముద్దియ-నవిచరువులు గజపెఁ గిరశాబంబులకున్. ౧౦౬

ధృతి

క. ఎట్టిపదార్థము లబ్బిన-నొట్టిడిన బ్లంట నోప నొల్లక మదిలో
గట్టి యపు దిట్టతన మది-యిట్టులముగ ధృతియనంగ నెంచునుఁ బరఁగున్. ౧౦౭

క. చాళుక్యవిశ్వవిభుచేఁ-గ్రోలఁగ దనరారుబుధులు చేకొన రవనీ
పాలానీతపటీరను-కాలాగురుచంద్రగంధకోటుల నైనన్. ౧౦౮

మ ర ణ ము

క. ఖర శౌనల గో గాయుధ-విరహాదులవలన నగు వివేకింపంగా
మరణము, నయననిమీలన-విరళశ్వాసాంగవర్ణవిధిఁ దెలియు నగున్. ౧౦౯
క. కరవాలభైరవుని ఘని-నరి చావక చచ్చినట్ల యటు పడి యుండెన్
పోరి నూర్పు లణఁచి కొప్పలు-మరలింపక గాజువాతి ప్రాన్పడి భీతిన్. ౧౧౦

వ్యాధి

క. జ్వరమున నైనను విగహ-జ్వరమున నైనను దనర్చుసంతాపము వి
స్ఫురితవ్యాధి యనంబడు-శరీరసాదాదివిధులఁ జనుఁ దెలియంగన్. ౧౧౧
క. కేలెరియు నొడలు దడివిసఁ-గోలంబయు లూర్పులేశఖుల మండిపడున్,
చాళుక్యవిభునిఁ జూచిన-బాలికపరితాప మెన్నఁ బని లేదింకన్. ౧౧౨

వ్రీడ

క. మెయిచెలువులు పరికించుచు-నయిరునిఁ గట్టెగగఁ జూచి తల వంచినను
ద్రియసాబగు వ్రీడ యొలుఁగుఁడు-నయనచ్ఛాదనదర్శనప్రసరములన్. ౧౧౩
ఉ. వేడుకవిశ్వనాథపృథివీవరసుందరు బిట్టు చూచి లో
న్రోడన సిగ్గు దట్టుడుఁ దొంగలి కొప్పలకప్పలోనఁ జే
ట్టాడెడుమాడ్కి [illegible] ప్పఁ గుసుమాయుధశూరముఖుండనందు నా
టాడెడుపువ్వుఁదూపు లన నంగనకుం బరికింపుఁడాయలన్. ౧౧౪

స్థా యి భా వ ము లు

తే. లక్ష్యసంభావితవిభావకానుభావ
సాత్త్వికవ్యభిచారిసంఘము లఁ బెనచ్చి
భావములచేత సువ్యక్తిఁ గాంచు నెద
వాని రసికులు స్థాయిభావంబు లండ్రు. ౧౧౫
క. రతి హాస శోక కోపము-లతులోత్సాహంబు భయసమాఖ్య జుగుప్సా
కృతి విస్మయ శమములు నా-సతతిన్ స్థాయిభావసంపద నొందున్. ౧౧౬

ర తి

క. సంభోగావాప్తికృతా-రంభస్పృహసాంపుజేయు రతి యనఁ బరఁగున్
సంభృతచేతఃకుతుకవి-జృంభణమున నెలుఁగడుగు రసికముఖ్యులకున్. ౧౧౭
క. మంగళమాపవిలాససీ-తాంగనఁ బసవిశ్వనాథునందు మెలఁగు నీ
యంగనకోరిక సతతము-శృంగారస్థానజాతచేష్టాంగకమై. ౧౧౮

హాసము

క. అతివికృతదర్శనాభా-షితచేష్టాగతులచేతఁ జేపడుహాస
ప్రతిపాదన; మెఱుఁగం దగుఁ-జతురులు చేతోవికారసరసతచేతన్. ౧౧౯

క. చాళుక్యవిభునిఁ దలఁచిన-హేలలు నీనుమతిచేత నెఱిఁగితి మనుడున్
లీలాహాసమునకు నా-వాలము గావించె నింతి వచనోపరమున్. ౧౨౦

శోకము

క. శోకం బనఁగను మదిలో-నాకస్మికవిపదవాప్తి నడరెడుదుఃఖ
వ్యాకులత, దాని నెఱుఁగుఁడు-చేకొని రసభేదసిద్ధి చేయుటకొఱకున్. ౧౨౧

క. ఈకోలభృద్భుజా నసిపెను బోకులచే నఱ్ఱుఁగడుపుఁ బొలిసినయరినా
రీకులము నెరయ శోకం-బాకారము దాల్చినట్లు యుండె నింబులలోన్. ౧౨౨

రోషము

క. పరకృతధిక్కారాదుల-నగు నకలుషంబు రోష మనఁగాఁ బేర్చున్
పారిఁబోరఁ గనలుచునుండెడు-పగుసున నెఱుఁగంగవలయు భావజ్ఞులకున్.

క. ఏపారిలోన నైనను-నేపారు చళుక్యవిభుని యొసకపురూపా
టోపము దీపించుఁ గడున్-రూపింపఁగఁ గల్పసమయరుద్రాకృతిగా. ౧౨౪

ఉత్సాహము

క. మత్సరమగ్నమును ప్రజ-గత్సంకీర్తినము నైనకడిమి నదరు నా
సత్త్వోత్సాహప్రయత్నం-బుత్సాహం బనఁగఁ బరఁగు నరుతేజమునన్. ౧౨౫

క. శంకింపక సురవనితా-శంకరు లనువిశ్వవిభుని సమిధటులకున్
బింకముగ మేను లుబ్బఁగ-గంకణములు విరిసె శౌర్యగరిమోల్పత్తిన్. ౧౨౬

భయము

క. భయ మనఁగ ఘోరసత్వ-వ్యయకరణం బగుచు సంతసంగిమునందున్
క్షయమునకు వెఱచువెఱ పది-నియతిం బగుచుండుఁ బ్రాణినికరంబులకున్.

క. కరవాలక్షితిపునికర-కరవాలప్రఫలసొబగు గలుగుటని కగా
పరికింపఁగ నెచ్చటఁ బర-ధరణీశులమొగులంబు తలచూప దిలన్. ౧౨౮

జుగుప్స

క. హేయోపాదకవస్తుని-కాయశ్రవణావలోకకథనంబులచే
నాయతి మకురోలెతు మరి-యోయెడలఁ జుగుప్స యనఁగ నింపులఁ జెలుచున్.

క. ఓరుదములు పట్టుకొని తుది-రుధిరదాగ్రము నిలుప లేనిబిరుసున్నపులకున్
బరికించి రోయు నని మొనన-సరు దగఁపరగండభైరవాంకుఁడు లీలన్. ౧౩౦

విస్మయము

క. శ్రవణాలోకాపూర్వ-ప్రవరచమత్కారమైన బంధురకృత్యం
బవని నగు విస్మయం బనఁ-బ్రవీణు లెఱుఁగంగవలయుఁ బ్రచురప్రతిభన్.

క. అసముఁ డగువిశ్వభూవిభు-నసిధారాశితజలను లరినారీదృ
గ్విసరములఁ దొరుఁగుచున్న వి-కసుగంటక విస్మయంబు గాదె తలంపన్.

శమము

క. నూరీకృతసంసారవి-కారము శమ మనఁగ నిగమసారం బై తొం
పారు నది గలిగె నేని వి-చారము గడు నొప్పు నెప్పుడు చతురుల కిల్లన్.

క. చాళుక్యవిశ్వవిభుఁడు మ-హీలలనాపాలనమున నెసక మెసఁగుచో
నోలి యతీంద్రులు మనముల-నాలవపురుషార్థసరణి ననిచిరి మిగులన్.

మ. ఇది నానావిధభావబోధపద మిం దేరాజు రాజత్కళా
సదనం బై విహరించు నాతఁడుగదా సంగీతసాహిత్యసం
పదత్రోవం జనఁ జాలుఁ, జాలిన భవాపాయంబుఁ దూలించు స
మ్మదలీలన్ గృతకృత్యుఁడై నెగడు సమ్యగ్రాజతేజోనిధీ! ౧౩౫

ఉ. సోమకులాబ్ధిచంద్రుఁడు యశోధవళీకృతదిగ్గజేంద్రుఁడు
శ్రీమహిళాభిరాముఁడు నవీనభుజాబలరాముఁ డంగనా
రామవసంతుఁ డున్నమితరాజజయంతుఁడు నైరిఘోరసం
గ్రామధనంజయుండు రిపుకాననదావధనంజయుం డిలన్. ౧౩౬

క. కంఠీరవకుమారుఁడు శ్రీ-కంఠపదస్మరణవిగతకల్మషుఁ డనుపమ
త్కంఠత్రిగాహ్వజ్ఞుఁడు వై-కుంఠపరాక్రముఁడు విదనకోవిదుఁ డెప్పుడున్. ౧౩౭

మాలిని

అతులవిభవసత్కీర్తిం దక్షసంపన్నవిక్రం
డలిసురగిరిధీరుం డాత్తవిద్యావరిష్ఠుం
డలినుతనువిలాసుం డంగనాళీవిలాసుం
డితరనృపతిపూజ్యుం డిద్ధరాజ్యుండు నితిన్. ౧౩౮

గద్యము

ఇతిశ్రీమత్కుమారమణి నరణాకరపిండవంశ్యన గోవిందామాత్యనందన
వివిధబుధవిధేయ విన్నకోటపెద్దయనామధేయవిరచితం బైన కావ్యా
లంకారచూడామణి యను నలంకారశాస్త్రంబున భావప్ర
పంచప్రకటనసముద్దేశ్యం బగు ద్వితీయోల్లాసము.

ద్వితీయోల్లాసము

క. శ్రీలుఁడు ప్రణతావనిపతి-మౌళిమణిద్యుతిసమేతమంజీరుఁడు తే
జోలంకారుఁడు ధృతిసుర-శైలుఁడు చాళుక్యవిశ్వజనపాలుఁ డిలన్. ౧

శా. శ్రీ నిండారఁగ లోకరక్షకొఱకై సిద్ధించుటం జేసి ల
క్ష్మీనాథుం డనునయ్యుపేంద్రుఁ డిటు లేఁగెన్ గాన నీనాతిన
క్ష్మీనాథుం డగు విశ్వనాథునకు శృంగారాద్యనాథత్వ మెం
తే నొప్పం బ్రణుతింప నంచుఁ గవు లుత్ప్రేక్షింతు రెల్లప్పుడున్. ౨

క. కావున నుపేంద్రునకుల-క్ష్మీవనితకు దనయుఁ డైన శ్రీవిశ్వే
శ్వరునకుఁ బ్రియకరముగ-భావితశృంగారరసముఁ బ్రణుతింతుఁ దగన్. ౩

క. ఉక్తవిభావాదులచే-వ్యక్తనవస్థాయిరూపభావంబులు సు
వ్యక్తములై నిజగుణసం-సక్తములై రసము లన రసత్వము నొందున్. ౪

తే. స్థాయిభావంబులకు ననుసారు లైన
తద్విభావాదులను రసత్వంబు గలుగఁ
బరఁగ నెన్నరుఁ బాకసంప్రాప్తిఁ జేసి
తగుఘృతత్వంబు గలుగు నందమున నెపుడు. ౫

క. వినువారికిఁ గనువారికిఁ-దనరువిభావానుభావ [illegible]
ఘనరసపోషకములు నాఁ-జనుఁ గవితానాట్యములఁ [illegible]. ౬

తే. ప్రౌఢలకుఁ గావ్యములయందుఁ బొందు రసము,
ప్రేష్టలకు నాట్యములయందుఁ బనరు రసము,
స్ఫుటవిభావానుభావసంఘటనచేత
సాత్త్వికవ్యభిచారిసంసక్తిచేత. ౭

క. రస మారోప్యం బగుటన్-బొసఁగదు నాట్యములయందుఁ, బొల్పుగ దత్త
త్ప్రిసరస్మరణముచేతన్-వెస సామాజికులయందు వేద్యకు నెల వై. ౮

శృంగారరసము

క. అతులానందాత్మక మగు-రతి యా విభావానుభావరంజనముల సం
వృత మై శృంగారరసా-కృతిఁ జెందు మనోనురాగకీలితగతులన్. ౯

క. ద్వివిధం బగు శృంగారం-బవి సంభోగసంభవాత్మకమును నై
తవవిప్రలంభజము నన-యువతిప్రియజనులవలన నుదితం బగుచున్. ౧౦

సంభోగశృంగారము

క. అనులాపాలింగన దర్శన చుంబన మోదన ప్రసాధన విధులన్
వనితలుఁ బతులున్ దమలోఁ-జెనయుట సంభోగజనితశృంగార మగున్. ౧౧

మ. లలితస్విన్నకపోల మాననము, హేలాలోల మాలోకనా
వలనం, బుల్లసదంగ ముత్పులకసంవాసంబు, వృత్తస్తన
స్థలి మాల్యావృత, రంజితాధరము లజ్జాహాసభావంబు, నె
చ్చెలి కీసొంపు చళుక్యవిశ్వవిభుఁ డిచ్చెన్ జూచితే నిచ్చలున్. ౧౨

తే. పంచవిధభావకలితప్రపంచ మెల్లఁ
గలసి శృంగారరసపోషకంబ యండ్రు;
క్రమముతోడఁ బ్రయోగసంగతి నెఱింగి
కావ్యనాటకములఁ గూర్పఁ గనుట యొప్పు. ౧౩

తే. ఇందు శృంగారరసమును నెసఁగఁ జేయు
వివిధభావాదికక్రియావింశతియును
నెఱుఁగఁబడు భావకుల మది కేర్పడంగఁ
గవిత లక్షణలక్ష్యప్రకారములను. ౧౪

క. అంగనలకు యౌవనగుణ-శృంగారరసోపపన్నచేష్టలు నానా
భంగులయి యొప్పు నిరువది-యింగితములఁ సత్ప్రకార మెఱుఁగఁగవలయున్, ౧౫

క. ఆవింశతిలో భావము-హావము హేలాభిధయును ననియెడు మూఁడున్
భావింప నంగజాతము, లావిధ మెఱుఁగంగవలయు నయ్యాయి గతులన్. ౧౬

తే. అలరు శోభయుఁ గాంతి దీప్తులును మధుర
తయుఁ బ్రగల్భత్వమును సదౌదార్యతయును
ధీరతయు నాఁగఁ జేర్పను తెఱఁగు లేడు
పరఁగు సతుల కయత్నసంభవము లగుచు. ౧౭

తే. చెలఁగు లీలావిలాస విచ్ఛిత్తి విభ్ర
మాహ్వయంబులు గిలకించితాభిధంబుఁ
గొగలు మోట్టాయితంబులు కుట్టమితము
నెసఁగు బిబ్బోక లలిత విహృతులు వరుస. ౧౮

క. పదియును నైసర్గికములు-విదితము లన్నియునుగూడి వింశతి యయ్యెన్;
వదలక తల్లక్షణములఁ-దదుదాహరణములు నెఱుఁగఁదగుఁ దజ్జ్ఞులకున్ ౧౯

భావము

క. అతినిర్వికారచేతో-గతవృత్తివిశేష మరయఁగా సత్త్వము, త
త్ప్రతిపాద్యక్రియ భావము-సతతాలంకారకారి, చనుఁ దెలియంగన్. ౨౦

ఉ. ఆళిజనోపభోగవచనార్థములం జెవిఁ బెట్టి, సిగ్గుతోఁ
గ్రాలెడువింతచూపు కడగన్నులయం దిడి, మున్నువోలె నై
మాళపుటాటకున్ జొరదు మారుఁడు గల్గుట లో నెఱింగి, యా
బాల చళుక్యవిశ్వజనపాలునిఁ జూచుట నిక్కువంబ పో, ౨౧

హావము

క. భావము యించుక వదన-వ్యావళితవికాసమైన హావము, శృంగా
రావిర్భావనివాసము;- భ్రూవల్లీ మందచలనమున నెఱుఁగఁబడున్. ౨౨

చ. అరవిరితమ్మిలో వెడలునమ్మధుపమ్ములఁ బ్రేణి సేయుచున్
గరము విలోచనాంతములఁ గ్రాలెడుమాడ్కుల దండడించున
మ్మరుఁ డెడకాఁడుగా నొకతె మక్కువఁ గన్గొనె సిగ్గు ముందఱన్
దిరుగఁ జళుక్యవిశ్వనృపతిన్ గొలిచాటుననుండి వేడుకన్. ౨౩

హేల

క. హావము సువ్యక్త విలా-సావహ మగునేని హేల యనఁగాఁ బరఁగున్.
భావింపఁగ శృంగారము-లైవాఱుచు నాఁగఁబాఱఁదనరుటచేతన్. ౨౪

శా. భ్రూతారావలనంబు ఘర్మపులకాభోగంబు రాగంబునున్
జేతోజాతుఁడు తన్ను జోకపటఁ బ్రశంసింపన్ బ్రసన్నోదిత
ప్రీతిన్ జూచెఁ బయోజనేత్ర కుతుకశ్రీపుష్టదృష్టిక్రియా
చాతుర్యంబులు చంద్రికన్ దెగడఁగాఁ జాళుక్యవిశ్వేశ్వరున్. ౨౫

ఈమూఁడును అంగసముద్భవములు.

శోభ

తే. రూప యౌవన లావణ్యరూఢి సొబగు
సుందరుల కెల్ల గనికులు శోభ యండ్రు;
దలరు నన్యోన్యతుల్యగాత్రములయందుఁ
గడఁగి పెట్టని తొడవయి కానఁబడుచు. ౨౬

ఉ. కోరి చళుక్యనాథుకడకున్ జనునింతికి రత్నకాంచనా
కారము లైనభూషణనికాయములం దడవంగ నేల; యీ
సూరెలఁ గ్రాలునంగములసోయగ మెంతకు లేదు చూడఁడా
మారునిపూవుఁదూపులకు మాఱటరూప మనంగ నొప్పెడున్. ౨౭

కాంతి

క. ఆశోభయ రంజనగుణ - పేశలమై మించుగలిగి శెరసిన విద్యా
కౌశలులు కాంతి యండ్రు ప్ర-కాశప్రతిభాప్తి నెఱుఁగఁగాఁ దగు బుద్ధిన్. ౨౮

చ. కలపపుఁబూఁతలోన వెలిఁ గ్రమ్ముచుఁ బయ్యెదచీరమీఁద ను
జ్జ్వల యగునంగకాంతి గరువంపునడం బొలుపారెఁ జూచితే
పొలఁతి కుపేంద్రపుత్త్రిపరిభోగమతిన్ జనుచోట నెంతయున్
బలుచనివారిదంబు వెలిఁబర్వు శశిప్రభతోడ సాటియై. ౨౯

దీప్తి

క. శస్త మగుకాంతికల్పిత - విస్తారము దీప్తి యనఁగ విలసిల్లు శరీ
రస్తుత గభస్తివిభవ ని- రస్తాలంకారకరణ యగు సతి కొప్పున్. ౩౦

మ. బలవద్విశ్వనరేంద్రుధాటి మదిలోఁ భావించి యుగ్రాచలా
చరితధ్వాంతగుహాంతరంబులఁ బ్రవేశం బొప్పఁ గావింతు ర
స్ఖలితాంఘ్రిప్రసరంబులన్ బ్రియవధూకారికభూరిప్రభా
వలనంబుల్ కరదీపికాకళికలుగా వైరిక్ష్మావల్లభుల్. ౩౧

మాధుర్యము

క. పొగడొందనివస్తువులోఁ - దగిలియుఁగడు హృద్య మగుటఁ దా మాధుర్యం
బగు నప్రసిద్ధమండన - లగనంబున నెఱుఁగఁ దగు విలాసకరం బై. ౩౨

ఉ. లాలితసింధువారముకుళంబుల పేరులు కర్ణికీలితా
లోలశిరీషపుష్పములు లోధ్రరజంబును మేనఁ జెంది సు
శ్రీలఁ దనర్పఁ గ్రొవ్విరులఁ జేసినకానుక యిచ్చి సొంపులో
బాల చళుక్యవిశ్వజనపాలుని బ్రోల వెలింగ నిగ్గునన్. ౩౩

ప్రాగల్భ్యము

క. ప్రక్షోదితభయముక్తం దగ - నీకుట ప్రాగల్భ్య మనఁగ వెలఁగుల కొనరున్
ప్రౌఢతనం బై విద్యా - ప్రేడితసంక్రీడనముల మెలఁగెడు నెడలన్. ౩౪

మ. ఇల విశ్వేశ్వరచక్రవర్తిసభలో నీముగ్ధ భావింప ని
శ్చలలజ్జావతి యయ్యునుం దగు నెడన్ సంగీతసాహిత్యవి
ద్యల విద్వన్నుతి కెక్కె నట్టిదిగదా తర్కింప నత్యాశ్రయ
స్థలదిత్యాగతసిద్ధులన్ విధకళాచాతుర్య మొప్పం జావి. ౩౫

ఔదార్యము

క. లలి సురతాయాసాదుల - నలసియు విలసిల్లు కడఁక యౌదార్య మగున్
లలనకుఁ దగ మగుడని వే - డ్కల నొసఁగున్ దయితకౌతుకప్రవచేష్టన్. ౩౬

ఉ. కన్నులచెన్ను హల్లకవికాసములోఁ బురణింప, బింకపున్
జన్నులవీఁది పెంజెమరు సాలమి నెన్న, మృదుప్రచారము
ల్పన్నపుసోలముం దెలుప, భామకు లోఁ దమకం బొకింతయున్
సన్నము గాక విశ్వనరనాథునిపైఁ దగులంబ మోపెడున్. ౩౭

ఈయాఱునొకటియు అయత్నసంభవములు.

ధైర్యము

క. రూపింపఁ జిత్తసంభృత-చాపల్యముచేతఁ బుష్పచాపాదులచే
నేపఱక యుండుతాలిమి - చూపట్టును ధైర్యమనఁగ సుస్థిరబుద్ధిన్. ౩౮

మ. పతి విశ్వేశుఁడు నాకు; నవ్విభుఁడు చెప్పన్ సర్వలోకాశ్రయుం
డతఁ డేలాగుదలంచినన్ దలఁపనీ; ప్రాణంబు నిత్యంబె? మా
రుత మాకంద మనోజ మాధవ మహారోషంబు సైరింప సం
స్తుతి సామాన్యమె? మాన మాభరణమై శోభిల్లదే యెల్లెడన్? ౩౯

లీల

క. కలితవచనాలోకన మి - త్రితచేష్టలఁ బ్రియుని ననుకరించుటయ కదా
మతిఁ దలఁప లీల యనఁ జను-సతతమనోరంజనప్రసాదం బగుచున్. ౪౦

ఉ. చేరి చళుక్యవల్లభుని చెప్పినయట్లన సేయు నుత్తమ
శ్రీరమణీసరస్వతులచేఁతలు చిత్రము; లన్నరేంద్రుఁ డె
వ్వారికి నేపదార్థము లవారిగ నిమ్మను నట్లు యిత్తు; ర
న్నారులకున్ బ్రియానుకరణం బుమధర్మము కాదె యెప్పుడున్. ౪౧

విలాసము

క. బిట్టు నిజప్రియు నంగన - కట్టెదురన్ జూచి యంగకంబులపోఁదన్
బుట్టించినయొయ్యారము - చిట్టాడుట యది విలాసచిహ్నం బరయన్. ౪౨

ఉ. పయ్యెదఁ జక్కఁ దీర్చు కరపల్లవముం, గడమూడ్కిలోన నిం
పయ్యెడుసిగ్గుఁ, గుంతలము లల్లన వీనులపొంతఁ జేర్చున
త్తియ్యపుఁ జెయ్యి, మన్మథునితేజపుబీజము లై తనర్పఁగాఁ
దొయ్యలి చూచెఁ గోరికలు దొట్రిల విశ్వనరేంద్రచంద్రునిన్. ౪౩

విచ్ఛిత్తి

క. సురతాంగులయెడ నల్పా - భరణం బై మెఱయుచున్న భావము లగ కుం
దయులకు విచ్ఛిత్తి యనం - బరఁగు నిజప్రథమానవిభాసక మగుచున్. ౪౪

ఉ. మంచివిభూషణావళులు మాని నవాంగుళశాటకంబునుం
గాంచెపుహారముల్ చెలువుఁ గోరి ధరించినయింతి కామినీ
పంచశరాంకు విశ్వజనపాలునిఁ జూచి తనర్చెఁ జూడ్కికిం
బంచపపల్లవప్రసవభాసిని యయ్యెడు తీఁగచాడ్పునన్. ౪౫

విభ్రమము

క. కడుఁ గౌతుకాతిశయమునఁ-దొడవులుఁ బూఁతలును దప్పఁ దొడుగుటచే న
య్యెడు సంభ్రమంబు విభ్రమ - మడరుం బ్రియదర్శనాదులం దెల్లపుడున్. ౪౬

మ. ఒకనేత్రంబునఁ గజ్జలంబు నిడి వేఱొక్కంట సర్పింప నొ
ల్లక యొక్కర్తు జయాంగనాపరిచయాలంకారవిశ్వక్షమా
పకునిం జూచె విలోచనప్రభలు విభ్రాజిల్ల నిద్దంబుగా
వికచేందీవరపద్మతోరణగతిన్ విస్ఫూర్తి యొప్పారుచున్. ౪౭

కిలకించితము

క. లలనునిచేసఁ బ్రియ కశ్చేడు – నలుకయు నెలనగవు గద్గదాలాపములున్
గలరుదితము ననియొడు నవి-కిలకించిత మనఁగ, బరఁగుఁ గేళిగతులన్. ౪౮

చ. అలుగు, విలోకనాంతముల నశ్రువులం బరఁగించు, చిన్నన
వ్వులు చిలికించి చేరి చనవుం దగవుం దళుకొత్త గద్గదో
క్తులు నిగిడించు, నిక్కమునకుం బులకించుఁ జెమర్చుఁ, జూడుఁ డ
న్నెలఁతకు విశ్వనాథుపయి నెక్కొనుకూరిమిచంద మెట్టిదో! ౪౯

మోట్టాయితము

క. పతికిం దనపైఁ దలఁప – ద్భుత మని విని వనిత మేను పొంగుట మోట్టా
యిత మండ్రు భావసూచన – గతులం దెలియంగవలయుఁ గాముకు లెల్లన్. ౫౦

మ. ప్రమదం బారఁ జళుక్యవిశ్వవిభుశుంభద్దానధారాజలౌ
ఘముచేఁ బొంగుచు నంబరాభరణరంగత్కీర్తులం దాల్చుచున్
సుమనోవిస్ఫురదుత్తమాంగరుచులం జూపట్టు భూదేవి ని
త్యము నాథుం డభిగామి యైన వలదా తత్తద్విజృంభక్రియల్. ౫౧

కుట్టమితము

క. పరిరంభణాధరక్షత – పరిపీడాదులసుఖంబు పటుదుఃఖముగా
దురపిల్లుట కుట్టమితం; – బరయఁగ నుపచారవిధుల నగుఁ దెలియంగన్. ౫౨

మ. వనితా, నేఁడు చళుక్యనాథుని మరున్ వారించుటన్ బీవర
స్తనకుంభాధరబింబమధ్యమున నా సౌగంధికశ్రేణిచేఁ
జన నర్పించెదు నీవు నీసుభగతాసంధాత విశ్వేశ్వరుం
డనియో కాక యుపేంద్రపుత్త్రుఁ డనియో యాచందముం జెప్పుమా. ౫౩

బిబ్బోకము

క. రాగమున నొండె, గర్వా – భోగంబున నొండె, మొఱఁగిపోవుట నొండెన్,
వేగాదరణము పతిపై – సాగమి బిబ్బోక మనఁగఁ జను నంగనకున్. ౫౪

ఉ. బుద్ధిమహీరమాసతులపొత్తున నుండక సత్ప్రతాపసం
బద్ధసఖిత్వ మొప్పఁ జని భాసురకీర్తి దిగంతరంబులన్
వృద్ధగుణానురక్తుఁ డని విశ్వనృపాలు నుతించు నెప్పుడున్
శుద్ధపతివ్రతాత్మికల సోఁకునె యెందు ననాదరక్రియల్. ౫౫

లలితము

క. వికసితవక్త్రమున సీ – వకవక్త్రమునను రచితవచనములయెడన్
సుకుమారాంగన్యాసము – ప్రకటితముగ లలిత మండ్రు భావజ్ఞు లిలన్. ౫౬

చ. కనుఁగొన నొప్పుకంఠమున గానముఁ, హస్తములఁ మంజులార్థక
ల్పనమును, దృగ్విశేషమున భావములుం, జరణక్రమంబులన్
దలరు లయప్రపూర్ణ మగుతాళముఁ, గ్రాలఁగఁ బాత్ర యోర్తు రం
జనముగ నాడె నింపు వెదచల్లుచు విశ్వనృపాలుసన్నిధిన్. ౫౭

విహృతి

క. చెప్పఁ దగుమాట సిగ్గునఁ-జెప్పక వెడ గప్పిపుచ్చుచేష్టాదులచే
నొప్పునది విహృతి, రసికుల-కప్పుడు తగు దెలియ నింగితాకారములన్. ౫౮

ఉ. డెందము విన్న నయ్యె, నొకడిల్లఁదనం బొడఁగూడె మోముపై,
ముందటిలాగు గాఁ దొడలు, ముచ్చటమాటల కాస చేసె, నీ
చందముఁ జెప్ప మన్న వెడసన్నపుసిగ్గున మ్రొగ్గుచూడ్కిచే
సుందరి చెప్పె విశ్వవిభుఁ జూచినకాముఁడు తన్ను సోఁకుటల్. ౫౯

ఈపదియును నైసర్గికములు.

విప్రలంభశృంగారము

క. లలితశ్రవణాలోకన-కలహానూయాప్రవాసకలనల చేతన్
గలిగెడు దశావిశేషము-చెలువారఁగ విప్రలంభశృంగార మగున్. ౬౦

సీ. అదియుఁ జక్షుఃప్రీతి యన, నంతఁ జిత్తసంగంబు నా, మఱియు సంకల్ప మనఁగ,
నటఁ బ్రలాపంబు నా, నవల జాగర మన, నటుమీఁదఁ గార్శ్యసమాఖ్యమనఁగ
వెండియు విషయవిద్వేషంబు నాఁ ద్రపాసంత్యక్తి మనఁగ, సంజ్వర మనంగ,
నున్మాద మనఁగ-మూర్ఛాపగమం బన, మరణంబు నా, నిట్లు మానినులకు
తే. ననుగతద్వాదశావస్థ మై తనర్చుఁ;
బదియ దశలండ్రు కొందఱు ప్రౌఢజనులు;
పరఁగు లక్షణములు నుదాహరణములును
వరుసఁ జెప్పెదఁ దెలియంగవలయు నింక. ౬౧

చక్షుఃప్రీతి

క. చక్షుఃప్రీతి యనం జను-నక్షీణవిలాసగుణసమగ్రునిఁ బ్రీతిన్
వీక్షించుకుతుక; మది మరు-నిక్షుధనుర్దండమునకు నెక్కెక్కించున్. ౬౨

ఉ. ఉల్లముఁ జూపుచూపు, లన నొల్లనియుగ్గులు, విచ్చుసిగ్గులున్
బెల్లగఁ జేరుకోరికలుఁ, జెక్కులు మక్కువచక్కఁడంబులున్,
మెల్లనె జాలుపయ్యెదయు, మిం చౌలయం బులకించు మేను, రం
జిల్లఁ జదుర్విశ్వనృపశేఖరుఁ గన్గొనుపువ్వుఁబోఁడికిన్. ౬౩

చిత్తసంగము

క. చిత్తాసంగం బన నా-యత్తం బగుఁ బ్రతికృతి ప్రయత్నాదిసుఖో
త్పత్తికి నెల వగుచింతన, మత్తెఱఁగు మనోవికీర్ణమై విలసిల్లున్. ౬౪

ఉ. మానినిచూపులం దొరలి మానుగ విశ్వనృపాలుఁ డేపుతో
నానఁగఁ గారుకొన్న మనమా మన మారట నాదరింప మిం
పూన నుపేంద్రపుత్త్రుఁ డతఁ డున్నపదం బని కౌఁదె యక్కునన్
నూనపటీరపంకములు సొం పలరారెడు సారెసారెకున్. ౬౫

సంకల్పము

క. చిత్తములో ననిశంబును-మొత్తము లగుతలఁపుఁగూటములఁ బొందెడిచో
నొత్తిల్లు చెమరుపులకల-యొత్తుడు సంకల్పదశను నొనరినచిన్నెల్. ౬౬

చ. అకట తలంచి చొక్కుఁదగ దక్కులయిక్కుల నున్న నున్నగా
లికి నెల వైనపువ్వుఁబొదరే పొదరేపులకింప నేల మి
న్నక రమలనాఁగ నాగరజనప్రియుఁ డయ్యెడు విశ్వనాథు శ
య్యకుఁ జనవచ్చు వచ్చుమరునమ్ములు వమ్ములు చేసె నంతటన్. ౬౭

ప్రలాపము

క. ఇంతికిఁ బ్రలాప మనఁగాఁ-గాంతగుణాలాపకథనకల్పన; యదియున్
సంతసము చేయు నుచితా-ర్థాంతరరచనావిశేషణాదులచేతన్. ౬౮

ఉ. ఈగతిఁ జాతురే! తగులరే తగులే తగులేమి సీధరన్ ?
రాగకుఁ డైనవిశ్వనృపురాకయ పో తగురాక నాకు, లో
లోఁ గమిగొన్నచూపుఁదొగలున్ దొగ లై విలసిల్లు; దానిచే
సాగెడు నన్నరేంద్రునకు సద్ద్విజరాజకళాధరత్వమున్. ౬౯

జాగరము

క. వల్లభుఁ డెట్లును నబ్బమి-మొల్లం బనుచింతఁ గన్ను మోడ్పక మదిలో
నల్లల నుడుకుచునుండెడు-తల్లడి మది జాగరాభిధానం బయ్యెన్. ౭౦

చ. నెలగిలమేలురేలు చెలినిద్దరకుం బగ లయ్యెఁ, బెల్లువె
ల్లులఁ గొనువేడ్క నీనుపగలుం బగ లయ్యెను, దాన దీనికిం
గలువలు కన్ను లంటయును గావఁడె విశ్వనృపాలచంద్రు నిం
పలరఁగఁ జూచుటం గువలయప్రియుఁ డంటయు నిక్క మిక్కడన్. ౭౧

తనుకార్శ్యము

క. అంగనకు నెట్లు ప్రియునెడ-సంగతి యరుదైనఁ గామసంతాపముచే
నంగములు వస్సిపోయిన-భంగి తనుత్వంబు నాఁగఁ బరగుం జూడన్. ౭౨

చ. అటమట మేల? యేలికొను మంగన; నంగదభంగు లయ్యె న
క్కట కటకంబు లింతి! కడకత్తెలు నీకడ నాడి పాడిరే
విటతతివింటమూపడనువింటఁ దొరంగుట నీగుణంబు లిం
తటఁ జల మేది మేదినిఁ బాదల్పుము విశ్వనృపాలమన్మథా! ౭౩

విషయద్వేషము

క. సద్వస్తువు లొల్లక విల-సద్విద్యావిహరణంబు చాలించి వివే
కద్వారము గానమి విష-యద్వేషము తెలియవలయు నప్రీతిమెయిన్. ౭౪

ఉ. గీరనురాగ ముప్పతిల గీరమణీ రమణీజయంతుపైఁ
గూరిమిఁ గూరి మిక్కుటపుఁగోరిక వీరికరత్తఁ బల్కు తిం
పార నపారధీరగుణుఁ డారయ నాపతి విశ్వనాథుఁ డా
మారుఁడు మారుతంబు నెలమావియుఁ గ్రించులు మించు లేటికిన్. ౭౫

త్రపానాశము

క. పోలఁతుక నిజదయితునికై-కలమానధనంబు చాల గజిబిజి గాఁ దా
నిలుకడియును గులగతియును-దలఁపమిదు త్రపావినాశదశ యనఁ బరఁగున్ ౭౬

ఉ. క్రొన్ననగొన్న సిగ్గుదలగొన్న తలంపు నలంపకున్న నీ
వన్నుఁ జళుక్యవిశ్వ నరనాథుఁడు మన్ననలం బొదల్చు నీ
పన్నొడఁగూడినం జెలుల పాటఁబో టటుగాక యొట్లు నే
వెన్నెల నిప్పు గాల్పు నదవిల్తు నదల్తుఁ బికాదిసేనలన్. ౭౭

సంజ్వరము

క. శీతకరమదనకృతమును-శీతలకరణోపచారజృంభితమును నై
యేతెంచుతాపభర మది-నాతికి సంజ్వర మనంగ నలు వెడలించున్. ౭౮

ఉ. వేచని విశ్వనాథు గుణవిశ్రుతుఁ దోకొని వత్తు మంచు ము
న్నీ చెలు లెల్ల నన్ను పలుకెల్లఁగఁ జూచితి నోమి దేల నా
కీ చలిమంచు లేమిటికి నీవల నావలఁ దావలంబు నై
త్రోచి మొగంబుపైఁ దిరుగుతుమ్మెద యూరడుఁగాక యింతటన్. ౭౯

మోహము

క. విరహావశవికలచేత-శ్చరితోన్మాదంబు మోహసంజ్ఞం బరఁగున్,
సోరిది నచేతనచేతన-పరిచితి సరి యగుట నెఱుఁగఁబడుఁ జతురులకున్. ౮౦

ఉ. ఆతురపాటులో నిలువుటద్దముదీప్తులు మాటుసేయుచో
నాతరుణీలలామ మనయాసలు గన్గొని 'వట్టిజాలి యీ
గోతుల కేల కేలఁ గొని క్రొన్నెల వెన్నెల మాయ యొప్పనే
యాతతి' నన్న చిన్నిపలు కెన్నరు విశ్వనృపాలుసన్నిధిన్. ౮౧

మూర్ఛ

క. అవయవము నెమ్మనమునఁ బా-యనిసొమ్ముల పేరు మూర్ఛ యనఁగాఁ బరఁగున్,
దనరెడు నింద్రియగుణావ-ర్తన వైకల్యమున నెఱుఁగఁ దగుఁ దజ్జ్ఞులకున్. ౭౨

చ. మృదులత నెన్ని యన్నమును మెచ్చఁడు విశ్వనరేంద్రశేఖరుం
డది యొకతేఁటిజోటి నడయాడెడు నింతియ యింతిమోమునన్
వదలక నోమి నోమి యదనం గడ గానఁగ లేమ లేమకై
మదిఁ బడదే కదే కరుణ పూరుఁడు మారుఁడు కాఁడె యెప్పుడున్. ౭౩

ద్వాదశదశ

క. ద్వాదశదశయుం గలుగుఁ ద-లోదరికిం బ్రియుఁడు బహువిధోపాయములన్
సాదరుఁడు గాక తక్కిన-నాదశ యున్నట్లు చెప్పి రార్యులు కృతులన్. ౭౪

చ. తలిరులు తమ్ములుం గలువదండలు మాటికిఁ బాటి సేసె నా
వల వలరాజుతూపు లనవచ్చుట యెచ్చటఁ దోఁప దక్కనన్
జిలికిన చందనద్రవము చిక్కగ నిక్కడ కేఁగుదెంచితిన్
జలముల మేల మేల సతిచక్కటి విశ్వనృపాల, యుత్తటిన్. ౭౫

చ. పొలఁతుక చూచు రా యబలపోకలు తేకులు విచ్చి, చన్నుఁగ్రే
వలఁ బలుమారు గప్పెడుఁ, నవస్మిత మొప్పఁగ దర్పణంబులోఁ
గొలుచుల లాటరేఖ గని బొట్టిడి సోలెడుఁ, గ్రాలువాలుఁజూ
పుల మరుతూపులం దెగడఁ బూనెడు విశ్వనృపాలుప్రాపునన్. ౭౬

ఇది విప్రలంభశృంగారద్వాదశకము.

క. ఇప్పుడు చెప్పిన వన్నియు-నొప్పగు శృంగారరససకుపకరణము లై
చెప్పఁబడుచుండుఁ బలుకుల-చొప్పున భావములు గలితఁ జొనుపఁగవలయున్.

న వ ర స ము లు

క. క్రమమున శృంగారము హా-స్యముఁ గరుణము రౌద్ర వీర సంజ్ఞంబులు ఘో-
రము బీభత్సము నద్భుత-సమాఖ్య శాంతములుఁ దనఁగఁ జను నవరసముల్. ౭౭

తే. అందు శృంగారరసవిశేషాంతరములు
వితతములు గాఁగ మున్నె భాషితము లయ్యె
నింక హాస్యాదిరసముల నెనిమిదింటి
వరుసఁ జెప్పుదుఁ దెలియంగవలయుఁ గవులు. ౭౮

హాస్యము

క. దృష్టవిభావాదులచేఁ-బుష్టం బగుహాస మందముగ హాస్య మగున్,
శిష్టాలంబన మరయ వి-శిష్టవిమూఢకజనాదిచేష్టిత మగుచున్. ౮౦

ఉ. కల్పకుజంబులం దెగడుఁ, గామగవిం బ్రహసించు, వట్టిసం
కల్పపురాయి నవ్వు, శిబి కర్ణులచాగము నేవగించు, న

స్వల్పవదాన్యవిశ్వజనవల్లభుచే సిరి నొందు యత్కరా
ట్కల్పవిమానకప్రతతి గర్వితరాజసభాంతరంబులన్. ౯౧

తే. రూపభాషితవికృతు లుద్దీపనములు
ముఖవికాసాదు లనుభావములు దలంప
నశ్రువైవర్ణ్య విస్వరతాదికములు
సాత్త్వికంబులు నాఁగ హాస్యమున కమరు ౯౨

తే. అశ్రుసంపాత చపలతా హర్షణాదు
లడరు సంచారిభావంబు లనుసరించి;

హాస్యభేదములు

హాస్య మాఱుప్రకారంబు లై తనర్చు;
తత్స్వరూపంబు లెఱిఁగింతుఁ దగు నెఱుంగ. ౯౩

క. స్మితమును హసితము నను నీ-ద్వితయము నుత్తమము నాఁగ దీపించుఁ దగన్;
స్మితము వికాసికపోలము-మితదర్శితరదన మైన మెఱుఁగు హసిత మై. ౯౪

క. విహసితమును బ్రహసితము - నివి రెండును మధ్యమములు మదిఁ బరికింపన్;
విహసితము మృదులనినదము - ప్రహసితము శిరఃప్రకంపపరిమిత మరయన్. ౯౫

క. అపహసితము నతిహసితము - నెపుడును నధమంబు లనఁగ నేపారు; శిర
శ్చపలము నశ్రుయుతంబును - నపహసితము, మేను గదల నతిహసిత మగున్. ౯౬

కరుణము

క. శోకము విభావముఖభా-వాకలనము చేతఁ గరుణ మను రస మయ్యెన్;
శోకాతిన యతులితవిప-దాకులితాలంబభావ మనఁగాఁ బరఁగున్. ౯౭

మ. తనరం బుత్త్రకళత్రమిత్రమిళితాగ్రస్వాంతుఁ డై శాత్రవుం
డని భర్త్రైన్ బ్రణమిల్లినన్ బ్రకటరాజ్యశ్రీలు ప్రాపించుఁ జ
క్కని విశ్వేశ్వరచక్రవర్తికరుణం; గావున్న నవ్వైరి మా
త్సర్యనిచ్ఛందంబునఁ బాండ్యభంగి ప్రపిష్టస్థితభావంబునన్
జను దీనుం డయి హీనుఁ డై కృపణుఁ డై సంతప్తుఁ డై యుష్ట్రుఁ డై. ౯౮

తే. అనిశకృతఖేదపర్యటనాదికములు
వరుస నుద్దీపనవిభావపరికరములు;
రూఢ పరిదేవన శ్వాస రోదనములు
పరఁగు ననుభావములు నాఁగఁ గరుణమునకు. ౯౯

తే. స్తంభ వైస్వర్య బాష్పములు సాత్త్వికములు ;
మరణ సంభ్రమ దీనతో న్మాదములును
జాడ్యచింతాదులును నపస్మారగతియుఁ
బటువిషాదంబు సంచారిభావదశలు. ౧౦౦

రౌద్రము

క. క్రోధము రౌద్రరసం బగు-సాధువిభావాదికముల సంపుష్టం బై;
ద్వైధం బగు మాత్సర్య వి-రోధంబులఁ; దెలియఁ దగు నిరూపణవిధులన్. ౧౦౧

మాత్సర్యరౌద్రము

మ. అని రోషించిన వీరభద్రుకరణి న్వ్యాపించుఁ, బ్రాపించి చ
య్యన రుద్రోద్ధతిఁ జెందుఁ, జెంది వికటోగ్రాటోపమున్ జూపుఁ, జూ
పి నటత్త్ర్యంబకుఁ బోలఁ జేర్చుఁ, బిదపన్ భీమాకృతిన్ జేకొనున్;
జను నే మార్గాన మత్సరాహితులకుం జాళుక్యవిశ్వేశ్వరున్. ౧౦౨

విద్వేషరౌద్రము

శా. దృక్కీలిం గరవాలభైరవుఁడు విద్వేషించి విద్వేషులన్
చెక్కున్, జక్కడుచున్, బలంబు నెఱపుం, జెండాడు, ఖండించు, ను
ద్రేకించుం, బడవైచు, నొంచుఁ, బొడ మాయించున్, పిశాచావళిం
జొక్కించున్ భటఘోటకామిషకృతస్థాలోపహారంబులన్. ౧౦౩

క. క్రమమున మాత్సర్యద్వే-షము లాలంబన మనంగఁ జనుఁ, దద్భాషా
సముచితచేష్టాదికములు-గమనీయోద్దీపనములు రౌద్రంబునకున్. ౧౦౪

క. అనుభావంబులు వికృతన-యనరాగాధరవికంప నాదులు; ఘర్మ
స్వన గద్గద వైవర్ణ్య చ-లనములు సాత్త్వికము లంద్రు లక్షణవేదుల్. ౧౦౫

క. అయుత మద చాపల్యా-సూయా గర్వములు హర్ష సులభోత్సాహ
స్థేమాభావోగ్రతలును-బాయక సంచారు లనెడుభావము లరయన్. ౧౦౬

వీరము

క. విహితవిభావాదులచేఁ-బ్రహితోత్సాహంబు వీరరస మనఁ బరఁగున్,
బహువితరణకరుణారణ-మహిమంబులఁ ద్రివిధ మగుచు మలయుం గృతులన్.

దానవీరము

క. అతివితరణశూరత చే-నతులబహిఃప్రాణమైనయర్థము నర్థి
ప్రతతికి నొసఁగెడుసద్గుణ-చతురత యిల దానవీరసంజ్ఞం బడయున్. ౧౦౭

శా. అల్పార్థిం బొడ చూచినంతటనె విశ్వాధీశ్వరుం డిచ్చు సం
కల్పార్థంబులకంటె నర్థము వసంఖ్యాకంబుగా నున్నమ
త్కల్పానోకహకామధేనువులకుం గల్పించు జల్పాకవా
క్స్వల్పఖ్యాతి నడంచి యల్పమని యౌదార్యం బవార్యంబుగన్. ౧౦౮

దయావీరము

క. అసువిలయంబున నైనను-బస గల్గు నుదారసారభాషాదుల సా
హస రచనయ కరుణాత్మక- రసవీరం బనఁగఁ బరఁగు రసికోత్సవమై. ౧౧౦

చ. చతురచళుక్యనాయకుని చారుతర స్ఫురవారిధార న
ద్భుతపద మొంద వల్లభుఁడు పోయెడుఁ దోడనె కూడఁ బోయెదన్,
సుతు లనిశస్తనంధయులు సుస్మిని దాదికిఁ జెప్పి ప్రజ్వల
చ్చితిశిఖియంకపీఠమును జెందె నరాతివధూటి పోరిలోన్. ౧౧౧

యుద్ధవీరము

క. పేరుకొని పోరిలోన న-పారపరాక్రమము నుభయబలములు పొగడన్
దోరంబుగ విహరించు ను-దారత గణవీర మనఁగఁ దనరుం గృతులన్. ౧౧౨

మ. అరుదారం బరగండభైరవుఁడు వీరాకారుఁడై వైరిభూ
వరుఁ దుండించి ఘృతాచికిం బ్రియునిగా వాలించు, విద్వేషపు
ష్కరు దూలించి తిలోత్తమావిటునిఁగాఁ గల్పించు, నత్యంతమ
త్సరు రంభారమణీయుఁ జేయు ననిచే సంగ్రామరంగంబునన్. ౧౧౩

ఆ. దానవీరమునకుఁ దగుపాత్రమును, దయా
వీరమునకు దీనపూరుషుండు,
యుద్ధవీరమునకు బద్ధవైరంబు నా
లంబనములు భూతలంబునందు. ౧౧౪

క. దాన స్తవనంబులుఁ బాటు-దీనాలాపములు సమగద్వృప్తపటువాని
స్థానంబులు వరుసను సం-స్థానోద్దీపన విభావసంఘము లరయన్. ౧౧౫

ఆ. పటుముఖప్రసాదబాష్పశస్త్రాదులు
వరుసఁ దదనుభావవర్గ మండ్రు;
సాత్త్వికములు పులకసంభూత వైవర్ణ్య
ముస్తంభాదివితతి క్రమముతోడ. ౧౧౬

క. క్షితి దానదయారణ సం-గతులకు సంచారికములు గర్వస్మృత్యా
కృతి హర్షంబులు మొదలగు వితతయథోచితనియోగవిధి నెలుఁగఁ దగున్.

భయానకము

క. ఉక్తవిభావాదులఁ బ్రవ్యక్తం బగుభయమయము భయానక మిహిలో
ద్రిక్తవ్యాఘ్రాదులు ని-ర్భిక్త్వాలంబనము లనఁగ నియతము లయ్యెన్. ౧౧౮

చ. వితతభయానకం బయినవిశ్వనృపాలుపతాకవోలె మ
త్పతియు వరాహలాంఛనము దాల్చిన నున్నతి కెక్కు దండభా
సతయును నంబరాభరణసంపదయుం గని యున్న వైరులన్
ములి హరలించు సంఘము వెతమాయ యోనష్టురు భీరు లగ్రులన్. ౧౧౯

తే. వలయు నుద్దీపనవిభావవర్గ మరయ
సత్త్వగజహయపటహనిస్వనము లండ్రు
కలుగు ననుభావములు సాత్త్వికములు దలఁప
భయ విమోహాదిసంచారిభావచయము. ౧౨౦

బీభత్సము

క. వరుసవిభావాదులచేఁ - బెరుఁగు జుగుప్సయ తలంప బీభత్స మగున్
బరువడి రెండగు హేయా - చరణమున విరక్తివలనఁ జను నెఱుఁగంగన్. ౧౨౧

జుగుప్సాబీభత్సము

చ. జరపక విశ్వనాథునకు సత్యము దప్పినరాజు రాజ్యసం
హరణము నొంది హీనుఁడయి గాత్ర పెనంగొను మేనిపుండ్లనుం
బురు వగురక్తపూరముల బ్రుంగి పయింబయి నంతకంతకున్
దొరఁ జెడిపుర్వులం గలికి తోఁచుచు వేఁడును రచ్చపట్టులన్. ౧౨౨

వైరాగ్యబీభత్సము

ఉ. ఎప్పుడుఁ గాఱుచొంగలకు నెత్తినచిప్పయుఁ బోని మోవియున్
జిప్పిలి రోఁతగాఁ గడుపు చీలినకప్పయుఁ బోని యచ్చటున్
దప్పక సౌఖ్యగాఁ దనరఁ దప్పుల మాటల కగ్గమంచు నో
రొప్పులు వల్కు శాత్రవుల నొల్లఁడు విశ్వసరేంద్రుఁ డూఁకొనన్. ౧౨౩

తే. అతిజుగుప్సితములు నప్రియంబులును నా
లంబనములు, మఱికి లాగు గాని
పూతిగంధవర్గములు తదుద్దీపనా
ఖ్యములు నాఁగ నెంచు నతిశయిల్లు. ౧౨౪

క. వదనాక్షి ఘ్రాణ రద చ్ఛద కూణన విఘుల పేరఁ జను ననుభావా
స్పదము లనంగాఁ, దనుచిత - సదముల పులకాదికములు సాత్త్వికము లగున్. ౧౨౫

తే. అందు సంచారిభావంబు లనఁగఁ బరఁగు
సముచితోద్వేగనిర్వేదశంకనములు
భయ విషాదానుగూహ్వయప్రభృతికములు
చతురు లెఱుఁగింగఁ దగు నండ్రు కృతుల నెఱుఁగు. ౧౨౬

అద్భుతము

క. జనితవిభావాదులచే - ననుగత మగు విస్మయంబ యద్భుత మనఁగాఁ
జను, నాలంబన మద్భుత - వినుతచమత్కార మనఁగ విశ్రుత మయ్యెన్. ౧౨౭

మ. శశికాంతంబులు సంతతార్ద్రతఁ గనుం జక్రోపలాగ్రంబునన్,
బ్రకమం బంచు నితాంతసంతమసముం బాతాళగేహంబునన్,

భృశసంఫుల్లతఁ జేకొనుం గుముదినీబృందంబు మందాకినిన్,
విశదంబైన చళుక్యభూవిభుయశోవృద్ధిప్రభావంబునన్. ౧౨౮

తే. వరుస నుద్దీపనవిభావవర్గ మంద్రు
మేదురాశ్చర్యతరవర్ణనాదికములు,
చక్షురానన గండ విస్ఫారణాదు
లదరు ననుభావములు నాఁగ నభిమతములు. ౧౨౯

క. పులక స్వేద ప్రముఖము-లలవడు సాత్త్వికము లనఁగ, హర్షావేగా
దులు సంచారులు గాఁ జను-నలవడ యోజింపవలయు నద్భుతగతులన్. ౧౩౦

శాంతరసము

క. శమము విభావాదులచే-నమరం బరిపుష్టమైన నది శాంత మగున్,
సమకొను నాలంబన మన-నతులము శాశ్వతము నైనయజపద మరయన్. ౧౩౧

శా. డంభాచారము లుజ్జగించి రిపుగాఢక్రీడ నిర్జించి లో
కుంభద్విద్యలఁ జేర్చి సద్గుణములన్ శోభిల్లి సత్కీర్తి యా
రంభం బొప్పఁగ రాజయోగవిధుఁ డై బ్రహ్మప్రబోధ స్థితిన్
శంభుశ్రీచరణార్చలం బ్రబలు విశ్వేశుండ్రవరుం డొప్పెడున్. ౧౩౨

క. వేదాంతచతురసంభా-షాదితకౌతూహలంబు లుద్దీపనముల్
ఖేదేతరసమదర్శన-వాదము లనుభావములు శివప్రసగంబుల్. ౧౩౩

క. రోమాంచ స్తంభాదులు-నేమపు సాత్త్వికము లంద్రు, నిర్వేదము వి
ద్యా మతి ధృత్యాదులు సఖి-రామవ్యభిచారిభావరచనం జెందున్. ౧౩౪

సీ. శృంగార ముత్పలాంచితము విష్ణుఁడు దైవ, తెలుపుహాస్యము గణాధిపుఁడు రేఁడు,
కరుణ కాపోతంబు కాలుఁడు పతి, రౌద్ర మవ్యక్తరక్తంబు రుద్రుఁడు విభుఁడు
వీరంబు గౌరంబు వృత్రారి పతి, భయానకము ధూమ్రము మహాకాలుఁ డీశుఁ,
డసితంబు బీభత్స మధిపతి నంది, యద్భుతము హేమాభ మంబుజభవుండు.

తే. ధవళ, శాంతంబు నిర్మలస్ఫటికనిభము
పరఁగునధిదైవతము బరబ్రహ్మ మంద్రు;
వివిధరసశాస్త్రవేదులై వెలయునట్టి
కవుల కివి యెల్ల నెఱుఁగుట కర్జమెపుడు. ౧౩౫

ఆ. ప్రథమరసము సామభవము వీరంబు ఋ-గ్వేదసంభవంబు, వెలయు రౌద్ర
రస మథర్వనిగమరచితంబు, బీభత్స-మాదియజుఃప్రభూత మంద్రు బుధులు. ౧౩౬

తే. ఆది శృంగారజాతంబు హాస్యరసము, రౌద్రరసజాతంబు కారుణ్యరసము,
పుట్టె వీరంబువలన నద్భుతరసాఖ్య, మరయ బీభత్సమునను భయానకంబు. ౧౩౭

క. శాంతము సర్వోత్తరరుచి-మంతం, బప్పగిది నైదు నుతులు లే, వి
చింతన మెఱుఁగనికవి కవి-గంతవ్యం బగునె రసవికాసప్రౌఢిన్. ౧౩౮

తే. మున్ను శృంగారబీభత్సములకు నొంట;
దరులు తమలోన వీరభయానకములు;
సమవిరోధంబు రౌద్రాద్భుతముల కెపుడు;
హాస్యకరుణంబులకుఁ బగ యనుదినంబు. ౧౩౯

చ. తమతమవంగడంబులకుఁ దప్పనిభావకదంబకంబుచే
నమరు రసంబు; లంగికము లన్నిటికంటెఁ బరిస్ఫుటాకృతిన్
బ్రమద మొనర్చు నెద్ది యది ప్రత్యయ మంగి; రసప్రవృద్ధికిన్
గ్రమమున నిట్టిదంబు గలుఁగు కల్పన మొప్పఁ గవిత్వసిద్ధికిన్. ౧౪౦

క. సుఘటితపదార్థభావా-లఘుతరరసవత్ప్రబంధలంపటుఁ బతి భూ
మఘవుఁ డని నుతి యొనర్తురు-రఘురాముని బోలెఁ బరశురాముం బోలెన్.

ఉ. శ్రీయజమిత్రతేజు గుణశోభవివేకనవీనభోజు వి
ద్యాయతన కంటకారసికహర్త సుహారసశౌరివిహర్త గో
పాయితబంధువర్గు బలభిన్నపరాదలన్నిభు మన్నను
ద్రాయకటారిసాహసవసుంధరు సత్ఫలదస్వసుంధరున్. ౧౪౨

క. నారీజనమారుఁ జయూ-వారీవినిపతితవైరివారణు నానా
రిసూహితవితరణగుణున్-గౌరీపతిచరణకమలగంధానంకున్. ౧౪౩

మాలిని. సకలనిగమవేదిన్ జారుసంగీతవేదిన్
సకరుణదృగ్విస్ఫూర్తిన్ సత్త్వసంజాతపుష్టిన్
నికటనిగమసమాజున్ నిత్యసంపన్నివేశున్
సుకవిజనవిధేయున్ గుంతరాగంతివాయున్. ౧౪౪

గద్యము — ఇది శ్రీమత్కుమారస్వామిపదారవిందవందన గోవిందామాత్యనందన వివిధ
బుధవిధేయ విన్నకోట పెద్దన నామధేయ రచితంబైన కావ్యాలంకార
చూడామణి యను నలంకారశాస్త్రంబునందు రసప్రపంచప్రకటన
సముద్దేశంబన్న ద్వితీయోల్లాసము.

తృతీయోల్లాసము

క. శ్రీలోలాభీలాయత-కోలధ్వజుఁ గపితయువతికుసుమధ్వజుఁ జి
న్మూలస్థిత వృషభధ్వజుఁ-దాలధ్వజు నుగ్రసమర తత్పరకేళిన్. ౧

శా. శృంగారాదిరసోదయంబునకు సంస్థానాస్పదం బైన త
ద్రంగన్నాయకనాయికానిచయముం దత్తద్గుణశ్రేణిచేఁ
బొంగార న్వివరింతు నేర్పడ సముద్యత్ప్రబోధాఢ్యు లె
ల్లం గేడింపక యాదరింపుఁడు, తృతీయోల్లాసంబు శోభిల్లెడున్. ౨

నాయకుఁడు

సీ. శిష్టరక్షిత శీలంబు శాస్త్రార్థ వేదిత ప్రజ్ఞావివేకముల్
యౌవన ముత్సాహ మాత్మస్థిరత్వంబు వినయంబు నీతి వితరణంబు
శౌచంబు శౌర్యంబు జనతానురాగంబు సత్యంబు స్థైర్యంబు సత్ప్రియోక్తి
మానంబు తేజంబు మాధుర్యవృత్తంబు వాగ్మిత బహుకళాభ్యాసనాప్తి
తే. స్మృతి కృతజ్ఞత సూక్ష్మ మేధాసనంబు
ధార్మికత్వంబు సౌభాగ్యదాయసంగ
వెలయు గుణములు విశ్వవిభుఁడపోలెఁ
దనరుభూపతి నాయకత్వము వహించు. ౩

నాయకభేదములు

క. ధీరోదాత్తుండును మఱి-ధీరోద్ధతసంజ్ఞకుండు ధీరలలితుఁడున్
ధీరప్రశాంతుఁడును నెం-పారెడు నాయకులు నలుగు రస్మ్యాగతులన్. ౪

ధీరోదాత్తుఁడు

క. ధీరుఁడు గంభీరుఁడు స-త్కారుణ్యుఁడు నస్వయంకృతస్తుతి నిరహం
కారుఁడు నగునాయకుఁ డిల-ధీరోదాత్తుండు నాఁగ ధృతిం బెంపారున్. ౫

ఉ. మ్రోయనివార్ధి నెత్తురుల బ్రుంగ నిరాముఁడు వంకవిల్లుగాఁ
జేయని పైఁడికొండ తనుఁ జెప్ప మదింపని పెద్ద యొట్టిచోఁ
బాయనినిక్కవంబులకుఁ బట్టు ధరిత్రిఁ జళుక్యవిశ్వభూ
నాయకుఁ; డమ్మహాగుణసనాథు నుదాత్తత యొప్పు నెప్పుడున్. ౬

ధీరోద్ధతుఁడు

క. అతికోపనుఁ డతిమత్సరుఁ-డతిగర్వసమేతుఁ డత్యహంకారబలా
న్వితుఁ డాత్మశ్లాఘోదయ-చతురుఁడు ధీరోద్ధతుండు చంచలుఁడు మఱిన్. ౭

మ. ధర సర్వంకషగర్వముం బిరుదమాత్సర్యప్రవిధ్వంసమున్
బరభూపాలపలాయనప్రకటనప్రౌఢంబుఁ గ్రోధోదయా
కరముం గ్రూరము నై చళుక్యవిభు నుగ్రవ్యగ్రకేతుస్థితాం
బరఖేలత్కరవాలభైరవసురూపం బొప్పఁ బోరాటలన్. ౮

ధీరలలితుఁడు

క. స్మరభీతుఁడు మానవతీ-పరవశుఁడును భోగలోలుపవ్రతుఁడును సుం
దరుఁడును నయ్యెడునాయకుఁ-డరయంగా ధీరలలితుఁ డన విలసిల్లున్. ౯

చ. అగుడగు రాజ్యతంత్రము నమాత్యుప్రియుచేతికి నిచ్చి విశ్వభూ
వరుఁ డఖిలాంగసుందరియు వారణయానయు నిత్యదృఙ్మనో
హరయును నై తనర్చు విజయాంగనతోడిద లోక మై నిరం
తరము సుఖించుచుండు నవదర్పకుఁ డై సుధనత్వ మేర్పడన్. ౧౦

ధీరశాంతుఁడు

క. సుగుణుఁడు శుచియు వివేకియు-నభిమానియు మృదువు సద్విజాతికులవంశ
ప్రభవుండును నగునాయకుఁ-డభిమతముగ ధీరశాంతుఁ డనఁ బొగడొందున్. ౧౧

ఉ. శ్రీయుతు లై యశేషసముచేతను లై వివిధాగమాదివి
ద్యాయతనంబు లై రసికు లై సుఖు లై తరుణీవిహారపు
ష్పాయును లై చరింతురు ధరామరు లట్టుల కాఁగ రాజనా
రాయణదేవుచేఁ బడిన నచ్చెరువే యభిరామసంపదల్. ౧౨

శృంగారనాయకులు

క. ఈనలువురు రసనవకస-మానస్థానముల జననమహిమంబులకున్
మానుగ శృంగారరసా-ధీనులు మఱి నలుగు రంద్రు తెలియఁగ వలయున్. ౧౩

క. వనితావిహరణదశలం-దనుకూలుఁడు శఠుఁడు దక్షిణాఖ్యుఁడు ధృష్టుం
డును నన నలుగురు నాయకు-లనయము శృంగారమునకు నర్హులు చెప్పన్. ౧౪

అనుకూలుఁడు

క. ఏకవధూసక్తుం డై-యేకొఱఁతయు లేక సమసమీహితగతులన్
గైకొని మెలఁగెడు నాతఁ డ-నాకులుఁ డనుకూలనాయకాఖ్యం బడయున్. ౧౫

శా. సద్రాగాన్వితగా నొనర్చుఁ గరసంచారోపచారంబులన్
భద్రశ్రీపరిలిప్తఁ జేయు సుమనఃపర్యాప్తిఁ గావించు యు
క్తద్రవ్యప్రతిపత్తిచే వసుమతిం గాఁ జాలఁ బాలించు ని
శ్ఛిద్రప్రీతిఁ జళుక్యనాథుఁడు ధరిత్రీకాంత నెల్లప్పుడున్. ౧౬

శఠుఁడు

క. ఒరు లెఱుఁగకుండ నప్రియ-కరుఁడు శఠుం డనఁగఁ బరఁగుఁ గడుఁ గపటకళా
కరుఁడు నిజప్రియవనితా-పరితాపప్రదుఁడు క్రియలఁ బరికింపంగన్. ౧౭

ఉ. వల్లభ యైనకీర్తిసతివార్తల నిమ్ముల వించు విశ్వభూ
వల్లభుఁ డర్థ మర్థులకు వావిరి నిచ్చుట కీరసంబు సం
ధిల్లదు లచ్చి కేయెడలఁ దీయపుఁజూపులలోనఁ గెంపు రం
జిల్లన కాక, ధీరలకుఁ జిత్తమునం దొకవింత కల్గనే. ౧౮

దక్షిణుఁడు

క. పెక్కండ్రు ప్రియలయందున్-జక్కని మొగమోట యొక్క చందంబున నిం
పెక్కన దక్షిణనాయకుఁ-డక్కజ మెఱుఁగంగవలయు నని చతురులకున్. ౧౯

మ. అరుదెం దైనఁ జళుక్యవిశ్వవిభు నెయ్యం బొక్కచందంబునం
గర మొప్పారుచు నుండు సైంధవిపయిన్ గాంధారిపై నించు
ఘూర్జరిపై మాళవిపై వరాటికపయిన్ సౌరాష్ట్రిపై గౌడిపై
సరి నీమాట లరాతిరాజతనయా శంకామతిం జేయుచున్. ౨౦

ధృష్టుఁడు

క. స్పష్టాపరాధపిశునుఁడు-దృష్టాన్యారచితరతుఁడు ధృష్టుం డగు; సం
దష్టాధరాదిదర్శన-పుష్టవధూకోపుఁ డభయభూతుం డెపుడున్. ౨౧

చ. ఒరసి చళుక్యభూపతికి నోడినవైరికిఁ గాననంబులోఁ
గరిమదగంధము ల్గుటిలకంటకరేఖలు ఘర్షితాంగమున్
సురత వికారలీలఁ దలచూపినఁ దత్సతి యల్కఁ జెందెఁ; ద
ద్వరుఁడును జేటగాఁ దెలిపె; వక్రత నమ్మద యెన్ని చెప్పినన్. ౨౨

శృంగారనాయక సహాయులు

తే. పృథివి నేతత్సహాయులు పీఠమర్ద
విట విదూషక చేటక విదితనాము
లోలి నలువురు; వీరి యయ్యుచితగతులు
వలయుఁ దెలియంగ దగ్గుణవర్తనముల. ౨౩

తే. పీఠమర్దుండు దగుఁ గార్యపేశలుండు,
వాని కించుక తక్కువవాఁడు విటుఁడు,
తొడఁగి నవ్వించు నేని విదూషకుండు,
చేటకుఁడు సంధికల్పనసిద్ధకరుఁడు. ౨౪

నాయికలు

శా. శృంగారప్రథమప్రకాశకము లై చెన్నారుశోభాదులన్
బొంగారం బ్రకటిల్లు నాయికల యుద్భూతప్రకారంబులన్

రంగల్లక్షణలక్ష్యవృత్తిఁ గని లో రాగిల్లు టొప్పన్; మద
ర్వాంగస్త్రీరసవాదరోషములచేతం గల్గునే సౌఖ్యముల్. ౨౫

క. నాయికలు స్వకీయయుఁ బరకీయయు సాధారణియును గ్రమత లగుదురున్,
పాయక వారలవలన గుణాయత్తార్థములు గలుగు; నవి యెఱుఁగఁ దగున్. ౨౬

స్వీయ

క. పతియును శీలార్జవసంగతియుం గులవతియు నఖిలకల్యాణగుణా
న్వితయును లజ్జావు నగునతివను రసికులు స్వకీయ యందురు కృతులన్. ౨౭

క. కులవతియును శీలార్జవకలితయు పతియును నశేష కల్యాణగుణో
జ్జ్వలయును లజ్జావు నగునలినీలకచన్ స్వకీయ యందురు కృతులన్. ౨౮

చ. అలఘుచరిత్రలున్ శుభగుణాన్వితలున్ గురుబంధుమిత్రవ
త్సలలును దర్పహీనలును ధర్మవిధిజ్ఞలు రూపసంపదా
కలితలు నైనదారికలఁ గానిక లిత్తురు సంధివేళలన్
నలినహితేంగువంశనరనాథులు విశ్వనరేంద్రధర్మకున్. ౨౯

పరకీయ

క. పరకీయ రెండుతెఱఁగులు పరపరిణీతయును వేఱగులకన్యయు నాఁ
బరిణీత రాగరసములఁ బరికల్పిత గాదు సత్ప్రబంధములందున్. ౩౦

ఆ. కన్య పరిణయాభికాంక్షచే రాగాంగమగుట రసమునందు నగు నుతింపఁ
బిన్నయయ్యుఁ దనకుఁ బెండ్లి యామాట లాలించు వాలఁ గన్య పేలఁ బోలె.

ఉ. సాలకఫాలభాగలును సంకుచితస్తనబింబలున్ విక
ల్పాలసబాలలీలలును నల్పవివేకలు నైననవైరిభూ
పాలురముగ్ధఁ గన్యల భాగ్యము నెన్నుదు రక్షి విశ్వభూ
పాలునిరాజ్యలక్ష్మికి సపత్నిక లయ్యెద రంచుఁ బ్రాజ్ఞులున్. ౩౨

సాధారణనాయిక

క. సాధారణి యన గణిక కళాధారేయాత్మ కపటలంపటలీలా
మాధుర్యవిధాయిని దురగాధమనోవృత్తి దానిగతిఁ దెలియంగన్. ౩౩

చ. అనిఁ బరగండభైరవభుజాసివడిం బడి పుణ్యమూర్తులై
వినుతగతిం జరించు ఱలుపీరులఁ గైకొని యేపు మీఱు ము
న్ననఁగి పెనంగి కూర్చుకవిటావలులన్ దొలఁగించి రప్సరో
వనితలు; పైఁడిపెట్టి విలువం గలవే వెలయాండ్రమూరుముల్. ౩౪

స్వీయాభేదములు

క. చతురస్వకీయగుణసంగతి ముగ్ధయు మధ్యయుం బ్రగల్భయు ననఁగా
రతిపతితంత్రంబులచేఁ బ్రతిపాదిత లైరి మూఁడుభంగుల వరుసన్. ౩౫

ముగ్ధ

క. జవ్వనములోన నడుగిడ-నవ్వపుమది సిగ్గుచేత మరుని గెలిచి లో
నివ్వటిలఁ, గఱద లెఱుఁగని-యవ్వెలఁదుక ముగ్ధ యనఁగ నభిమత యయ్యెన్. ౩౬

సీ. ఆల్పసేమంబున కత్తాడుచనుఁగవ యలఁతిపయ్యెదచాటు నాసపడఁగఁ
గన్నుఁగ్రేవలఁ గ్రాలఁగడఁగు వాలికచూడ్కి సొబగారుసిగ్గుతో సుడివడంగఁ
బొరిపొరి బొమలపైఁ బొలుపారునలకలు చేతికెంజాయతోఁ జెలిమిసేయ
నలకనై తోఁచు నెన్నడు మించునూఁగారు మాటున నొక్కింత మఱుఁగుపడఁగ

తే. నంగజుఁడు వేడ్క లోనఁ జిట్టాడ నడరు
ముగ్ధ డెందంబుఁ గనుఁగొని ముదము నొసఁగుఁ
జతురలీలల విశ్వేశచక్రవర్తి
యూష్మశరదాగమంబుల నుచితగతుల. ౩౭

మధ్యనాయిక

క. సంపూర్ణయౌవనోచిత-సంప్రాప్తియుఁ గామినియును సమలజ్జయుఁ బ్రే
రింపఁగ మోహోత్తరరతి-లంపటయు మధ్య యనెడు లలన దలంపన్. ౩౮

సీ. ప్రాస్వోన్నతసమాయతాంగవిస్ఫూర్తిపై నిబిడలావణ్యంబు నిట్ట్రోవ
నేపథ్యకల్పంగాఁ నియమితరసనపైఁ దారుణ్యసంపత్తి దఱుకులొత్త
మిళితరాగాభోగమృదుగల్లపాళిపై సమ్మదోద్రేకంబు జాలువాఱ
లాలితలజ్జావిలాసంబుపై సాంద్ర కందర్ప దర్పంబు కందళింప

తే. గోమరు మిగిలెడు మధ్యఁ గోర్కులకు నెల్ల
నెల్లగా యొప్ప విశ్వేశవల్లభుండు
భావజక్రీడఁ గవఁ గూడి పరిణమించు
విమలహేమంతశిశిరకాలములయందు. ౩౯

ప్రగల్భనాయిక

క. అతిరూఢయౌవనాభిమతయు-నతికామావేశమతియు నంగజవిద్యా
చతురయు నతిలీనమనో-గతియును నగువనిత దగుఁ బ్రగల్భ యనంగన్. ౪౦

సీ. పయ్యెదకొంగులోపలఁ జిక్కటిల్లెడు నెవ్వఁగుఁజన్నులనింపుసొంపు
తళుకుతో లజ్జకుఁ దలమాత్రి క్రాలెడు నిడువాలుఁజూపుల నిశితగతియుఁ
బ్రణయానులాపసంప్రాప్తిలోఁ గొంకక మున్నాడి యేతెంచు మొక్కలంబు
నొడికంపుఁజేఁతల యొఱ పెఱింగినవింత వీడ్పాటుపనిగల వెడఁగుఁదనముఁ

తే. గలిగి తమకించునెడలఁ బ్రగల్భఁ దగిలి
వేడ్క విహరించుఁ జాళుక్యవిశ్వవిభుఁడు
చారువర్షావసంతర్తుసమయములను
బాలితాఖిలరాజ్యవైభవ మెలర్ప. ౪౧

ధీరాదినాయికాభేదములు

క. అరయ ముగ్ధయు వెలిగా-గారవమున మధ్యయును బ్రగల్భయు వరుసన్
ధీరయు ధీరాధీరయు-ధీరేతరయును ననంగఁ ద్రివిధాఖ్య లిలన్. ౪౨

ధీర

క. తెల్లపుటపరాధము గల-వల్లభుఁ గని వినయమ్ములు వక్రోక్తులచే
నుల్లసము దోఁపఁ బలికెడు-నల్లలనకుఁ బేరు ధీర యండ్రు రసజ్ఞుల్. ౪౩

ఉ. లసితము లైనలేఁ జెమరులన్ జెలువారెడి మేనితావియున్
బూసఁగ విలోచనాంతములఁ బొంపిరివోయెడువింతరాగమున్
వసుమతి గారవించుచు శ్రమంపడ కుండిన నేల కల్గు నిం
పెసఁగఁగ నంచుఁ బల్కెఁ దరళేక్షణ యోర్తు చళుక్యవల్లభున్. ౪౪

ధీరాధీర

క. నేరమి చేసినపతిఁ గ-న్నారం గని లోచనముల నశ్రువు లొలుకన్
దోరపువక్రోక్తులఁ దగ-ధీరాధీరాఖ్య పలుకు ధృతి కడ కొదవన్. ౪౫

చ. చతురత విశ్వభూవిభుఁడు జాదులు మాళవి కిచ్చె, నిచ్చినన్
బ్రతిభ వహించి లాటి పిదపం దన కిచ్చినపాటలంబులం
బతిపయిఁ బాఱఁ జిల్కె నవబాష్పకణంబులు రాల రోషభా
షిత యగు చుండె; నత్తెఱఁగు చిత్తమునం బరికించెనో కదే. ౪౬

అధీర

క. అపరాధి యైనపతిపై-నుపచితరోషమున నశ్రు లొలుకఁగ నుద్య
ల్లపితము లుల్లసములుగా-నెప మిడుచు నధీర వలుకు నెయ్యము కలిమిన్. ౪౭

చ. ఒదవెడువేడ్కఁ దన్ను మును నూఱడఁ బల్కి మొఱంగి చన్నచ
క్కఁదములు రోషబాష్పకణగద్గదభాషలచేతఁ జెప్పుచున్
ముదిత చళుక్యవల్లభునిమ్రోలఁ దనర్చుట చూచి నెచ్చెలుల్
మదనునిచేఁతకుం దరుణిమానము లేఁతకు నొచ్చి రిచ్చలన్. ౪౮

ప్రగల్భధీర

క. అలుక దలచూపకుండెడు-పలుకులఁ జేఁతలును నచ్చుపఱుచుచు నయితున్
గలితాపరాధు మదిలో-నలయించుఁ బ్రగల్భధీర యర్హక్రియలన్. ౪౯

చ. చెలి నపరాంగనాప్తుఁ డగువిశ్వనృపాలునిఁ బ్రీతి చూపుచూ
పుల నలరింపదయ్యె మణిపుత్రికఁ జూచుట గారణంబు గాఁ,
జిలుకకు నత్తఱిం జదువు చెప్పకతంబునఁ బల్కదయ్యెఁ, దా
య్యాలి యొడు రేఁగదయ్యెఁ గలహంసికి నెన్నడఁ జూపుచుండుటన్. ౫౦

ప్రగల్భధీరాధీర

క. కినుకయుఁ దాలిమియును జెం-దిన మాటల నాప్రగల్భధీరాధీరాం
గన యుల్లసములపెనఁచువ-తనముఁ బ్రసాదంబుఁ జూపుతగవరి దలఁపన్. ౫౧

మ. అతివా నాకుఁ జళుక్యనాథుచతురవ్యాపారముల్ విన్న సం
తతమోదంబు జనించు, నంతటన ధూర్తక్రీడ లాలించినన్
బ్రతిపన్నం బగుఁ గోప, మప్పడటు సోత్ప్రాసోక్తికిం జొచ్చినన్
హితమందస్మిత మబ్బు మోమునకు ము, న్నీ కౌతుకం బెట్టిదో! ౫౨

ప్రగల్భాధీర

క. కూరిమిపతి తన కోపము-వారించినఁ గ్రోచి పిదప వచ్చి యతనిఁ దా
నూఱార్చునది ప్రగల్భా-ధీర యనం బరఁగు రసికదృష్టికి నరయన్. ౫౩

శా. ఆపంచాయుధు పెంపు నాహిమకరాహంకార మాకోకిలా
టోపంబుం దరియింప లేక సతి నిండుంగూర్మితో ధైర్యసీ
మాపర్యాప్తికి నెగ్గగా మణిగణన్మంజీరపుంజీకృత
క్ష్మాపవ్రాతకిరీటు మ్రొక్కి నిలిచెం జాళుక్యవిశ్వేశ్వరున్. ౫౪

క. జ్యేష్ఠయు మధ్యాఖ్యయును గ-నిష్ఠయు ననఁ గృతులఁ బరఁగునెలఁతలకును నీ
నిష్ఠితగుణములు వరుసఁ బ్ర-తిష్ఠితములు సరసగతులఁ దెలియఁగవలయున్. ౫౫

అష్టవిధనాయికలు

తే. కలరు స్వాధీనపతికయు ఖండితయును
బ్రోషితప్రియయును విరహోత్కలికయు
నాల నభిసారికయుఁ గలహాంతరితయు
సంప్రవాసిని వాసకసజ్జికయును. ౫౬

క. ఈయెనిమిది శృంగార వి-ధాయి దశాకలిత నటీమణుల తెఱఁగుల్
పాయక లక్షణలక్ష్య-ప్రాయంబులఁ దెలియవలయుఁ బ్రౌఢప్రతిభన్. ౫౭

స్వాధీనభర్తృక

క. మధురానువర్తి యగు తన-యధిపతిచే నెప్పుడర్పితాభరణాసన్
బ్రథిత యగుచుండు కోమలి-కథితస్వాధీనభర్తృకాసంజ్ఞ యిలన్. ౫౮

మ. ప్రతిపక్షప్రతిపాదితక్షతులు చూపన్ జెప్ప లే వెన్నఁడున్
బ్రతికాలస్వకృతోత్సవాభరణభద్రశ్రీవిమిశ్రక్రియా
చతురత్వం బలరారుచుండు నెపుడున్ జాళుక్యవిశ్వేశ్వరుం
బతిగా నోఁచిన రత్నగర్భయనులాభం బొప్పఁబో పృథ్వికిన్.

ఖండిత

క. చేయెల్ల నన్యసురత-శ్రీయుక్తుఁడు కృతమనోజచిహ్నుఁడు నగున
న్నాయకుని వీడ నాడెడు-నాయంగన ఖండితాఖ్య యగుఁ బరికింపన్. ౬౦

శా. చారుస్పర్శసమీరసూచితతనూసౌరభ్య మింపారఁ గా
శ్మీరీసంగమశంసి యైనఁ గని గాసిల్లెం బ్రకాశాంగజా
కారుండై విలసిల్లువిశ్వవిభుఁడేఁ గర్ణాటి గాశ్మీరితో
నారాజన్యుఁ డెఱుంగు టచ్చెరువె తద్వ్యామోహ ఖేదంబులన్. ౬౧

ప్రోషితభర్తృక

క. పతి పరదేశాంతర పరి-గతుఁడై క్రమ్మఱక యచటఁ గడు మసలుటయున్
మతిఁ దుంకుడుకుం జెందెడు-సతిఁ బ్రోషితభర్తృక యనఁ జను నంద్రు బుధుల్.

ఉ. శ్రీకుఁ జళుక్యవిశ్వధరణీశు భజింపఁ దలంచి చన్న యా
త్మేశుఁడు వచ్చునంతకుఁ బురేందిరకుం బ్రభవించెఁ దోడుతో
నాశలమాలుపాటు మలినాంబరభావము నంగవర్ణసం
క్లేశవికారమున్ నిరవలేపతయున్ సుమనోవిముక్తియున్. ౬౩

విరహోత్కంఠిత

క. వరుఁ డనురక్తుం డయ్యు ని-తర మగు పని గలిగి రాక తడయుటయు విభా
వరియందు నపలుపొలఁతుక-విరహోత్కంఠిత యనంగ విశ్రుతి కెక్కున్. ౬౪

చ. నవరసగీతవాద్యనటనంబు రుచించిన రాక తక్కెనో,
వివిధకవిప్రబంధరసవీచులఁ దేలి తలంపఁ డయ్యెనో,
నవ యువరాచకజ్జములు గల్గెనొ కాక, చళుక్యమేదిని
ధవుఁ డిటు లేటికిం దడయుఁ దారలు వెల్లఁదనంబు గూడెడున్. ౬౫

అభిసారిక

క. ముంగిటికై నడ సాగన-పాంగము తిమిరంబె దివ్వెల నడఁపఁగఁ బ్రియుతోఁ
జెంగక పతికడకుం జను-నంగన యభిసారికాహ్వయంబుం బడయున్. ౬౬

మ. క్రియ నుద్దామఘనాఘనాకలితముం గీలాలధారాళమున్
భయదోద్యచ్ఛటికోటిఘోషణము నై భాసిల్లఁ బోరాటలోఁ
బ్రియలీలాచపలావలోకములు శోభిల్లం బ్రసన్నాకృతిన్
జయసీమంతిని వచ్చి మెచ్చి కలయుం జాళుక్యవిశ్వేశ్వరున్. ౬౭

కలహాంతరిత

క. కలహాంతరిత యనంగా-వలవనిపొలయల్కఁ జేసి వల్లభులోడం
బలుకక పిమ్మట మదిలో-నలఁగురునెలఁతుకకు నామ మంద్రు రసజ్ఞుల్. ౬౮

చ. తొలితొలి నగ్గె విశ్వవిభుతో మననెచ్చెలి; రిత్తయల్కకుం
దలియఁడ రాజు; దర్పకుఁడు తీపుల విల్లదె యెక్కువెట్టెఁ; గ్రొ
న్నెల వొడతెంచె; నింకఁ గరణీయము సఖ్యము సేయు నేర్పు తొ
య్యాలి యలికేందురేఖకును నవ్విభుపాదపయోజలక్ష్మికిన్. ౧౯

విప్రలబ్ధ

క. పంచినయెడ కేతేరక-వంచించిన దయితుతో వివాదము సంపా
దించి చెలితోడ దుఃఖో-దంచిత యగు విప్రలబ్ధ తత్వగుబుద్ధిన్. ౨౦

శా. చాళుక్యక్షితినాథ నీ పనుపునన్ సౌరాష్ట్రి యేతెంచె; నీ
వేలో జాలము సేసి రామికి మఱం డిప్పాసముం దాల్చె; నా
యాలాపంబులు నమ్మ వేనియును, రస్నా దొంతు కన్నిటిచేఁ
జాలం బంకిలభాగ మైనవిలసత్సంకేతసద్మస్థలిన్. ౨౧

వాసకసజ్జిక

క. భాసురుఁడై పతి నగరికి-మాసరమున వచ్చు నెఱిఁగి మణిసంపలవి
న్యాసాలంకృత యగు సతి-వాసకసజ్జిక యనంగ వలనై యొప్పున్. ౨౨

మ. పరితేపస్ఫుటహేమకుంభకుసుమన్ ప్రాలంబముక్తాఫలాం
బరవిభ్రాజితమూర్తియున్ వికచపుష్పస్రగ్వితానాంతగ
స్ఫురితాకారయునై వెలుంగు పురి సంశోభిల్లె విశ్వావసీ
వరుఁ డేతెంచె జయార్తితో ననెడు నివార్తావిశేషప్రతిన్. ౨౩

దూతికలు

తే. వీరలకు దూతికలు ప్రతివేశినియును
శలియు దాసియు ధాత్రియు శిల్పినియును
లింగినియుఁ గారువును వీరు లేక యున్నఁ
దాన యైనను నగుఁ బ్రియతంత్రములకు. ౨౪

క. శ్రీయుతు లగునీ నాయక-నాయిక లిరువాగు, భాజనంబులు శృంగా
రాయతజననమునకు నివి-హో యెఱుఁగం దగినయవి సుబుద్ధుల కెల్లన్. ౨౫

సీ. గచితసహాయాంగరసపుష్టి వ్యక్తియుఁ బూజ్యాంగికగసానుపోషణంబుఁ
గానివిభావాదికష్టకల్పనమును శత్రుభూతరసాదిసంకరమును
సద్యకాలాదిరసప్రరోహణమును రసభావనామోచ్చరణపదంబు
ననుచితక్రమశాసనాగ్రహసంచారి భావానుబంధనప్రసరణంబు

తే. పాడముభావరసాభాసములు దలంప
వీనిఁ బరికించి తొలఁగించి విశ్రుతముగఁ

గబ్బ మొనరించు సుకవిపుంగవులఁ గాని
యన్యు మెచ్చఁడు రాజనారాయణుండు. ౨౬

మ. చతురశ్రోత్రసుఖాకరామృతపరిష్యందంబు నందంబు నై
కృతిఁ గావ్యప్రసరంబు వొల్చు నిఖిలక్షేమంకరస్ఫూర్తితోఁ
బ్రతిభావంతులు మెచ్చ లక్షణము నొప్పం జెప్పఁగం బూర్వక
ల్పిత శాస్త్రానుగతంబు సంగతముగాఁ బ్రీతిప్రదవ్యక్తి చేన్. ౨౭

శా. దివ్యం బైనకృతిత్రయంబు వివిధోక్తిం బద్యశాస్త్రంబులున్
భవ్యం బైనపురాణవర్గమును గుప్తం బైనవిద్యాప్రపం
చవ్యాపారము నేమిటం గలిగె యక్షయ్యంబు లై పేర్చుఁ ద
త్కావ్యం బేరికి నింపుగా దెలుఁగునం గల్పాంతరస్థాయి నై. ౨౮

క. సమయజ్ఞుఁడు సమచిత్తుఁడు-సమశబ్దార్థప్రయోగచతురుఁడు భావ
క్రమరసపోషణరచనా-కమనీయప్రతిభుఁ డిల సుకవి యనఁ బరఁగున్. ౨౯

సప్తవిధకవులు

తే. వాచికార్థులు శిల్పక రాచికులును
భూషణార్థియు మార్గవస్ఫురణకరుఁడు
నల వివేకియు ననఁగ సప్తాహ్వయములఁ
గవులు నెగడుదు రీహితకావ్యములను. ౩౦

వాచికుఁడు

క. ఛలవర్ణగుచ్ఛపిచ్ఛిల-లలితపదాడంబరావలంబనకవితా
సులభవిరచనాచతురుం-డలవడు వాచికుఁడు నా నుదగ్రప్రౌఢిన్. ౩౧

అర్థుఁడు

క. మితశబ్ద మయ్యు నర్థము-సతతవ్యాఖ్యానలాలసక్షమవిపుల
స్థితి నొప్పఁ గవిత సెప్పెడు-నతఁ డార్థుం డనఁగ నెగడు నార్యులసభలన్. ౩౨

శిల్పకుఁడు

క. మహితసుశబ్దార్థంబులు-బహువిధయమకార్థబంధబంధురరచనా
నిహితవిచిత్రము లై చన-విహరించున్ శిల్పకుండు విశ్రుతకృతులన్. ౩౩

రాచికుఁడు

క. ఒదవెడుకృతిపైఁ గలసొబ-గదలక యెందాఁక నిష్టమగు నందాఁకన్
మృదుమధురరచన సువిశా-రదుఁ డై సాగించునతఁడు రాచికుఁ డెందున్. ౩౪

భూషణార్థి

క. తెవులువడి నొడువునప్పుడు-వివిధాలంకారసరణి విడువక చవిగా
నవహితుఁడై కృతిచెప్పెడు-కవి యెంచఁగ భూషణార్థి కడుఁ బాగొందున్.

మార్దవానుగతుఁడు

క. పరిణతము లగుశబ్దములను-విరళము లగునర్థములను వీనుల కింపం
దరళిత లేక రసౌఘము లమరఁగఁ-గృతి చెప్ప మార్దవానుగుఁ డెప్పుడున్. ౮౬

వివేకి

క. శ్రుతశాస్త్రాలంకార-ప్రతిభుఁడు శబ్దాదిదోషపటుసంఘటనా
చతురుఁడు వివేకి నాఁ దగు-నతఁడు మహాకవితతంబులందుఁ జరించున్. ౮౭
క. ఛందోలంకారాదుల-పొందెఱిఁగిన నేర్పు లేక పొసఁగదు కవితా
సుందరత శక్తి యది యా-కిందులకుఁ దగ నెఱుఁగువాఁడె కవివరుఁ డెందున్. ౮౮
తే. శక్తి వలదైన కావ్యోక్తి సాధనంబు
లెల్లఁ జీఁకటియింటిలో నిడినరకము
లెన్ని ఋతువులు గలిగిన నెట్లు పూచు
మహి వసంతాగమము లేక మావిపోక. ౮౯

వ. వినుతయశంబునం గలుగు విశ్రుత నాకనివాస; మయ్యశో
జననము శ్రవ్యకావ్యముల సంగతి నొప్పగు; దృశ్యకావ్యముం
బనరుఁ గవిప్రభావమునఁ; బత్కవిసన్మతి లేని గంటే
పున విహరింప; దివ్విభులు పోయిన జాడ లెఱుంగఁ బోలునే. ౯౦

కావ్యభేదములు

తే. అట్లు కవికృత మైన కావ్యత్రయంబు
గద్యపద్యవిమిశ్రసంపాద్య మండ్రు,
నగరముఖ్యాష్టదశవర్ణనముల చేతఁ
బరఁగు నదియును దివ్యప్రబంధ మనఁగ. ౯౧

అష్టాదశవర్ణనలు

మ. పుర వారాశి మహీధర ర్తు శశిభృ త్సూర్యోద యోద్యాన పు
ష్కరకేళీ మధుపాన మోహన వియోగ క్షేమ యాన స్వయం
వర పుత్రోత్సవ మంత్ర దూత్య రణసం గ్రామాక్రాంతి సంకీర్తనా
కర మష్టాదశవర్ణనాన్వితము తత్కావ్యంబు ధన్యం బిలన్. ౯౨

నగరవర్ణనము

క. దుర్గమ పరిఖా వప్రశ్రే-ణీ-గర్గబలాళిక చతురచాతుర్వర్ణ్యా
నర్గళసంప ద్వన జల-వర్గ స్తుతి వలయు నగర వర్ణనమునకున్. ౯౩

సీ. గంభీరపరిఖ నాగస్త్రీల కాక్రాంతకేళీవిహారదీర్ఘిక యనంగ
నుత్తాలసాల మన్యుల కుబ్బి దివిఁ బ్రాకఁ జేసినదీర్ఘని శ్రేణి యనఁగ
చతురచాతుర్వర్ణ్య సంఘ మర్థులపాలి రాజితకల్పకారామ మనఁగ
భ్రాంతసుస్థిత రైన భవజూటవాహిని భుక్తిముక్తిప్రదమూర్తి యనఁగ
తే. చెప్పఁదును నొప్పు రాజమహేంద్రవరము
ధరణిఁ గల్పించె నే రాజు తనదు పేర
నట్టి రాజమహేంద్రుని యనుఁగు మనుమఁ
డెసఁగుఁ జాళుక్యవిశ్వనరేశ్వరుండు. ౯౪

సముద్రవర్ణనము

క. సిరి నెలవు, గురుసుధాప్తియు-నరుదారఁగ నజునితండ్రి యల్లుఁడు, రత్నా
కరము దన పేరు, జలధికి-సరి గలరే యరయ ననుచుఁ జను వర్ణింపన్. ౯౫
మ. అతిగాంభీర్యము గోత్రగోపనము సత్త్వాటోపమాహాత్మ్యముల్
హితలక్ష్మీసదనత్వముల్ సతతవృద్ధిప్రభావంబు ను
న్నతసర్వత్రజీవనోదయము నానావాహినీసౌఖ్యశా
లితయుం జేర్చుఁ జళుక్యనాథునకుఁ బోలెన్ జూడ నంభోధికిన్. ౯౬

పర్వతవర్ణనము

క. అచలతయును నున్నతియును-ఖచరవినోదోచితియును గనకాది ఘన
రుచితయును మొదలుగాఁగల-ప్రచురగుణములు నుతింపఁగలయెఁ బర్వతమునకున్. ౯౭
మ. చెలువారున్ వరరత్నపాదకటకశ్రీచేత, గంధర్వసం
కేళినాదంబులతోడ నొప్పగు, నభంగస్థైర్యవృత్తిన్ మహా
బలు నైనం బ్రహసించు, భూధరగణశ్లాఘం దాల్చి మిన్నందుచున్
కులశైలంబుల పెంపు విశ్వవిభుతోఁ గూర్పం దగున్ ధీరతన్. ౯౮

వసంతవర్ణనము

క. అంకురపల్లవపత్త్రస-మాంకితముకుళప్రసూనఫలములఁ
బొంకము లగువనములు ని-శ్శంకముగ నుతింపఁబడు వసంతమునందున్. ౯౯
మ. స్మరబాణంబులు వాఁడు లయ్యె, ఘనవిస్ఫారంబు ఘోరంబుగా
నెరసెం, గీరము లంగజాతబిరుదానీకంబు గీర్తించె, మిం
చె రసాలాగ్రములు, పల్లవార్చులు దలిర్చెన్, విశ్వనాథావనీ
వరుతో నల్లట చెల్లునే యనఁగ నవ్వామాక్షి కీపట్టునన్. ౧౦౦

గ్రీష్మవర్ణనము

క. ధారాగృహముల నవఘన-సారాదుల గంధసారసరసపటీరో
శీరవ్యజనాదుల నిం-పారఁగ వర్ణింపఁ దగు నిదాఘాగమమున్ ౧౦౧

శా. ధారామండిత సాలభంజికలచేతన్ జిత్రయంత్రోద్గళ
త్సారామోదతుషారపూరములు విస్తారంబులై పర్వఁ గాం
తారూఢేక్షణకీప్తితోడన చలుక్యాధీశుపైఁ జంద్రవం
శారాధ్యుం డని చంద్రికాగసము నిం పై క్రాలుచందంబునన్. ౧౦౨

ప్రావృడ్వర్ణనము

క. తటిదటన మేఘపటలీ-ఘటితాంబరశక్రచాపకగకాంత్రావళి
స్ఫుటధారాసారాదివి-కటత నుతింపంగవలయు ఘనకాలమునన్. ౧౦౩

మ. చపలాలోకములుం బయోధరగరిమ్మశ్రీయు సద్యోల్లస
ద్విపులానందము నంబరాభరణసద్వేషంబునుం గంకణ
స్ఫుటారావము సొంపు మీఱఁ దగువర్షావేళ విశ్వేశ్వరా
ధిపు సేవించుప్రగల్భకామినిగతిన్ దీపించు భావింపఁగన్. ౧౦౪

శరద్వర్ణనము

క. వెన్నెల సొంపును జుక్కల-చెన్నును వెలుపొందెసల చెలువంబులు వి
చ్ఛిన్నము లగుజలదంబుల-సన్నుతి సేయంగవలయు శారదవేళన్. ౧౦౫

శా. సోమశ్రీలకు వన్నె వెట్టును, ఘనస్తోమంబునం బర్వునా
శామాలిన్యము నాలఁ ద్రోచు, నవరాజద్రాజహంసావళిం
బ్రేమంబుం బచరించు మానసమునం బెం పై, శరద్విభ్రమం
బామోదప్రద మైనవిశ్వవిభు నుద్యత్కీర్తిన్ సాటి యై. ౧౦౬

హేమంత వర్ణనము

క. బలవత్కాల్తీయుక కం-బళఘనకౌశేయపట్టపటమాంజిష్ఠం
బులఁ జనదు సీతు యువతుల-వలిచన్నులఁ దక్క ననుచు వలయుం బొగడన్.

మ. తరుణీయౌవనగర్వజృంభిత కుచోదగ్రోష్మగంధంబులన్
వరకాశ్మీరసాంకవాగురుగనవ్యాసక్తులం బట్టి కాం
బరమాంజిష్ఠపటాదులన్ హిమగతిం బ్రాపింప కీవిశ్వభూ
వరు మెచ్చించిన సత్కవీంద్రు లతులావాసంబులం దిమ్ములన్. ౧౦౮

శిశిరవర్ణనము

క. భృశవిచ్ఛిన్నం బగు ది-గ్దశకంబును గమలరుహవితానముఁ బ్రాతః
ప్రశిథిలరవికరమును గా-శిశిరముఁ బొగడంగఁ దగు విశేషశ్రీయులన్. ౧౦౯

చ. పెరవున నాత్మవంశ్యుఁ డగువిశ్వనరేశ్వరుమీఁదిప్రీతిఁ జం
దురుఁడు తుషార సంహతుల దొడ్డుగఁ బంచిన వచ్చి యిచ్చటన్
బరిగొనఁ బోలు నరాయఁ జెడి పాలినవైరులు భీతిఁ గానలోఁ
జిరముగ నిల్వనేరరో కదే యని చూతురు పండలాత్మలన్. ౧౧౦

చంద్రోదయ వర్ణనము

క. మండలశోభయుఁ గైరవ-షండవిలాసంబు జలధిసంజృంభణముల్
గొండొకవెన్నెలగ్రోలెడు-నండజముల నిడునిపొడుపునం దగుఁ బొగడన్. ౧౧౧

మ. అదె కాద్రాకృతిఁ జూచెఁ జంద్రుఁడు, మయూఖాటోప మేపారె న
ల్లదె, మున్నాడెఁ జకోరసంఘ మదె జ్యోత్స్నాప్తపానసంక్రీడకై;
యుదయం బంగజుఁ డెట్లు గాఁగలఁడో? నీయాలోకనేందీవరా
పదఁ దూలించెను, చంద్రవంశజుని నొప్పం జూడు రమ్యాక్షి సఖీ. ౧౧౨

సూర్యోదయ వర్ణనము

క. ఎచ్చటఁ జూచిన జగముల-నచ్చటన వెలుంగు ననియు నజ హరి హర తా
పస్వతురుఁ డనియు నుతియును-నిచ్చుఁ దగఁ బొగడఁ దలఁయు నినునుదయంబున్.

మ. కమలామోద మెలర్ప నేత్రసుఖ రాకారంబు రంజిల్ల ను
త్తమ మందార శివంకరత్వ మెసఁగన్ ధర్మార్థకామక్రియా
దిమ మూలం బన నొప్పు మిత్రుఁ డుదయోత్సేకప్రభావంబుచే;
సముఁ డగ్గేవున కిందువంశజుఁడు తచ్ఛంచద్గుణశ్రేణులన్. ౧౧౪

వనవిహార వర్ణనము

క. చారుతరచైత్రసంప-త్పూరితవిధవముల వేడ్కఁ బొంగుడువడఁగా
నారీజనసహచరుఁ డై-యారామవిహార మొప్ప నధిపతి చేయున్. ౧౧౫

సీ. మానినీగండూషమానువులఁ బూచిన పొగడను సొబగొప్పఁ బొగడి పొగడి
నారీపదాహతి ననిచినకంకేళి పరువంబు నగ్గించి పలికి పలికి
లలనావలోకనంబులఁ బుష్పితం బగు తిలకంబుపైఁ జూడ్కి త్రిప్పి త్రిప్పి
వనితోపగూహనంబునఁ జేర్చుసురపొన్న మేలిపుణ్యమునకు మెచ్చి మెచ్చి
తే. మన్మథారామములపొంత మలసి మలసి
శుకపికాళివిహారంబు చూచి చూచి
సతులఁ దానుఁ జరించు వసంతవేళఁ
బ్రమదవనమున విశ్వభూపాలవరుఁడు. ౧౧౬

జలవిహార వర్ణనము

క. నీరజములుఁ గెంగలువలు-నైరవములు వీచికలును గరయంత్రపయో
ధారలు నావర్త్రంబులు-వారివిహారంబులందు వర్ణ్యము లరయన్. ౧౧౭

ఉ. వలులును వీచికావళులు వారిరుహంబులు వక్త్రపంక్తులున్
చెలువగు నాభులున్ గుచములుఁ జేతులు రక్తసరోరుహంబులున్
జలపల్లవంబులున్ మధుపజాలము నీడ్వడఁ గేలి సల్పి మిం
చులు గొనుచాడ్పులన్ సతులు నూతురు విశ్వనృపాలమన్మథున్. ౧౧౮

మద్యపానవర్ణనము

క. సంబోధకరము మదనా-లంబనము నశేషరసవిలసితము నంత
ర్బింబితవదనము నగు కా-దంబరి నాపానమునకుఁ దగు నొడఁగూర్పన్. ౧౧౯

మ. ఆలినాదంబులు దాసమానములుగా నాలప్తి గావించుఁ దో
య్యాలి ఘోరా ద్రాక్కైతె పాడు ఖర్వవిభు నేలాదిప్రబంధంబులన్;
చెలిమిం దైకొని యొత్తు పాంగముగ నర్తించుం; గళాసించు ను
గ్మలి యా ద్రాక్కైతె ప్రాలు సోలములలోఁ గాదంబరీగోష్ఠిచేన్. ౧౨౦

సురతవర్ణనము

తే. తనరు నెనుబదినాల్గుబంధములయందు
నమరుఁ బ్రచ్ఛన్నమును బ్రకటము ననంగ
సురతములు రెండు; వానికి స్ఫురణసొంపు
వలయు వర్ణింప నిఖిలకావ్యములయందు. ౧౨౧

సీ. పొలయల్కఁ దలఁపులఁ బులకించుఁ, బులకించి బింకంపుఁగౌఁగిళ్ల బిగి భజించు
మరుచిన్నె లున్నెడఁ బరికించుఁ, బరికించి చొక్కుఁ, జెమర్చినయుక్కు లరయుఁ,
దొలిప్రొక్కు చెలిచెవిఁ జిలికించుఁ, జిలికించి మురిపెంపుసిగ్గున మారిఁబోవుఁ,
బంజరంబునచిల్కఁ బలికించుఁ, బలికించి నొడువు లాలము లైననోరు నొక్కు,

తే. సొబగుటడుగులలత్తుక చూచుఁ, జూచి
యరిగి శయనీయ మారయ నప్పళించు,
వెలఁది యొక్కర్తు చాళుక్యవిభునిచేత
భావజాతుని గెల్చినభావ మొప్ప. ౧౨౨

విప్రలంభ వర్ణనము

క. అన్యపుకన్నెలచేఁ గడు-నెచ్చుటలును మాన మెడలి కొడవిల్తునిచే
నొచ్చుటలును బ్రియుఁ డబ్బని-ముచ్చటలును విప్రలంభమునఁ జెప్పఁదగున్.

ఉ. ఎల్లిద మయ్యెఁ దాల్మి, తగ నెల్ల వివేకము వింత యయ్యె, మి
న్నెల్లను జంద్రుఁ డయ్యె, మన మెల్ల మనోభవుతూపు లయ్యె, మే
నెల్లను సన్న మయ్యెఁ, జెలు లెల్ల విరోధను లైరి, విశ్వభూ
వల్లభుతోడియల్కగరువంపుఁజలంబునఁ బువ్వఁబోఁడికిన్. ౧౨౪

ప్రయాణవర్ణనము

క. గజ రథ హయ సూచిత మగు-విజయమ్మున నుబ్బి నడచువిశ్రుతవివిధ
ధ్వజిని వినుతించు టెప్పుడు-భజనీయము సుకవి సత్ప్రబంధములందున్. ౧౨౫

మ. కర ముద్యత్కరవాలభైరవపతాకాఖేలనం బై పరి
స్ఫురదుగ్రాయుధదీప్తిపూరితనభోభూభాగ మై సంచర

తురగోద్ధూతరజోతిధూసరహరిత్కూలంబు లై యుద్ధతిం
బరిభాసిల్లెఁ జళుక్యనాథుని చమూభద్రప్రయాణంబిలన్. ౧౨౫

వివాహవర్ణనము

క. ప్రచురస్వయంవరోచిత-రచనలుఁ గన్యావరాభిరమ్యక్రియలున్
విచితశుభాత్మకవిధులును-రుచిరవివాహంబులందు రూపింపఁ దగున్. ౧౨౬

ఉ. సంతతమంగళధ్వనులు చామరమౌక్తికపుండరీకముల్
వింతవిభూతి గాఁ గురుకవిస్తుతివేళ వరించెఁ బొంత సా
మంతుల నుజ్జగించి కడు మచ్చికనెచ్చెలు లైన నీతి వి
క్రాంతులు చూపఁ గోరి జయకన్యక వచ్చి చళుక్యవల్లభున్. ౧౨౭

పుత్త్రోదయవర్ణనము

క. మిత్రానందోదయము న-మిత్రత్రసనంబు శుభనిమిత్తంబును స
త్పాత్రకృతవితరణంబును-బుత్త్రోదయమందుఁ దద్ద పొగడఁగవలయున్. ౧౨౮

ఉ. చిత్రము పోర విశ్వవిభుచే నసిపుత్త్రికఁ గన్నపుత్త్రు లు
ద్యత్త్రిదశాకృతిం బడసి యౌవనసంపదఁ జెంది మంగళా
మత్రము లై వెలుంగునెడ మంజులయుక్తిఁ దనర్చు దివ్యవా
దిత్రరవంబు నింపొదవుఁదెమ్మెరలున్ సురపుష్పవృష్టియున్. ౧౩౦

మంత్రవర్ణనము.

క. అగవాత్మము నస్తంభము-ననుగూఢాభ్యంతరముల హర్మ్యాగ్రమహా
నగశృంగంబుల మంత్రము-దగు నొనరింపంగ ననుచుఁ దను వర్ణింపన్. ౧౩౧

మ. అలుకం బోరికి నెమ్మిమైఁ దరలుచోఁ బ్రారంభణోపాయమున్
బలసంపత్తియు దేశకాలగతులున్ భంగప్రతీకారమున్
ఫలసంసిద్ధియు నిర్ణయించు టనునీపంచాంగమంత్రక్రమం
బులు తర్కించుచళుక్యనాథు వెర వొప్పున్ బూజ్యరాజ్యక్రియన్. ౧౩౨

దూత్యవర్ణనము

క. ప్రతిభయుఁ బరమంత్రవిభే-దితయునుఁ బతిరక్తియును తితిక్షయు నిర్వ్యా
ర్థతయును నవ్యసునీతియుఁ-జతురతయును దూత్యమునను జను నుతియింపన్.

శా. ఉత్తేజం బగువిశ్వభూవిభుని దూతోదారసమ్యక్సుహృ
త్పత్తిన్ విశ్రుత మైనసంధి గనుభూపశ్రేణియున్ దుర్మదా
యత్తస్వాంతత నిగ్రహించు నరనాథౌఘంబె వర్తించు న
త్యుత్తుంగాచలచిత్రకూటములయందుం జెంది యత్రాంతమున్. ౧౩౪

సమరవర్ణనము

క. పటురథకరిహరిభటసం-ఘటితవ్యూహాదికములు ఘనఫలకాని
స్ఫుటరుచులు విజయకారణ-పటహాడంబరముఁ బొగడఁబడుఁ బోరాటన్. ౧౩౫

మ. అమరాహీనరథంబు వీరసుభటాహంపూర్వికానాదముల్
విమలాస్త్రప్రతిఘాతనధ్వనులు నున్నిద్రంబులై పర్వ న
గ్రిమవిక్రాంతికి మెచ్చి నారదుఁడు నర్తింపన్ మహాయోధనం
బమరుం జూడఁ జళుక్యవల్లభునిశూరాటోపముం జూపుచున్. ౧౩౬

దోర్వీర్య-వర్ణనము

క. అరులఁ జనఁ దోలి యార్తుల-నరుదారం గాచి హరులయడియాలములన్
బిరుదంబులఁ గైకొను న-న్నరపతివిజయంబు కీర్తనము సేయఁ దగున్. ౧౩౭

ఉ. ఆచతురాశ్వసంఘము రణాంగణసంభవ, మా సువర్ణపే
టీచయ మాజి శత్రువులు డించి తొలంగిన వస్తుసంభృతం,
బీచతురంతయానముల యింతులు రాజతనూజ, లంచు మెం
డై చని విశ్వనాథువిజయంబు నుతింతురు పౌరకామినుల్. ౧౩౮

మ. ఇటు లష్టాదశవర్ణనాకలిత మై యేపారు కావ్యంబు నం
తటఁ బాటించి తదర్థసంఘటనముం దర్శించి భావోదయ
స్ఫుటభేదంబు లెఱింగి తద్రసగతుల్ శోధించి యచ్చంపు మె
చ్చుటకుం దావల మై చళుక్యపతి సంశోభిల్లు నెల్లప్పుడున్. ౧౩౯

ఉ. రాజనరేంద్రవంశజుఁడు రాజపటీరసుధాసుధాకర
భ్రాజితకీర్తి రామరఘురామపరాక్రమసంప్రవర్తి యం
భోజహితప్రతాపుఁడు రిపుక్షితిభృత్కులిశంబు సత్కళా
భోజుఁడు దానధూత సురభూజుఁడు భూజనపోషణుం డిలన్. ౧౪౦

క. సుందరుఁ డభినవవిభవ పు-రందరుఁ డంధ్రేశ్వరాభిరాముఁడు రామా
కందర్పుఁ డమందయశ-శ్చందనపరిలిప్తదిగ్గజవ్రజుఁ డెపుడున్. ౧౪౧

మాలిని

అనఘసుకృతధుర్యుం డార్యసంస్తుత్యశౌర్యుం
డనలసదృశతేజుం డగ్ర్యచాతుర్యభోజుం
డనిశరిపుశరణ్యుం డంధ్రభూపాగ్రగణ్యుం
డనుగతశివతంత్రుం డాప్తమంత్రుండు బుద్ధిన్.

గద్యము.

ఇది శ్రీమత్కుమారముని చరణారవిందవందన గోవిందామాత్యనందన విబుధబుధవిధేయ
విన్నకోట పెద్దయనామధేయ విరచితం బైన కావ్యాలంకారచూడామణి
యనునలంకారశాస్త్రంబునందు నాయకనాయికావివిధవిశేషలక్షణ
ప్రబంధలక్షణోదాహరణసముద్దేశం బన్నది
తృతీయోల్లాసము.

చతుర్థోల్లాసము

క. శ్రీవిశ్వేశ్వరకరుణా-శ్రీవిలసిత నిష్కళంక చిత్తుఁడు కీర్తి
శ్రీ విశద చక్రవాళుఁడు-శ్రీవిశ్వేశ్వర నరేంద్రశేఖరుఁ డొప్పన్. ౧

క. ఇత్తెఱఁగున నష్టాదశ-వృత్తం బగు కావ్య మొప్ప విరచింపఁ దగున్
మొత్త మగు నఖిలబలసం-పత్తియుఁ గలవేళ సుకవి ప్రతిభ దలిర్పన్. ౨

క. కృతిముఖమున దేవ నమ-స్కృతి యొండె నభీష్టవస్తుకీర్తన మొండెన్
వితతాశీఃపద మొండెను-బ్రతిపాదింపంగవలయు ధీరాపేక్షన్. ౩

మ. కవిసంసిద్ధపదంబు భావరసవిఖ్యాతంబు లోకోచిత
వ్యవహారంబు నుదాత్తనాయకము శ్రవ్యంబుం జతుర్వర్గ సం
భవసద్మంబును నైనకావ్య మిల నాపద్మోద్భవస్థాయి యై
కవిసంస్ఫూర్తియు దాతృకీర్తియుఁ దగం గల్పించు నెల్లప్పుడున్. ౪

కావ్యభేదములు

తే. అట్టికావ్యంబు త్రివిధ మై యతిశయిల్లు
నవనిఁ బద్యమయంబు గద్యాత్మకంబు;
పద్యమయ మొప్పు ఛందోనిబద్ధ మగుచు
గద్యమయ మొప్పు వాక్యసంకలిత మగుచు. ౫

క. ఆపద్యగద్యకృతములు-రూపకములు నాటకములు రూఢము లగు నా
రూపము చంపూకావ్యత-బ్రాపించును, నాటకములు బహుళము లరయన్. ౬

తే. సర్గబంధంబు కావ్యంబు సంస్కృతమునఁ,
బ్రాకృతంబున నాశ్వాసభాసురంబు,
నాటకము లెల్ల నంకసనాథకములు,
గద్య ముచ్ఛ్వాస లంబకాంకంబ యండ్రు. ౭

క. ఇటువలెనె ముక్తకాది-స్ఫుటతరచాటుప్రబంధములలక్షణముల్
పటుమతి నెఱుఁగుట సుమహో-ఘటనంబుల కెల్లఁ గుదురు కవినృపతులకున్. ౮

ముక్తకాదులు

సీ. పరఁగు ముక్తక మేకపద్యంబు, పద్యద్వయంబు ద్వికము నాఁగ నలరు, మూఁడు
పద్యముల్ త్రికము నా భాసిల్లుఁ, బంచపద్యంబులు పంచరత్నంబు లరయ,

గళమాల పద్యాష్టకము, పద్యనవకంబు నవరత్నమాలిక, నలినమిత్ర
మాలిక పంద్రెండు మధురపద్యము, లింపు కళ షోడశశ్లోక కలిత మైన,
తే. సప్తవింశతి యైన నక్షత్రమాల,
తెలియ ముప్పది పద్యముల్ త్రింశదాఖ్య,
మరలఁ బంచాశదాహ్వయం బైరుపదులు,
శతక మన నొప్పు మఱి పద్యశతము గూడ. ౯
క. అష్టోత్తరశతపద్యము-లష్టోత్తరశతక మనఁగ నడరుఁ గవీంద్రుం
డిష్ట మగు సంఖ్యఁ జెప్పిన-నిష్టము గా వదియుఁ గర్తనుప్పిన చేయున్. ౧౦

ఉదాహరణ లక్షణము

క. ధరఁ జాటుకృతులలోనం-బరఁగు నుదాహరణ మనుప్రబంధము, తద్వి
స్తరలక్షణంబు బరువడిఁ-బరికింపఁగఁ దగు నశేషభాషాకవులున్. ౧౧
క. చతురశ్ర త్ర్యశ్ర మిశ్రాది వి-తతయతి తాళములు గలుగుదళముల నెల్లన్
కృతగుచ్ఛానుప్రాసం-బతులితగతి నిలుపఁ దగు నుదాహరణలకున్. ౧౨
క. సురభాషాదిప్రాకృత-పరిభాషల నైన నితరభాషల నైనన్
విరచించుట యుక్త ముదా-హరణ మిలాసురముఖ్యాదు లగుపుణ్యులకున్. ౧౩

విభక్తులకు మాఱుపేరులు

సీ. ప్రథమావిభక్తి చొప్పడు వాణి నాఁగ, రెండవయది ఝుట నాఁగ నతిశయిల్లుఁ,
గీర్తి మూఁడవవిభక్తికిఁ బేరు, నాలవయది దేవలాభిని యంద్రు కృతులఁ,
బంచమి పాణి నాఁ బరఁగు, షష్ఠవిభక్తి పాటిల్లు సుకవులు మోటి నాఁగ,
సప్తమి ఘోటికాసంజ్ఞిత, సంబుద్ధి సరసావళీనామ; జగతి వీని

విభక్తుల దేవతలు

తే. కయినవేల్పులు వీరావళియును గీర్తి
మతి సుభగయును మఱి భోగమాలినియును
మహిఁ గళావతియును గాంతిమతియుఁ గమల
యును జయవతియు నాఁగను నొప్పు నెపుడు. ౧౪
క. ఈవిదితాష్టవిభక్త్యధి-దేవత లాత్మీయనామధేయసమముగా
భావింపఁ దగినశుభములఁ-గావింతురు కర్తృనాయకద్వయమునకున్. ౧౫
క. మును శుభగణవర్ణతఁ బ-ర్వినమాలిని యొండెఁ జండవృత్తము యొండెం
దనరింపవలయుఁ బ్రథమకు-ఘనకలికాష్టకతదర్థకలికాయుక్తిన్. ౧౬
క. ఇం బడరఁగఁ బ్రథమాదుల-సంబుద్ధ్యంతములకైన సరళవిభక్త్యా
లంబనపద్యంబుల బిరు-దంబులు గలవారుకములు దగ నిడవలయున్. ౧౭
తే. కళిక యేతాళమునఁ బరిఘటిత యయ్యు
నుత్కళికయును దానన్న యనుపవలయు,

సంఖ్య చాతుర్థీలోత్కళికాఖ్య చూడఁ
బడి చతుర్థియుఁ బోలెఁ జాపట్టకలయు. ౧౮

క. ఓజఃపదబహుళము వి-భ్రాజితపటుగాఢరీతిబంధురము ని
చ్చాజాతరసవిభావ వి-రాజితమును గా నుదాహరణ దగుఁ జెప్పన్. ౧౯

క. నాయక విభవమునకుఁ గవి-నాయక చతురతకు భాజనం బగుపద్యం
బాయితము సేసి యిడఁ దగు-నాయతిగాఁ దుదలయం దుదాహరణలకున్. ౨౦

సద్దళి

క. సంబుద్ధి విడిచి మును గల-సంబంధం బెడల కుండ సప్తవిభక్త్యా
డంబర మడరించిన నొడి-కం బగు సద్దళి యనంగఁ గవులకుఁ జెప్పన్. ౨౧

షద్దళి విద్దళి

తే. షరివిభక్తుల సంబుద్ధిసహిత గాఁగఁ
జెప్ప నొప్పారుఁ బద్దళి సిద్ధ మగుచు,
ముక్తసంబుద్ధి విమలవిభక్తికలిత
మైనకృతిపేరు విద్దళి యండ్రు బుధులు. ౨౨

కల్యాణి ఉత్కల్లకము

క. కేవలకలికాసంగతిఁ-గావించినకృతికిఁ బేరు కల్యాణి యగున్
వావిరి నుత్కల్లక మది-యావల నుత్కళికతోన యడికిన యేనిన్. ౨౩

తే. గ్రంథబాహుళ్య భీతత్వకథన మిదియు,
ధర నుదాహరణాది భేదములు పెక్కు,
తెలియఁ దొండెడ, మతికొన్ని తేటపఱుతుఁ
బటుపదార్థాప్తిఁ జాటుప్రబంధములను. ౨౪

బిరుదములు

క. బిరు శబ్దంబు విరోధో-త్కరము మహారాష్ట్రభాషఁ దత్ప్రదవిధులన్
బిరుదము లనఁ జను వానిన-ధర బిరుదావళి యొనర్పఁ దగు నండ్రు బుధుల్. ౨౫

చ. అతులకులక్రమాగతము లై భుజవిక్రమ సంభవంబు లై
ప్రతిపదసార్థకంబు లయి పార్థివకర్ణకఠోరకంబు లై
వితరణశబ్దపూర్వపృథివీశ చిహ్నము లై తనర్చు న
ద్భుతబిరుదాళిచేత బిరుదార్థము చెప్పట యొప్పు నెప్పుడున్. ౨౬

క. వినయ భుజవిక్రమక్రమ-ఘనవితరణ రణవిహార కరు ణాది కళా
జనన స్థలు లగుగుణములఁ-బెను పొందఁగఁ జెప్పవలయు బిరుదావళికిన్. ౨౭

క. సముచిత తాళదళమ్ములు-సమధిక పటుగాఢరీతి సుందర్యములున్
సుమనోభామం బొలుపుగ-నమరింపుడు కవులు ప్రాకృతాదుల నైనన్. ౨౮

తే. పద్యదళ వాక్య తద్దళ పరిసమాప్తి
గదుగుపట్లను నెడ నెడఁ గలుగవలయు
ధీర గంభీర జయ దేవదేవ యనెడు
లలితసంబుద్ధివచనంబు లోలయవలయు. ౨౯

క. ఉచితవిభక్తికమును గుణ-రుచిరాలంకార రస నిరూఢము నాశీ
ర్వచనంబును నగుపద్యము-రచియింపఁగ వలయు మొదల రంజన మొప్పన్. ౩౦

గుచ్ఛములు

క. మెండగు దళములు నాలుగ-యొండెదు షట్కంబు యొండె నుండఁగఁ దుదనై
నుండును గద్యము నెనిమిది-యొండెం బదియాఱు నొండె నురుగుచ్ఛము లై. ౩౧

క. ఇడఁదగు నూతనయతిసం-గడి దళములు నాలుగైనఁ గడ నారైనన్
బెడఁగగు వర్ణావృత్తులు-వడలింపఁగవలయు నంద్రు విరుదావళికిన్. ౩౨

క. బంధురముగ నిట్లతుల-స్కంధచతుష్కంబుచేతఁ గవి విభుని యశో
గంధాధివాసితాశా-సింధురముగ దీవనల విశేషింపఁ దగున్. ౩౩

చక్రవాళము

క. పద్యం బొక్కటి మొదలను-గద్యాష్టక ముచితదీర్ఘగతిఁ గబ్బములన్
హృద్యదళాష్టక మిడిన స-ముద్యతి మగుఁ జక్రవాళ మూహింపంగన్. ౩౪

తే. వరుస నాదిమపద్యాంశవర్ణయుగళి
మంత్యవాక్యాదిమాక్షరయమళకముగ
నిడి చతుస్స్కంధములయందు నిట్లు చెప్ప
నచ్చముగఁ జక్రవాళత్వ మబ్బుఁ గృతికి. ౩౫

క. కవినామనాయకస్వ-స్తివచఃకవితాద్యపద్యశిఖరంబులఁ బ
ల్లవమైనవర్ణయుగళిం-బవిరళముగ నాద్యమునకు నాద్యక్షరముల్. ౩౬

గుచ్ఛతతి

క. తొలి తొలిపద్యమునఁ జతు-ర్దళమును నట పల్లవద్వితయ మంతమునన్
గలఘునపద్యము నాలుగ-దళముల నన్నింట గుచ్ఛతతి యన వలయున్. ౩౭

క. కలయఁగ సంబుద్ధ్యంతర-ముల నునుపఁగవలయు నందముగ జయ జీవో
జ్జ్వల దేవాదిపదంబులు-నలి నిడుచతురుత్తరంబు నలువమాఱైనన్. ౩౮

చతుర్భద్రము

క. ఇదియె చతుర్భద్రం బగు-గదమలధర్మార్థకామసహితస్తుతులం
బాదివికొని సర్వరీతుల-విదితం బగుచేని శాస్త్రవిదులకు నెక్కున్. ౩౯

రగడ

క. సరి యగు పదితేకులచే-బరువడి నుత్సాహవృత్తపదయుగళముచే
నిరవుగ వడిప్రాసంబుల-నరుదుగ రచియింప రగడ యగుఁ దగువృత్తిన్. ౪౦

మంజరి

క. శృంగారప్రాయముగా-రంగద్ద్విదళిన ప్రాసంగ రచియింపంగా
శృంగారమంజరీకృతి-సంగత యగు సకలరాగ సంభృతరీతిన్. ౪౧

దండకము

క. ఛందోభవలక్షణగణ-సందోహనిబద్ధ యగుచు శ్రవణానందా
మందానుప్రాసంబుల-నందం బగు దండకము మహాకవికృతులన్. ౪౨
క. ఇవి యెల్లను నానావిధ-కవికృతశాస్త్రములచేతఁ గల్పితములు, పె
క్కువిధంబులఁ జాటుకృతి-ప్రవరంబులు పరఁగు నెఱుఁగఁబడు నొండెడలన్.
సీ. అపూర్వలక్షణోదాహరణావలి యుల్లంబునకు నింపు నొసఁగదేని
బిరుదావళీముఖ్యపృథులప్రబంధౌఘములు దిగంతంబుల మ్రోయవేని
పటుచతుర్భద్రాదిభవ్యచాటూక్తులు నృపతులవీనులు నిండవేని
మధురార్థదండక మంజరీమంజులత బుధుల నింపుల మూరిఁ బుచ్చదేనిఁ
తే. గరలి చని ముక్తకాదులు కీర్తిలతలఁ
జక్రవాళాద్రిమీఁదికిఁ జాఁపవేనిఁ
గడఁగి మెచ్చునె యొకపాటిగంతచాటు
చాటుకృతులకు విశ్వేశచక్రవర్తి. ౪౪

ప్రాధాన్యములు

క. అరయ వస్తురసాలం-కారప్రాధాన్యవృత్తిఁ గబ్బంబులు పెం
పారుఁ ద్రివిధార్థఘటనల-ధీరులు పరికించి వానిఁ దెలియఁగవలయున్. ౪౫

వస్తుప్రధాన్యములు

క. వేడుక విశ్వేశుఁడు శివ-చూడామణిసలమునందు సుస్థిరుఁడ టన్
జూడఁ గనకాద్రికవకుం-గూడక యావ్వెండికొండ కొండిక యయ్యెన్. ౪౬

రసప్రాధాన్యము

క. వలిచన్నులు నగుమొగములు-దళిగన్నులు మేనిజిగలు తియ్యనిపలుకుల్
సలిలఘనదుములు మరుతూ-పులఁ బ్రోచుఁ జళుక్యవిభునిపాలఁతుల కెపుడున్. ౪౭

అలంకారప్రాధాన్యము

క. లగ విశ్వేశ్వరుచే సిరి-నెగడిన సత్కవులు దాననిపుణతఁ గర్ణున్
నగుదురు, కల్పమహీజముఁ-దెగడుదు, రదలింతు రమరధేనువు నెనన్. ౪౮

స్ఫురణములు

తే. తనర శబ్దస్ఫురణము నర్థస్ఫురణము
నుభయవిస్ఫురణము నన నుల్లసిల్లు;
నిత్తెఱంగులు మూఁడును నెఱుఁగవలయుఁ
జారుశబ్దార్థగారవశక్తివలన. ౪౯

శబ్దస్ఫురణము

క. కంఠీరవకరీన భటా-కుంఠితకంఠార వావకుంఠితరణ సో
ల్లుంఠనములు సురవనితో-త్కంఠం గావించు విశ్వధరణిపుసేనల్. ౫౦

అర్థస్ఫురణము

చ. తనరెడుఖడ్గధార మును ద్రావినవారి విరోధిభీరులో
చనముల నుప్పతిల్లి కడుఁ జక్రనివాహిను లయ్యె; నైనన
య్యనువునఁ గ్రొత్తపెండ్లికొడుకై మరి నుబ్బుచునుండు సాగరుం
డనిఁ గరవాలభైరవు మహత్త్వము చిత్రము కాదె యప్పుడున్. ౫౧

ఉభయస్ఫురణము

స్రగ్ధర

లాటీఘూర్జరీవరాటీలలితకుచతటీలగ్న పాటీరదర్పం
శాటించుం, జంద్రకాంతోపలములఁ గరఁచున్, బర్వి చక్రాద్రియుం దా
ఘాటోద్యత్తైరవాసక్తములుగ నదులం గట్టు గంధాను బంధిన్
జాటు శ్రీతోడ విశ్వేశ్వరుని సితయశశ్చంద్రికాసార మోలిన్. ౫౨

శయ్య

క. మృదుతరమై యొండొంటికిఁ-బదమైత్త్రి గలిగి నొడువుపలుకులలోనన్
కొదలెడు నర్థం జెచ్చట-నదలించి శయించు శయ్య యనఁగా నదియో. ౫౩
చ. ఎదుర చళుక్య విశ్వవిభు చారుగుణంబు లరాతిరాజిరా
జితనయ హేతుభూతము, లశేషవిశేష విహార విక్రమో
చితరతు, లార్యచర్యలకు జీవిత, మంచితసంచితాగమా
శ్రితమతి భారతీవదనదర్పణ, ముత్తమదర్పసంపదన్. ౫౪

పాకము

క. పాక మనంగా నర్థని-రాకులగంభీరయుక్తి, యది యిరుదెఱఁగై
లోకమునఁ బేర్చు ద్రాక్షా-పాకంబును నారికేళపాకము ననఁగన్. ౫౫

ద్రాక్షాపాకము

క. బహిరంతః స్ఫురితార్థో-పహితరసప్రసర మగుచుఁ బద్యము సుఖసం
గ్రహపద మెచ్చట నదియో-మహి ద్రాక్షాపాక మనఁగ మధురం బెప్పుడున్. ౫౬

శా. లీలా మన్మథ మంథరంబులఁ గటాక్షాలోకిత భ్రూలతా
హేలశ్రీలఁ గపోల ఫాల రుచి తాటంకానురాగంబులన్
సాలస్యంబులు నైనకౌతుకపరీతాలోకజాలంబులన్
బాలారత్నము లెల్లఁ దెల్పె ముద మొప్పన్ విశ్వభూపాలుపై. ౫౭

నారికేళపాకము

క. అంతర్గూఢార్థసర-స్వంతం బగువాక్యగౌరవంబు మనీషా
వంతులకు నెక్కుఁ గవితా-భ్యంతరముల నారికేళపాక మనంగన్. ౫౮

శా. హృజ్జాయుండు వటుండు వోలె నట విశ్వేశక్షమాభర్తకున్
లజ్జాకాండపటంబుచాటున వధూ లావణ్య లాస్యంబులన్
సజ్జాతంబులఁ జేసి చూపెడు లసత్సారాంగహారాళిచేఁ
బజ్జం గొందఱు కామినీమణులు కుప్యద్దర్పలై చూడఁగన్. ౫౯

అర్థవృత్తులు

ఆ. ముఖ్య లక్ష్య గౌణములును వ్యంగ్యంబు నా
నర్థవర్తనంబు లయ్యె నాల్గు
వానివలనఁ గలుగు వాచ్యభేదంబుల
నరసి తెలియవలయు నంద్రు బుధులు. ౬౦

ముఖ్యార్థము

క. సువ్యక్తము సకళంబును-నవ్యాజము నైన యర్థ మగు ముఖ్య మనన్,
శ్రవ్యముగ నదియు జాతి-ద్రవ్య గుణ క్రియలచేతఁ దగు నాల్గనఁగన్. ౬౧

లక్ష్యార్థము

ఆ. ఊహనీయ లక్షణోపేత మగునర్థ
మరయ లక్ష్య మనఁగ నతిశయిల్లు,
గంగయం దనంగ గంగాతటంబునఁ
గలిమిఁ జెప్పఁజాలు కారణమున. ౬౨

గౌణార్థము

క. గుణ సాదృశ్యంబున ను-ల్బణ మగునర్థంబు గౌణఫణితము, గడు భీ
షణహరి యానృపుఁ డనఁ ద-ద్గుణ మగువిక్రమము తెలియఁ దోఁచుట చేతన్. ౬౩

వ్యంగ్యార్థము

ఆ. ముఖ్యలక్ష్యగౌణముల యర్థములఁ ద్రోచి
యితర మర్థ మెచట నింపు నొసఁగు
వ్యంగ్య మంద్రు, కైరవంబులు విరిసె నాఁ
గమలవైరిపొలుపు గానఁబడుట. ౬౪

ధ్వని

క. పాకాదికృతవ్యంగ్య-వ్యాకీర్ణం బైన కావ్య మది యుత్తమ మై
చేకొనఁబడు మధురార్థ-ప్రాకమ్ము ధ్వని యనెడునెపముచేఁ జెలువొందున్. ౬౫

ఉ. ప్రీతిఁ జళుక్యవల్లభుఁడు పృథ్వి వహించి గుణాఢ్యుఁ డైనచో
జాతమదాష్టదంతులు వశావశతన్ జరియించె, శూలికిం
జేతుల భూషణస్ఫురణఁ జేకొనె, వార్ధులు గోత్రభూధర
వ్రాతము నిల్వ నయ్యెఁ, గడు బ్రాన్పడె నిర్జరపాదపంబులున్. ౬౬

శక్తిగ్రాహకములు

సీ. ఐహితసంయోగంబు విప్రయోగంబును సామర్థ్యమును సాహచర్యకంబు
నర్థవిరోధ లింగౌచిత్య చేష్టలు పరశబ్ద సన్నిధి ప్రకరణములు
దేశ కాల క్రమాదికములు శబ్దార్థ కలితానవచ్ఛేదకల్పనములు
స్మృతి హేతుకములు విశేష వాక్యస్వర వ్యక్తులు నాఁగఁ బర్యాయగతుల
తే. వలరు నన్నింట నర్థంబు నవగమింపఁ
దగు ననేకార్థయుతము లై తనరుశబ్ద
సంతతుల కర్థసంధానచతురు లెల్ల;
నింకఁ బద్వృత్తు లెఱిఁగింతు నెఱుఁగవలయు. ౬౭

కావ్యవృత్తులు

క. ధీరస్తుత కైశికియును-నారభటియు సాత్త్వతియును నట భారతియున్
జారుతరవృత్తు లివి శృం-గారాదిరసంబులందుఁ గరణీయంబుల్. ౬౮

కైశికి

తే. సకల సుకుమార మనురార్థ సరళ రచిత
కైశికీవృత్తి; శృంగార కరుణ రసము
లధికసుకుమారములు, వాని నగు నొనర్పఁ
గైశికీవృత్తిచేతన కవుల కెల్ల. ౬౯

మ. దళదిందీవరసుందరంబులును నంతఃకౌతుకాంతారసం
వలితస్నేహములున్ బ్రసన్నములు నై వర్తిల్లు నాలోకనం
బు లుపేంద్రాత్మజు నిందువంశజుఁ గళాపూర్ణాత్మకుం జూచుచోఁ
బాలిచెం బాత్రికి సానురాగరససంపూర్ణంబు లై యత్తఱిన్. ౭౦

ఆరభటి

క. ఆరభటీవృత్తి యనఁగ-నాయాభ్యుద్ధతార్థ, యత్యద్భుతము
ల్గా రౌద్రము బీభత్సము,-నారభటీవృత్తిఁ జెప్ప నగు నీరెండున్. ౭౧

మ. అతికుప్యత్పరగండభైరవ మహోద్యత్ఖడ్గ ముగ్రాకృతిన్
బ్రతిపక్షప్రకరంబు నొంచు నలఁచున్ భంగించు ఖండించు ను
ద్ధతి నుగ్గించు వధించు ద్రచ్చు యమకోదండ ప్రచండక్రియా
గతి రూపించు నటత్కబంధమయ సంగ్రామంబు భీమంబు గాన్. ౭౨

భా ర తి

తే. భారతీవృత్తి కైనకల్పనము చూడ
నర్థ మించుక సుకుమార మై తనర్చు;
నల్పమృదువులు హాస్య శాంతాద్భుతములు
భారతీవృత్తిచేఁ జెప్పఁబడు నవియును. ౭౩

మ. అతికందర్పము రూప, ముజ్ఝితసుపర్వానోకహం బీగి, నిం
దితచంద్రద్యుతి కీర్తి, గర్హితసురాద్రిస్ఫూర్తి ధైర్యంబు, కుం
ఠితకంఠీరవ ముగ్రవిక్రమము, వర్ణింపం జళుక్యావనీ
పతి; కీయద్భుతవృత్తి మేన్నృపులకున్ బాటిల్లునే యెచ్చటన్? ౭౪

సా త్త్వ తి

తే. సాత్త్వతీవృత్తి నాఁగ నీషత్ప్రగల్భ
సార్థరూపిణి; వీర భయానకములు
నీషదుక్తిప్రగల్భసమీహితములు;
సాత్త్వతీవృత్తిచే వీని జరుపవలయు. ౭౫

మ. అతిదృప్యత్కరవాలభైరవపతాకాభీలకోలధ్వజా
కృతులం గాంచినవీరు లుబ్బుదు రొగిన్ గీర్వాణలోకార్థులై,
సతతత్రస్తులు దూలిపోదురు మహాశైలాగ్రకూటార్థులై,
గతవిద్వేషులు విశ్వనాథ వినుతు ల్గావింతు రాత్మార్థులై. ౭౬

కా వ్య రీ తు లు

తే. అఖిల కావ్యంబులకు రీతు లాత్మ యండ్రు;
ప్రాణదశకంబు వానికిఁ బ్రాణ మరయ;
ధర నలంకారమతవిశేషముల నవియుఁ
బెక్కు, లౌక కొన్ని తగఁ గానిపింతుఁ దెలియ. ౭౭

క. ఈడిత లగు వైదర్భీ-గౌడీ పాంచాల లాటికా రీతులు కా
వ్యాడంబరకరుణార్ద్ర-క్రీడలఁ జరురావ్యాయములఁ గృతకృత్యులచేన్. ౭౮

గు ణ ము లు

క. క్రమమున నౌదార్యశ్లేషములును సుకుమారతా ప్రసాద మధురతా
సమతార్థవ్యక్త్యోజ-స్సమాధి కాంతులును దగు దశప్రాణము లై. ౭౯

ఉదారత

క. వినుతసుశబ్దార్థంబులఁ - దనరు గుణోత్కర్షణం బుదారత్వ మనన్
జను; నది పూరణబహుళిత - ననఘశ్లాఘోదయమున నగుఁ గల్పింపన్. ౨౦

శ్లేషము

క. అశిథిలపదబంధం బై - విశదాల్పప్రాణవర్ణవిస్పష్టం బై
కుశలగతి నొప్పు శ్లేషము - విశేషకావ్యముల కెల్ల విభవప్రద మై. ౨౧

సుకుమారత

క. శ్రుతిసుఖకరవర్ణంబుల - నతికోమల మైనరచన మలవడు సుకుమా
రత నాఁగఁ, గ్లిష్టశాస్త్ర - స్మృతివాదపటిష్ఠనుతులఁ జెకొను నదియున్. ౨౨
క. లలిఁ బదములతో నర్థము - సలలిత మగు నెచట నది ప్రసాదము కృతులన్
వలిపపుఁబయ్యెదలోనన్ - వెలఁదికొండువలుదచన్నుదోయిని బోలెన్. ౨౩

మాధుర్యము

క. పటుబంధంబులు మృదుల - స్ఫుటవిన్యస్తాక్షరములుఁ బూరితరస సం
ఘటిత పదార్థంబులు నె-చ్చట నగు మాధుర్య మనఁగఁ జను నది కృతులన్. ౨౪

సమత

క. దొరఁకొన్నకొలఁది విడువక - చరణపదార్థములనడక సరి సాగెడు వి
స్ఫురణ యది సమత యనఁ జను; - నరయం గుకవులకు నంద దది పరికింపన్.

అర్థవ్యక్తి

క. తనరఁ గ్రియాకారక యో-జన మవ్యస్తసరణిఁ జనకుండ యథా
జనితాన్వయముగఁ జెప్పినఁ - గనదర్థవ్యక్తి నాఁగఁ గవితల నొప్పున్. ౨౬

ఓజస్సు

క. ఓజోగుణ మనఁగా వి-భ్రాజిత మగుఁ బటుసమాసబాహుళ్యము రా
రాజదనుప్రాసాక్షర-భాజన మై యొప్పు శబ్దభాసురఫణితిన్. ౨౭

సమాధి

క. స్థావరజంగమధర్మవి-భావితచరితములు వీడుపడక రసార్థ
ప్రావిర్భావము లగుటయ-భావింప సమాధి యనఁగఁ బరఁగం గృతులన్. ౨౮

కాంతి

క. లోకవ్యతిరిక్తార్థ-శ్రీకలితయు నూతనప్రసిద్ధవిరచనా
పాక కమనీయయునునగు-వాక్కబ్బుసొబగు కాంతి యనఁ జనుఁ గృతులన్. ౨౯

రీతుల లక్షణోదాహరణములు

వైదర్భి

ఆ. ప్రాణదళక యుక్తి నల్ప ఘోషముల వ-ర్గద్వితీయబహుళత గలిగి ద్విత్రి
పదసమాస యైనఁ బరఁగు వైదర్భి స-మాసరహిత యైన మధుర యండ్రు. ౯౦

చ. భుజమున విశ్వభూవరుఁడు భూధరముం దగఁ దాల్చెఁ దాల్చినం
గజ భుజగేంద్రులుం గుధర కచ్ఛప ఘోణులుఁ గామితక్రియా
భజనమునం జరింతు రని ప్రస్తుతులం బ్రసరించుచున్న యా
ద్విజ యజనంబులం ద్రిదశతృప్తి సమాప్తి వహించు నద్దివిన్. ౯౧

గౌడి

క. ఘటితసమాసోద్భటపద-పటలయు నోజస్సుకాంతి భరితయు ఘోష
స్ఫుటవర్ణయు నిబిడాగ్ఘో-త్కటయును నా గౌడరీతి కల్పితకృతులన్. ౯౨

శా. శుభ్రాదభ్రపరిభ్రమత్పటుయశోజ్యోత్స్నౌఘసరిత్సారితా
తిభ్రష్టాధితమస్సమూహు లగుధాత్రీభర్తలం బోరిలో
విభ్రాజిల్లుచళుక్యవిశ్వవిభుదోర్విక్రాంతి పెం పొంది తా
నభ్రద్వీపవతీతరంగములలో నాడించుఁ గ్రీడాగతిన్. ౯౩

పాంచాలి

క. పంచషపదకసమస్తతఁ-జంచన్మాధుర్యకాంతిసంచరదోజ
స్సంచితసుకుమారతలను-మించగుఁ బాంచాలరీతి మృదులాకృతి నై. ౯౪

మ. చతురోదారచళుక్యనాథకరశిక్షాజాతరేఖాసుధా
లతలం గ్రాలెడుచారుసాయకనటీలాస్యాంగహారాదులన్
బ్రతిగా నిచ్చటఁ జూచి తత్పరిచితిన్ బ్రాపించు సూరారు ల
శ్రుతరంభాపరిస్పృత్యకృత్యముల నచ్చోఁ జూతు రచ్ఛంబుగన్. ౯౫

లాటి

తే. ఏతదుక్తత్రిరీతిసమేత యగుచు
నల్ప ఘోషాక్షరములచే నతిశయిల్లి
తనరు సంయుక్త వర్ణముల్ తఱుచు లేక
కలసెనేనియు లాటికావృత్తి యండ్రు. ౯౬

మ. అనిశంబుం గరవాలభైరవుని పాదారాధనం బొప్పఁ జే
సినవారుం ద్రిదశాంగనాదయితులై జీవింతు రిచ్చోటఁ జే
యనివారుం ద్రిదశాంగనాదయితులై జీవింతు రచ్చోట నం
చు నిరూపింతురు విశ్వనాథబిరుదస్తుత్యప్రభావం బిలన్. ౯౭

తే. తనరు శృంగార హాస్య శాంతములఁ గృపయుఁ
దనరు మాధుర్యగుణమునఁ దగును జెప్ప

నద్భుతము రౌద్ర వీర భయానకములు
నమరు బీభత్సరసము నోజమునఁ జెప్ప. ౯౮

క. సకలరసములుఁ బ్రసాద-ప్రకటితములు దక్కియున్న ప్రాణము లెల్లన్
సుకవుల కుచితనియోజ్యము-లకలంకత నెఱిఁగి యొనర నమరింప నగున్. ౯౯

క. ఇప్పగిది సులక్షణముల-నిప్పగు కమనీయకావ్యవితతులు గైకో
నెప్పుడు నీచిత్తమునన-చొప్పడు శీతాంశువంశచూడారత్నా! ౧౦౦

మ. మనుమోపేంద్రలతనూజ సూరిజనతామందారభూమీజ భూ
జనరక్షాచతురత్రివర్గ హృదయాసన్నోల్లసద్భర్గ దు
ర్జనశిక్షాచణయుక్తదండ రిపురాజన్యాబ్జవేదండ చి
జ్జనితాశేషకళాభిరామ సమరస్థాణుప్రకారక్రమా! ౧౦౧

క. నందకపాణి పరాక్రమ-నందిమహాకాళతుల్యనవశైవకళా
నందోదయపద జగదభి-నందితసత్కీర్తి శోభనస్థిరమూర్తీ! ౧౦౨

మాలిని

చతురగుణగరిష్ఠా సర్వవిద్యావరిష్ఠా
శ్రుతివిహితచరిత్రా శూరసైన్యాళిజైత్రా
ధృతవిధవజయంతా ధీరవన్యావసంతా
వితతధృతినగేంద్రా విశ్వభూపాలచంద్రా. ౧౦౩

గద్యము

ఇది శ్రీమదుమారమణ చరణారవింద వందన గోవిందామాత్యనందన వివిధబుధ విధేయ
విన్నకోట పెద్దయనామధేయ విరచితంబైన కావ్యాలంకారచూడామణి
యను నలంకారశాస్త్రంబునందు త్రివిధకావ్యచాటుప్రబంధలక్షణ
వృత్తి రీతి ప్రముఖ నానావిధ విశేష సముద్దేశంబన్నది
చతుర్థోల్లాసము.

పంచమోల్లాసము

అలంకారములు

క. శ్రీకాళీపతిపదనా-ళీకస్తుతిలోలచిత్త శీలావిజయ
శ్రీకర కులజలరాశిసు-ధాకర చాళుక్యవిశ్వధరణీనాథా! ౧

శా. కావ్యశ్రీల నలంకరించుట నలంకారంబులై చాల శ్రో
త్రవ్యార్థంబుల నొప్పి పూర్వకృతసందర్భంబులం దెక్కు లు
ద్భావ్యప్రోక్తుల నాఱు ముప్పదియునై భాసిల్లు వానిం గవి
స్తవ్యాఖ్యస్థితి పదస్వరూపములుగా సాగింతు శాస్త్రక్రియన్. ౨

వ. అది యెయ్యది యనఁగా—స్వభావాఖ్యానంబును, నుపమయు, రూపకంబును,
దీపకంబును, నావృత్తియు, నాక్షేపంబును, నర్థాంతరన్యాసంబును, వ్యతిరే
కంబును, విభావనయు, సమాసోక్తియు, నతిశయోక్తియు, నుత్ప్రేక్షయు, హే
తువును, నుదారంబును, సూక్ష్మంబును, లవంబును, క్రమంబును, ప్రేయస్కం
బును, రసవంతంబును, నూర్జస్వియు, పర్యాయోక్తియు, సమాహితంబును,
నుదాత్తంబును, నపహ్నుతియు, శ్లిష్టంబును, విశేషోక్తియు, దుల్యయోగితయు,
విరోధంబును, నప్రస్తుతస్తుతియు, వ్యాజస్తుతియు, నిదర్శనంబును, సహో
క్తియు, పరివృత్తియు, నాశీర్వచనంబును, వక్రోక్తియు, భావికంబును, నన
నర్థాలంకారంబులు షట్త్రింశత్ప్రకారంబులై వర్తిల్లుఁ దత్స్వరూపోదాహర
ణంబుల పరిపాటిం జెప్పెద. నందు స్వభావాఖ్యానం బెట్టి దనిన. ౩

స్వభావాఖ్యానము

క. జాతి గుణ ద్రవ్య క్రియ-లేతెఱఁగున నుండు నట్ల యింపుగఁ జెప్పన్
బ్రీతి స్వభావాఖ్యానము-జాతి యనం బరఁగు నదియు శాస్త్రజ్ఞులచేన్. ౪

శా. నీలశ్రీలఁ దనర్చి నిగ్ధలమునై నిస్తంద్రసౌరభ్యమై
చాలం బేశలరూపమై చులుకనై శాతోగ్రధారాగ్రరే
ఖాలంకారితమై దృఢత్సరుసముద్యన్మేఖలాబద్ధమై
వాలొప్పుం గరవాలభైరవజయావాలక్రియాశీలమై. ౫

క. జాతి గుణ ద్రవ్య క్రియ-లాతతజీవితము లండ్రు రార్యులు శాస్త్ర
వ్రాతములకు సత్కవితా-జాతములకు; వీనిఁ బొసఁగఁ జనుఁబో నొడువన్. ౬

ఉపమ

క. గుణ ధర్మ కర్మముల ను-ల్బణ మయ్యెడువస్తువునకుఁ బరువడిఁ దుల్య
ప్రణయనముఁ జేయు నెయ్యది-గణుతింతురు దాని నుపమగా బహువిధులన్. ౭

శా. చాళుక్యక్షితిపాలుఁ డొప్పు ననిలో శక్రుండునుంబోలె, దం
భోళిక్రీడఁ దనర్చు ఖడ్గ, మసుహృద్భూపాలక శ్రేణులుం
గూలుం గొండలభంగి, నంబరనటత్కీలధ్వజంబుం బారిం
గ్రాలుం గాలవలాహకాకృతి, సురవ్రాతంబు గీర్తింపఁగన్. ౮

క. సతతప్రతిభోదయసం-గతి నుపమానోపమేయకల్పనములయం
దతిచతురకవులతలఁపులఁ బ్రతిపాద్యపములు పెక్కుభంగు లెలుంగన్. ౯

క. లింగంబుల వచనంబుల-భంగులు హీనాధికతలపాటియు వీడ్పా
టుం గదిరిన నుపమకు నిం-పుం గలుగం జేయు నండ్రు బుధు లుచితోక్తిన్.

తే. అరుగుచున్నాఁడు పేడివాఁ డతివపోలెఁ,
బలుకుచున్నది పురుషునిపగిది నింతి,
ప్రాణములు నాకు నీతఁ, డుపాధ్యాయజ్ఞ
మిన్నివిద్యలు నని నను నెసఁగు నుపమ. ౧౧

క. దేవా, నీ చందంబున-దేవేంద్రుం డొప్పు నచట దినకరుగతి ను
ర్వీవరుఁడు తేజమున సం భావితుఁడన నుపమ చెల్లుఁ బ్రౌఢప్రియమై. ౧౨

క. నిపుణులచెవి కెలబలు మను-నుపమలు నొక కొన్ని గలవ యొక్కెకచోటన్
క్షుపవోలె జముఁడు కృష్ణుఁడు-విపినంబునుబోలె వనధి విపులం బనఁగన్. ౧౩

ఆ. హంసివోలెఁ జంద్రుఁ డవదాతుఁడు, నభంబు
కొలఁకులట్లు సిడము, కుక్కవోలె
నించు బంటు పతికి, నినుఁబోలె ఖద్యోత,
మనెడు నుపమ లపహాసనకరములు. ౧౪

సీ. సంకాశ నీకాశ సన్నిభ ప్రతిరూప తుల్య ప్రకాశాభ తులితములును
ప్రత్యనీక ప్రతిపక్ష సమాన ప్రతిద్వంద్వ నిభ సజాతీయములును
సదృశ సదృక్సమ సంవాది సప్రభ ప్రతిబింబజ కోపమా ప్రఖ్యములును
* సహలక్షణ ప్రతిచ్ఛంద విరోధి సదృక్ష సవర్గ సపక్షములును
ఆ. నుపమితానువాది యుత సరూప ప్రతి
నిధులు ననఁగఁ బెక్కువిధములైన
శబ్దములును నట్టి సత్కృతిరూపదములుఁ
బొలుచుచోటఁ జెప్పఁ బొసఁగు నండ్రు. ౧౫

క. దొరయు గడ జోడు పోలిక-సరి సంగడి యుద్ది యీడు సాటి పగిది నాఁ
గరణి యనఁ జాడ్పు చందం-బోరసు పరుసు నాఁగ నుపమ కొప్పుం జెప్పన్.

రూపకము

క. ఉపమానంబునకును న-య్యుపమేయంబునకు రూపయోజన మేకో
ల్లపిత మయి వెలుఁగు నెచ్చటఁ-బ్రపంచితము రూపకంబు బహువిధలీలన్. ౧౭

---

* తద్వదేకార్థ సాంతత్య సాధర్మ్యాను రూపకాభేదనిరూపణములు—పా.

ఉ. చారుచళుక్యవిశ్వనృపచంద్రుని నిర్మలకీర్తిచంద్రికా
సారముచే సుహృత్కుముదసంచయముల్ విలసిల్లు గర్వదు
ర్వారవిరోధివారిరుహవారములుం ముకుళించు నుల్లస
త్స్ఫారిచకోరసంఘములు సొంపు వహించు ధరాతలంబునన్. ౧౮

వ. ఇది ప్రసిద్ధరూపకాలంకారం; బింక భ్రాంతిమదలంకారంబునుం గల; దది
యె ట్లనిన:— ౧౯

భ్రాంతిమంతము

క. కవిసమ్మతి నారోప్య-ప్రవణానుభవంబు భ్రాంతిపద మగుఁ దత్సం
భవ మయ్యెడుదానికిఁ దే-ర విరళముగ భ్రాంతిమంత మనఁగాఁ బరఁగున్. ౨౦

క. చంద్రాన్వయుఁ డగువిశ్వన-రేంద్రుని సత్కీర్తిదీప్తి లేపారుటయున్
సాంద్రతరంబుగ నెల్లెడఁ-జంద్రశిలాతతులు పరఁగు స్రవ లగుచున్. ౨౧

క. సుకవినిరూపణములచేఁ-బ్రకటిల్లుచు రూపకములు బహులాకృతు లై
వికసిల్లు వాని తెఱఁగులు-వికటంబులు తెలియవలయు వివిధస్మృతులన్. ౨౨

దీపకము

ఆదిదీపకము

క. మొదలను నడుమను నొండెన్-గదిసి క్రియాపదము యొండెఁ గారకమొండెన్
బొదలి తదర్థము దెలిపెడు-నది దీపకమనఁగఁ గృతుల నందం జెప్పుదురున్. ౨౩

శా. కావించుం గులధర్మ మెప్పుడుఁ జళుక్యక్ష్మావిభుం డొప్పఁగా
దేవశ్రేణి మగింప దిక్కరులు మోదింపన్ ధరాభారభృ
ద్గ్రావవ్రాతము సంతసిల్ల భుజగేంద్రప్రీతి సంధిల్ల న
వ్యావిర్భూతపృథుం డితం డనఁగ దివ్యశ్రవ్యకీర్తిశుఁ డై. ౨౪

అంత్యదీపకము

క. నల నహుష భరత భానుజ-బలి బలిభేదులకు సాటి పాటి తులితుఁ డ
గ్గలికుఁడు గడ సద్వృత్తుం డన-వెలయుం జాళుక్యవిశ్వవిభుఁ డెల్లెడలన్. ౨౫

మధ్యదీపకము

మ. కవిసంఘంబునకుం బటీర పటికా కస్తూరికా చేటికా
వివిధశ్రీల విభూతియున్ విజయమున్ విశ్వేశ్వరుం డిచ్చుఁ బో;
భువి సర్వజ్ఞుఁడు శంకరుండు నగుటన్ బోలించి శీలించినన్
భవనామస్తుతి భద్రదాయిని గదా భావింప నెవ్వారికిన్. ౨౬

ఆవృత్తి

క. చెప్పినమాటయ పెక్కుగఁ-జెప్పుట యావృత్తి యనఁగ జెలు వగు; నదియున్
దప్పక మూఁడు దెఱంగుల-విప్పఁ బదార్థోభయానువృత్తులఁ బరఁగున్. ౨౭

శబ్దావృత్తి

క. అరు లని విశ్వేశ్వరునకుఁ-దిరుగక క్రీడింతు రమరదీర్ఘికలోఁ ద
త్స్వరవరపరిఖాతాయుత-సరసులఁ గ్రీడించుఁ గ్రోడసంతతు లెపుడున్. ౨౮

అర్థావృత్తి

క. శ్రీవిశ్వవిభుని వేఁడిన-యావిప్రులు విత్తవంతు లగుదురు, వారిన్
వావిరి నడిగినవారును-నావల ధనవంతు లగుదు రతిచిత్రముగాన్. ౨౯

ఉభయావృత్తి

క. ధరణీవరాహం బగుపతి-ధరణి వరాహంబవోలెఁ దాల్చిన నేకా
తురచరణ మైనధర్మము-కరిగతి నలు గాల నిలిచెఁ గలియుగవేళన్. ౩౦

ఆక్షేపము

క. తోడఁగినకృతకృత్యంబుల నడఁచునిషేధోక్తి దలఁప నాక్షేప మగున్
బెడఁ గగు సుకవులతలఁపుల-బడిఁ గాలత్రితయవిధుల బహుగతు లగుచున్. ౩౧

ఉ. 'వారక విశ్వభూవిభునివాలున కగ్గము గాకుఁ, డైతిగే
నీరస మబ్బు మిమ్ము వరియించిన వేలుపుఁబువ్వుఁబోండ్లకున్
ధీరత మంటవెంట నరుదెంచిన తెంపున మాకు,' నంచు వా
గ్వీరము వీరభార్య లెఱిఁగింతురు భర్తల కాహవంబునన్. ౩౨

అర్థాంతరన్యాసము

తే. చెప్పఁ దొడఁగినయర్థసంసిద్ధికొఱకు
వేఱ యర్థము యోజించి వెలయఁ దెలుప
నదియ యర్థాంతరన్యాస మనఁగఁబరఁగుఁ
దలఁప నేర్చినఁ బెక్కుభేదముల నెగడు. ౩౩

మ. క్షమలోఁ వేఁడనివారికేనియును విశ్వక్ష్మావిభుం డిచ్చు న
చ్చముగై పొచ్చెము లేనిసంపదల శశ్వత్సర్వలోకాశ్రయ
త్వము, నైజంబుగ నట్లు కాదె తలఁపన్ వాంఛార్థహీనస్ఫుర
త్క్రమలోజృంభణకల్పనంబు రవికిన్ గర్జంబు మిన్నందియున్. ౩౪

వ్యతిరేకము

క. అమరఁగ శబ్దార్థంబులు-క్రమతుల్యము లయ్యు భేదకథనముచే వ
ర్ణ్యము నతిరిక్తముఁ జేయుట-నమితవ్యతిరేక మనఁగ నగుఁ బలుకుబడిన్. ౩౫

మ. సుమనోరక్షోవైభవంబులను జిష్ణుత్వంబునం గ్రూరవి
క్రమవిద్విడ్బలమర్దనంబున సుధుర్యత్వంబు తుల్యంబపో,
యమరాధీశుఁడు గోత్రభంజనుఁడు గోత్రానందసంపాది వి
శ్వమహీపాలుఁడు, వీరికిన్ గుణకథాసాదృశ్య మేచందమో. ౩౬

విభావన

తే. సహజ విఖ్యాత హేతువు జాఱ విడిచి
కారణాంతరకల్పనకథన మొండెఁ
గామవిహితస్వభావసంగతియ యొండె
నమరఁ బల్కు విభావన యనఁగఁ బరఁగు, ౩౭

మ. స్ఫురదాధ్మాతకరాళకీలమును దంభోళిప్రభాభీలమూ
జల దస్పృష్ట కృతాంతదండమును నై సంగ్రామరంగంబులోఁ
గరవాలంబు చళుక్యవల్లభునిచేఁ గ్రాలుం బరప్రాణసం
హరణక్రీడనదృష్టమృత్యురసనాహంకారఘోరంబుగన్. ౩౮

సమాసోక్తి

క. తగు వినిహితార్థగర్భిత-యగు నన్యార్థోక్తి గతి సమాసోక్తి యగున్
సుగమార్థగోపనముచే-నెగడిన నన్యాపదేశనియతిం బడయున్. ౩౯

మ. స్ఫుటపున్నాగములం దొలంగి కిశలస్తోమంబుఁ బాటించి యు
త్కటపంకాంకితమార్గులం గదిసి భద్రశ్రీలపైఁ గూర్కి దు
ర్ఘటముం జేసి సువర్ణముం గడి దుర్వర్గంబు నర్థించి యె
చ్చటలం జెందిన మెచ్చునే నృపతులన్ సోమాన్వయుం డుర్వరన్. ౪౦

అతిశయోక్తి

క. తనతలఁచిన యర్థము సొం-పున నింపున లోకవ్యాప్తమున కతిశయిత
ధ్వని గలిగి కవులు చెప్పుదు-రానది యతిశయోక్తి యొప్పగుఁ గృతులన్.

క. ఉల్లసితాలంకృతులకు-నెల్లఁ బరాయణము, కవుల కెలమి యనఁగ శో
భిల్లుం, బలుకు తెఱంగుల-జెల్లుం బోరి నేకపదముచే నొడఁగూర్పన్. ౪౧

మ. ధరితార్తిం బరగండభైరవునిచే శ్రీగ్నాంగు లై పాఱు త
త్పరిపంథి ప్రమదావలోకనగళద్బాష్పాంబుధారాపరం
పరచే నెల్లె మనిచెప్ప నంతయు జలాభావంబు లై యుండు న
మ్మరుదేశంబు లనూపభూము లగు సీమామానహీనాకృతిన్. ౪౨

ఉత్ప్రేక్ష

క. అలవడ శబ్దార్థములకుఁ-జెలువంబగునన్యవస్తుప్రతిసృజియించి సము
జ్జ్వల దుత్ప్రేక్షావ్యంజన-ములచే నుత్ప్రేక్ష యనఁగ మొనయుం గృతులన్.

చ. కెరలు చళుక్యవిశ్వవిభుకేతువరాహము నన్యభీతికృ
ద్గురుతరకృత్య యంగు గొకకొందఱు, కొందఱు వైరివాహిని
నిరుపమమృత్యు వంను, రిట నే నయినన్ రిపురాజమండలా
హరణము సేయ వేఁడి పొలుపారెడిరాహువుగాఁ దలంచెదన్. ౪౩

క. గజభుజగాదులచేఁ గల-గుజిబిజికిం గాక వీడుకొన్నది వోలెన్
భజియించి నిలిచె వలపటి-భుజమున విశ్వేశ్వరునకు భూసతి ప్రీతిన్. ౪౬

హేతువు

క. కారకమును గ్రియయును న-ద్వారంభంబునకు బీజ మగు నేమిట నిం
పార నది హేతు వనఁ జను-భూరిప్రతిభావిశేషములఁ జెక్కరయన్. ౪౭

శా. సంపల్లంపటమందహాసములు సంజాతానుకంపాకళా
సంపన్నంబులు సాదరప్రియనయస్థానంబు లిద్ధక్రియా
సంపూర్ణంబులు నాఁగ విశ్వధరణీశ శ్రీకటాక్షాంశువుల్
సొంపుం బెంపును నింపు సేయు నెపుడున్ సూరీశ్వరశ్రేణికిన్. ౪౮

ఉదారము

క. ఆయాసోపార్జితము న-దేయమును మనోహరాభిధేయమ్మును శ్ర
ద్ధేయము నగుధన మొసఁగును-సాయ ముదారంబు నాఁగ నవనిం బర్వున్. ౪౯

శా. విశ్వేశావనిపాలపాలకునిచే విద్యాఢ్యులున్ సత్యభా
గశ్యాద్యూధులు నంబరాభరణచిహ్నాటోపులుం గామినీ
శశ్వత్సౌఖ్యసమగ్రమానసులు నై చారుస్థితిన్ సత్కవుల్
నైశ్వర్యోన్నతిఁ జేర్తు రెప్పుడు తదౌదార్యం బవార్యంబుగన్. ౫౦

సూక్ష్మము

క. ఆకారేంగితకృతచే-ష్టాకల్పితసూక్ష్మగతుల సంలక్షిత మై
కైకొనఁ దనునంతర్గత-పాకొల్పత సూక్ష్మ మనఁగఁ బరఁగుం గృతులన్. ౫౧

ఉ. శ్రీల జళుక్యనాథుఁ డొనరించెను నేఁ డని గారవించుచో,
బాలకు లేఁతనవ్యధరపల్లవకాంతి నలంకరించె, వై
మాలపుసిగ్గు చూపులకు మాటుగఁ గోఁ దేఁ, గుచోత్తరీయమున్
గేళాడికంబు సేసెఁ, బిలకించిరి నెచ్చెలు లట్టిచేష్టలన్. ౫౨

లవము

తే. సూక్ష్మభావంబు విడువనిసాబుసతోడ
భావమునఁ దోఁచువస్తుగోపనము పేరు
లవము నాఁ జను; దేశకల్పనముతోడి
విమతినిందలు లవమున విస్తరిల్లు. ౫౩

చ. సుదతి యొకర్తు విశ్వవిభుఁ జూచి వడిం బులకించి లజ్జ లోఁ
గదిసిన నేర్పుతోడఁ జెలికత్తెల కిట్లను నింత యొప్పునే

మృదులవనానిలం బనుగమించుమదభ్రమరపంక్తితోడ నిం
పొదవఁగ వీచె దిగ్గియలనుండి సరోజరజోవిలాసియై. ౫౪

క్రమము

క. ఉపమానము నుపమేయము-నుపమలఁ బరిపాటి తప్ప కుండఁగ నొడువన్
నిపుణత్వము క్రమ మనఁ బను-ప్రపటుప్రఖ్యాతశబ్దపంక్తులచేతన్. ౫౫
ఉ. శ్రీరుచి వైభవోదయ శరీరవిలాసములందుఁ జూడఁగా
శౌరి శశాంక జంభరిపు శంబరశత్రులతోడ నెప్పుడున్
దోరపుటీడు జోడు సరి దోయి చళుక్యనరేంద్రుఁ డంచు నిం
పారఁగఁ జాటుసత్కృతు లుదారత మ్రోయు సభాంతరంబులన్. ౫౬

ప్రేయము

క. ప్రేయోలంకారంబు వి-ధేయం బగుఁ బ్రియతరాభిధేయోక్తులచే
నే యొగ్గు లేక కర్ణ ర-సాయన మై యుండెనేని సత్కవికృతులన్. ౫౭
మ. భవదుద్యత్కరుణాకటాక్షకిరణోత్పన్నంబు లస్తస్పృహో
త్సవసంపత్ప్రకరంబు లెల్ల నని శస్తస్తోత్రులై విశ్వభూ
ధవు భూపాలను ప్రకీర్తనలఁ బ్రీతస్వాంతులై కాంచి శా
త్రవు లర్చింతురు పాదపద్మముల నర్యన్మౌళిరత్నద్యుతిన్. ౫౮

రసవదలంకారములు

క. అనితం బగురత్యాది-ప్రసరణములఁ దేజరిల్లి ప్రథమరసాదుల్
పొసఁగఁ బడు నెచట నది వో-రసవదలంకార మనఁగ రసికుల కెక్కున్. ౫౯

శృంగారరసము

చ. ఇల వలరాజురూపునకు నెక్కువ యయ్యెడు విశ్వమేదినీ
లలనునిరూపరూపవిలాసములం జెలిమాటు చేరి యు
గ్గలికపునిగ్గు వేడుకల క్రంనున కడ్డపడంగ నిమ్ములన్
మెలఁతుక వాలుఁజూపులకు మేపులు వెట్టెడుఁ జూచితే సఖీ! ౬౦

హాస్యరసము

క. ఠీనాచారుల బహుకా-ఠీ నాత్ముల సతతసవ్యఠీకులఁ జూడం
బూనెడు విశ్వేశ్వరుని న-వీనదరస్మితము లచ్చవెన్నెలఁ బోలున్. ౬౧

కరుణారసము

క. అనిఁ దృణము గఱచి కేయని-నినదించుచుఁ బోరలు విమతనికరముఁ గరుణా
గనుఁగొని కాచుట నైజము-గొనకొని యరిరాయగండగోపాలునకున్. ౬౨

రౌద్రరసము

క. రుద్రుం డగు విమతనరో-పద్రవకరణములఁ గుపితబలభద్రుఁ డనఁగ,
ముద్రితకదనగతి ను-న్నిద్రాకృతి విశ్వమేదినీపతి చూడన్. ౬౩

వీరరసము

క. అరివీరుల నమరావతి-కరిగించుచు వివిధధనము లర్థివరుల కై
యొరవడి నొసఁగుచుఁ-బరఁగెడు నిరతోత్సాహంబు విశ్వనృపునక యొప్పున్.

భయానకరసము

క. రిపునృపులు విశ్వనాథ-ప్రపటుధ్వజదంష్ట్రిఁ జూచి పరఁగినభీతిన్
విపినవరాహంబుల నిల-నిపుడుం గనుఁగొనఁగ వెఱతు రెట్టితలఁపులన్. ౬౫

బీభత్సరసము

మ. అతిదృప్యత్పరగండభైరవభుజోద్యత్ఖడ్గకృత్తాహిత
చ్యుతభూరిక్షతజప్రవాహములలో శుండాలరుండావళీ
కృతలీలాచరయానపాత్రములలోఁ గ్రీడించు నాయోధన
క్షితి భూతంబులు మజ్జమాంసరసమస్తిష్కప్రమత్తంబులై. ౬౬

అద్భుతరసము

క. సమధిక మగు నచ్చెరువు వచ్చుముగా విశ్వేశుదానజలధారాపూ
రముచేతఁ జేతి కంకును-విమలాంబరకనకహారులు విద్వత్ప్రతతికిన్. ౬౭

శాంతరసము

క. విశ్వేశుమహిమ విని కని-విశ్వంభర విడిచి మఠము పీఠ్యోని విమతుల్
శశ్వద్దమశమయుక్తి న-నశ్వరులై నిలుతు రమరనగముల నదులన్. ౬౮

ఊర్జస్వి

క. అతులితబలవదహంకృతి-యుత నగువాక్యంబు దలఁప నూర్జస్వి యగున్
బ్రతిభటతర్జనగర్జన-వితతాక్షేపములచేత విస్ఫుట మెపుడున్. ౬౯
మ. కపటద్విట్కరవాలభైరవుఁడు ఖడ్గాఖడ్గిసంక్రీడలన్
గుపితాటోపనిరూఢి నుగ్రరిపురక్షోరాజనారాయణుం
డపరావిష్కృతరుద్రుఁ డన్యపురదాహప్రౌఢిచే విశ్వభూ
మిపుఁ డమ్మేటి నెదుర్చుటల్ జమునితో మేలంబు గావించుటల్. ౭౦

పర్యాయోక్తి

క. కార్యార్థక్లప్తిచేఁ ద-త్కార్యాగ్రప్రాప్తికొఱకు గల్పించిన మా
ధుర్యయుతభాషితం బది-పర్యాయోక్తంబు నాఁగఁ బరఁగుం గవితన్. ౭౧

చ. సురుచిరరత్నకీలితము సూతము బన్న సరంబు నూపు, క
ప్పురపుఁగరండముం దెలిచి పుచ్చు వెలుంగున, నంచు విశ్వభూ
వరుఁ డొకయింతిఁ బల్కుటయు వచ్చిననెచ్చెలు లంతటంతటన్
సురుచిరసాలభంజికలచొక్కపుజోటులువోలెఁ జూడఁగన్. ౬౪

సమాహితము

తే. కడఁకతో మున్ను దొరకొన్నకర్జమునకు-సాధనము దైవవశమునఁ జాగి నేని
యది సమాహిత మని చెప్ప నతిశయిల్లుఁ-గార్యకర్తకు నానందకరణ మగుచు.

ఉ. మానిని విశ్వనాథుపదమంజరులన్ దనఫాలపట్టమున్
మానుగఁ గూర్తు నంచు నభిమానము మానఁ దలంచుచోట న
ప్తానవనాథుఁ డచ్చ మగుమక్కువ నచ్చటి కేఁగుదెంచి త
త్సూనశరాసనాస్త్రములు మాఱిగొనుం గరుణాసమేతుఁడై. ౬౫

ఉదాత్తము

క. అతులైశ్వర్యాశ్రయముల-వితతత్వ ముదాత్త మనఁగ విశ్రుత మగు నం
చితసంపద్బహుళము నూర్జితపదమును నగుచుఁ గార్యరీతులయందున్. ౬౬

శా. వంశం బీశ్వరమౌళిమండనమహోదార్యంబు, నిర్నిద్రని
స్త్రింశం బింద్రపురస్థితాహితనుతిశ్రీకంబు, చక్రాచల
ప్రాంశుధ్వాంతనిహంత్రి కీర్తి, వినమద్రాజన్యకోటీరర
త్నాంశూదంచిత మంఘ్రియుగ్మము, చళుక్యస్వామి కెల్లప్పుడున్. ౬౭

అపహ్నుతి

క. కలయఁగ నిరసనంబున-నలవడు నన్యప్రకార మగు నర్థముచే
వెలయు నపహ్నుతి యనఁగాఁ-బలికెదు వెరవులను బెక్కుపోకము లగుచున్.

మ. ఘనవేఘం బది వాజిగా నితఁడు నిక్కం బింద్రుఁ డాగోపకం
పనరా దింగమతీచి గాద ది తటిద్వ్యాపార ముద్యత్స్ఫుర
ద్ధ్వని గా దంబుదఘోషణం బది ధరన్ దిక్కాంత నిస్సాంద్ర తే
దని భావింతురు విశ్వభూవిభుని యశ్వారోహణక్రీడలన్. ౬౮

శ్లిష్టము

క. ఏకార్థోక్తిం బయ్యు న-నేకార్థము చిలుకుచుండు నెయ్యది యదివో
లోకమున శ్లిష్టమనఁగాఁ-నైకొనఁ దనుఁ బదవిచిత్రకల్పనవిధులన్. ౬౯

మ. పరుసుశ్లేలదశోకపల్లవయు సమ్యక్పత్రిసందోహయున్
భరితామోదయు జృంభమాణ సుమనోభద్రప్రదేశంబునై
యరుదై యొప్పెడు విశ్వభూపవిపులోద్యానావళిం జూడఁ ద
త్పురియుం బోలెఁ దనర్చె నింతి మహిళా పున్నాగపూగంబులన్. ౭౦

విశేషోక్తి

క. జాతిక్రియాగుణాదుల-యాతతహీనత్వకథన మలవడు నెచటన్
ప్రీతివిషయేతరార్థ-స్ఫీతతకై యదియ తగు విశేషోక్తి యనన్. ౨౧

మ. చటులక్రోడపతాక యెత్తరు బృహత్సైన్యంబు పైఁ ద్రోవ రు
ద్భటనిస్సాణరవం బెలర్ప రతిదృప్యద్దండగోపాలు భ్రూ
కుటిమాత్రోదితచేష్టచేత రిపుక్షోణీశు లంతంతటన్
స్ఫుటజూటంబులు దాల్తు రెక్కడ గదా భూరిప్రభావం బిలన్. ౨౨

తుల్యయోగిత

క. ఖ్యాతగుణంబులచే ను-ద్యోతితసదృశోక్తి తుల్యయోగిత యగుఁ బ్ర
స్ఫీతస్తుతి నిందనములు-జాతియముగాఁగఁ జెప్పఁ జను నండ్రు బుధుల్. ౨౩

శా. కాలవ్యాలముఁ గాలకూటమును నిర్ఘాతంబు ఘోరానల
జ్వాలాజాలము నీకృపాణమును దుర్వారంబు లుగ్రక్రియా
లోలక్రీడల నంచు నెన్నుదురు భూలోకాదిలోకంబులన్
జాళుక్యాన్వయవిశ్వభూప సమిదిజ్యాశీలమంత్రోజ్జ్వలా! ౨౪

విరోధము

క. తమలో నొంటను రెంటఁ బ-దములకు సంభావితార్థ దర్శన మెచటన్
క్రమమున విరుద్ధ మగు నది-యమరు విరోధంబు నాఁగ నన్యుయెడలన్. ౨౫

చ. అనిమొన విశ్వభూవిభునిహస్తకృపాణము చంద్రహాస మ
య్యును మతి చిత్రభాను వన నుజ్జ్వల మయ్యెడుచోట నప్సరో
వనితల చన్నులం బులకవర్గము నెక్కొను వైరిభీరు లో
చనముల నశ్రువాహములు సొల్పడు నంగను నిండనుం బొరన్. ౨౬

అప్రస్తుతస్తుతి

తే. వివిధసేవాధికంబుల విసువుచేత-నడరి యప్రస్తుతస్తుతి యనఁగ బరఁగు;
ననుచితార్థప్రశంసనమయ్యు నదియు-నొనరనొక్కొక్కచోటున నొప్పనొసఁగు.

చ. కస వశనంబు సేయు ముదకంబు విహారము గానలోపలన్
వసుమతి శయ్య పట్టాయులవంకఁ జరింపమి సంతసం బిలన్
బసులకు నెల్ల వృత్తి, జనపంక్తుల కైన నభీప్సితేంగితా
వసుమతి యైన విశ్వజనవల్లభుదృష్టియ వృత్తి నిచ్చలున్. ౨౭

వ్యాజస్తుతి

క. వ్యాజస్తుతి యనఁగఁ బరి-భ్రాజిత మగు నిందవోలె బ్రణుతింపంగా
దేజం బెసఁగెడు కథనము-రాజిల్లెడు మధురవచనరచనలచేతన్. ౨౮

ఉ. ఈశుఁ డుపేంద్రపుత్త్రుఁ డట యింతుల నేఁపక యేలమానుఁ? బ్ర
ఖ్యాతి వినూత్న భద్రుఁ డట కాంతల నేఁపక యేల తక్కు? వి
ద్యోతకళాధరుం డట వధూటుల నేఁపక యేల యుండు నే
రీతి? నటంచు విశ్వవిభుఁ బ్రీతి నుతింపుదు రంగనాజనుల్. ౯౦

నిదర్శనము

క. తిర మగునొకయర్థముతో-సరి యగునర్థాంతరంబు సమకొల్పి తగన్
బర మైన నపర మైనను-ధరణి నిరూపింపఁగా నిదర్శన మయ్యెన్. ౯౧

ఉ. ఇవ్వసుధం గవిప్రవరు లెచ్చట నుండియుఁ జెంద కుండినన్
మవ్వ మెలర్ప విశ్వనృపసన్మథుఁ డిచ్చు నభీష్టసంపదల్
నివ్వటిలంగ, నత్తెఱఁగు నిశ్చితకృత్యము, యీక తక్క నే
దవ్వులనుండి రైన రవి తమ్ముల కిమ్ముల సద్వికాసముల్. ౯౨

సహోక్తి

క. సమగుణధర్మము లగుభా-వములఁ గ్రియాసదృశ యగుచు వచనార్థముతో
నమరిన సహోక్తి యనఁ జను-సముచితచతురార్థశబ్దసంఘటనమునన్. ౯౩

చ. వసుధ జిగీషుఁ డైనశశివంశ్యుని కీర్తులతోన చంద్రికా
విసరము సాగె దిక్కులను, విభ్రమదశ్వఖురోన్నమద్రజః
ప్రసరముతోన తోయజపరాగము ప్రాఁకె నభంబు, మిత్రమా
నసపరిశుద్ధితోన మలినత్వము వీడ్కొనె వారిపూరముల్. ౯౪

పరివృత్తి

క. సరి నన్యోన్యార్థములం-బరువడితో మార్చుకొనుట పరివృత్తి యనం
గరఁగుం బలికెదు వరకవుల;- నరయనలంకారకరణ మునుసత్కృతులన్. ౯౫

శా. సవ్యాసవ్యవిఘాతశాలి యగు నీ చాళుక్య విశ్వేశు హ
స్తవ్యావల్గదసిప్రభావము ప్రశస్తప్రౌఢి దీపింపఁగా
భవ్యాంగింబుల నాహరించి యనిలో భద్రక్రియాపాటి నై
దివ్యాంగంబుల నిచ్చుఁ జేర్చి మదవద్వీరాహితశ్రేణికిన్. ౯౬

ఆశీర్వచనము

క. ఆశీర్వచన మనంగా-నాశాస్యపదార్థసమ్యగాశంసన మి
ద్ధాశయము భద్రములకుఁ బ్ర-కాశింపఁగఁ దను నశేష కావ్యముఖములన్. ౯౭

ఉ. వేలుపుటిల్లువిల్లు విడ వీఁకలపోకలనారి, రెండుచే
వోల వెలుంగుతూపె చటఁ బోలినఁ బాఱని తేరు మాటలై
గ్రాలెడుతేజి లెవ్వనికిఁ గల్గు నతండు చళుక్యవిశ్వభూ
పాలుమనంబునం బరవిధంజనుఁ డై విహరించుచుండెడున్. ౯౮

వక్రోక్తి

తే. స్తుతియు నభయంబుగా మున్ను దోఁచి పిదపఁ
దోడుతో వంకవంకలై దొరకుపలుకు
కవులు వక్రోక్తి యన నొప్పఁ గబ్బములను
గల్పనీయార్థవశమునఁ గానవలయు. ౯౯

మ. పరపుష్టంబులు కోకిలంబు లనిశభ్రాంతుండు చంద్రుండు క్రొ
వ్విరు లస్త్రంబు లనంగుఁ డంగభవుఁ డీపీడింప నిన్నేఁచు న
ర్వరలో నెంతటివారు? వారక సఖుల్ వారింపఁగాఁ బోయి సుం
దరి విశ్వేశ్వరుఁ జూచి, తద్విభుమహత్త్వం బీడశాధీనముల్. ౧౦౦

సంకరము

క. వివిధాలంకృతి సమ్మతిఁ-జవిగా నొనరించు నర్థసంగతిచేతన్
సవర నయి కర్మముల కు-త్సవపద మాకబ్బ మరయ సంకర మయ్యెన్. ౧౦౧

మ. అనిలోనం గరవాలధారవుఁడు వీరారాతులం గూల్చి న
ర్జునుఁ డీతం డనఁగా, సురాంగనలకున్ శూరాహిత శ్రేణికిన్
జనరించుం దగులంబు లచ్చుపడ నుద్యద్రాజకంఠర్వుఁ డై,
ఘనకీలాలము లుబ్బఁ జేయు ఘనవిఖ్యాతిం బ్రపూర్ణంబుగాన్. ౧౦౨

భావికము

తే. భావ మనఁగను గవియభిప్రాయ ముద్రము,
భావభేదనియుక్తంబు భావికంబు
వివిధరూపప్రబంధోక్తివిషయగము;
దగు వివేకింప సూక్ష్మసందర్శనమున. ౧౦౩

చ. వివిధపదార్థభావరసవృత్తుల రీతులఁ గావ్యపాకసం
భవ మనుసూక్ష్మబంధమునఁ బద్యనలంకృతు లెల్లఁ జూచి స
త్కవులవివేక మెల్లఁ బాడ గానఁగ నేర్చు చతుష్క్యవిశ్వభూ
ధవుఁ డనుమాట లొజ్జల వి దర్ప మెలర్ప సభాంతరంబులన్. ౧౦౪

ఉ. చంద్రకులాగ్రగణ్యుఁడు ప్రశంసితపుణ్యుఁడు సత్యధీహరి
శ్చంద్రుఁడు శైవతంత్రవిలసద్వృషభేంద్రుఁడు నీతితత్త్వని
స్తంద్రుఁడు శౌర్యలోలుఁడు బుధప్రియశీలుఁడు భూరివిక్రమో
పేంద్రుఁ డుపేంద్రనందనుఁడు భీమపదానిశవందనుం డిలన్. ౧౦౫

క. గంధర్వకళావిదుఁ డరి-గంధద్విపమదవిమర్దకంఠీరవుఁ డు
ద్బంధురవరాహకేతుఁడు-బంధుపయోరాశికుముదబాంధవుఁ డెపుడున్. ౧౦౬

మాలిని

అహలనగరరుద్రుం డంగనాసంఘభద్రుం
డహిమకిరణతేజుం డర్చ్యవిద్వత్సమాజుం
డహసితకులశీలుం డర్థివర్గానుకూలుం
డహరహరుదితార్థుం డాజిపార్థుండు శ్రీకిన్. ౧౦౭

గద్యము

ఇది శ్రీమదుమారమణ చరణారవిందవందన గోవిందామాత్యనందన వివిధబుధవిధేయ విన్నకోట పెద్దయనామధేయ విరచితంబైన కావ్యాలంకారచూడామణి యను నలంకారశాస్త్రంబునందు నర్థాలంకారసముద్దేశం బన్నది పంచమోల్లాసము.

షష్ఠోల్లాసము

శబ్దాలంకారములు

క. శ్రీకుఁడు హృదయాంతరిత గి-రీశుఁడు పదవినమదరినరేశుఁడు విజయా
ధీశుండు విజయతత్పర-వేశుఁడు చాళుక్యవంశవిశ్వేశుఁ డిలన్. ౧

క. శిలింపవలయు మది శ-బ్దాలంకారంబు లై నయముకాదివిచి
త్రాలిఖితబంధభేదము-లోలిన యొకకొన్ని వాని నొనరింతుఁ దగన్. ౨

క. కలయఁబడి రూపకాదుల-కలవడు సంసృష్టిసంకరాఖ్యలు కృతులన్
విలసిలమణికనకమరీ-చులకు విమిశ్రమును బోలె శోభాధికతన్. ౩

శబ్దసంసృష్టి

క. తిలతండులములు సరి సరిఁ-గలసినగతి రూపకాదికంబులు తమలో
పల బెరసి యుండు నెచ్చట-లలి నది సంసృష్టి యను నలంకృతి యయ్యెన్. ౪

తే. వృత్త్యనుప్రాసపదసమావృత్త మైన-శబ్దసంసృష్ట్యలంకారసంజ్ఞితంబు
వినుమర్దళమంజులధ్వనియుఁబోలెఁ-గర్ణములకెప్డు నానందకర మగును. ౫

చ. గుహ భృగురామ రామ సమకోపవిభూషితవిశ్వభూమిభృ
ద్బహుబలబాహురాహువు కృపాణముఖోద్ధతిఁ జేర్చి తత్సమి
త్సహి విహరించుచో నహితమండల మైందవమండలంబుగా
విహితవివేకు లై గగనవీథిఁ దలంతురు వేల్పు లాత్మలన్. ౬

క్షీరనీరన్యాయసంకరము

తే. పాలు నీరును గలసి యేర్పడకయున్న
కరణిఁ దద్రూపకాదులు గెరయు నెచట
దొరసి యది క్షీరనీరసంకరము నాఁగఁ
గబ్బముల నుండు నంగాంగికములచేత. ౭

శా. సత్త్రాచారము చెప్ప నొప్పు నిల విశ్వస్వామి కెట్లన్న న
ద్ధాత్రీశాధ్వరభోజనంబులను దక్షద్రాహతారిప్రియా
మత్రక్రీడల నిత్యదానముల సమ్యక్ప్రీతి వర్తింతు రా
సుత్రామాదులు నప్సరోగణములున్ సూరీంద్రులుం దద్దయున్. ౮

నరసింహసంకరము

క. లసితాలంకృతిసంధులు-గసిబిసి యై చెదరకుండఁ గల్పించినఁ బొం
దెసఁగెడు సంయోగం బది-రసికులు నరసింహసంకరం బనఁబరఁగున్. ౯

మ. పనితోద్రగుఁడు విశ్వనాథుఁ డనిలోఁ బర్జన్యచండంబునన్
గనుపట్టం బటహారవంబు మొరయం గర్జోపమానోద్ధతిన్
దనరించున్ రుధిరాపగానికరముం దర్పోగ్రబాహూద్ధతిమ
ద్రనకోదండపటౌఘరప్రవిగళత్కాండావళీవర్షముల్. ౧౦

క. ఒకతెఱఁగిది శబ్దార్థ-ప్రకటనములసంకరములు బహువిధము లిలన్
సుకవులు ప్రతిభాఫణితుల-సకలంబు నెఱుంగవలయు శాస్త్రములందున్. ౧౧

అనుప్రాసములు

ఆ. ఛేక వృత్తి లాట సిద్ధంబులగు నను
ప్రాసములు ధరిత్రిఁ బరఁగు మూఁడు
లలితవృత్తి; వానిలక్షణోదాహర
ణములు తెలియవలయుఁ బ్రాజ్ఞవిధుల. ౧౨

ఛేకానుప్రాసము

క. ఛేకానుప్రాసం బనఁ-నాకర్ణిత మగుచు నొప్పు నక్షరము వేర్వే
ఛేకాన్వ్రయాల యొప్పుటి-ఛేకోనఁబడును నేనిఁ గృతుల సిరులకు నెలవై. ౧౩

క. కందర్పదర్పదమ లగు-సుందరరతిహాసరుచుల సుందరి యందం
బందముగూరఁగ శంకర-వందారుదారు విశ్వవరు నర్పించెన్. ౧౪

వృత్త్యనుప్రాసము

తే. ఒకటి రెండును మూఁడునై యొలయుఁ వ్రాలు
పద్యమున నచ్చటచ్చటఁ బరఁగు నేని
వృత్త్యనుప్రాస మన నది విస్తరిల్లు
లలితకృతుల కెల్ల విలాస మగుచు. ౧౫

ఉ. చొక్కపుటుక్కు ద్రిక్కిటిసి త్రుక్కున పెక్కుక నక్కజంపుట
న్నెక్కుక చక్కనై బ్రతుకునిక్కు సెఱింగితిరేని శాత్రవుల్
మొక్కల మేఁది మక్కి యని మ్రొక్కుఁడు, మ్రొక్కక నిక్కుచున్న వీ
రెక్కులు చక్కఁ జెట్టు విఘటించి చళుక్యనరేంద్రుఁ డెక్కుడన్. ౧౬

లాటానుప్రాసము

క. పాటిగఁ జెప్పిన శబ్దమ-చాటుగతిన్ సారిదిఁ బల్కు పక్కద మర్థా
ఘాటోత్కృష్టము చేసిన-లాటానుప్రాస మనఁగ లలితం బయ్యెన్. ౧౭

చ. ధరణిఁ జళుక్యవిశ్వవిభుదానము దానము కీర్తి కీర్తి భీ
కరమగువాలు వాలు రణగర్వము గర్వము గాక కల్పితే
తరనృపనామధారకులదానము దానమె కీర్తి కీర్తియే
కరమున వాలు వాలె రణగర్వము గర్వమె పౌరుషక్రియన్. ౧౮

శృంఖలన్యాయబంధము

క. మొదలిపదం బటమీఁదటి - పదయుక్తికి హేతు వగుచుఁ బరువడిఁ గలయన్
దుదపదముతోడ నడచిన - నది శృంఖలమూలబంధనాఖ్యన్ బెరయున్. ౧౯

చ. ధరణి శ్రుతంబుచే నఖిలధర్మము ధర్మముచేత నర్థసు
స్థిరతయు నర్థసుస్థిరతచేత బలోదయముల్ బలోదయా
చరణముచే జయావహము సంపదయుం బ్రభవించు విశ్వభూ
వరునకు, నీతిమార్గమున వావిన చేరవె నిత్యభద్రముల్. ౨౦

ఏకావళి

తే. ఆదిశబ్దంబునకు మీఁద నడుగుపదము
దగువిశేషణములతోడఁ దగిలి వచ్చు
గొలుసుగాని యర్థసంగతిఁ గూడెనేని
యదియు నేకావళీసంజ్ఞ నడరు నండ్రు. ౨౧

చ. మదిఁ దలపోయ విశ్వవిభుమంజులభాషలు సర్వసంపదా
స్పదములు సర్వసంపదలు సజ్జనసేవ్యలు సజ్జనౌఘముల్
బొదలు విభూతియుక్తము విభూతియు నిత్యసమృద్ధి యిట్టిధ
ప్రదభరితానుభావ మొకరాజునకుం గలుగంగ నేర్చునే. ౨౨

ప్రతిషేధబంధము

తే. ఇవియు కవితలఁ దగఁ జెప్ప నెఱిఁగెనేనిఁ
బరఁగుఁ బ్రతిషేధశృంఖలబంధ మనఁగఁ
బసము పదమునఁ బ్రతిషేధఫణితి గలిగి
పటుపదాలంకృతులచేతఁ బాటి యగుచు. ౨౩

తే. ఎచటఁ బ్రజ లూర్జితశ్రీల నెసక మెసఁగ
రతి దలంపఁగ నెపుడు రాజ్యంబు గాదు,
విశ్వభూవిభుఁ డేరికి విభుఁడు గాఁడు
పట్టి చూడంగ వారలు ప్రజలు గారు. ౨౪

మాలాదీపకము

క. మొదలిపదంబుననుండియు - నుదయించుశబ్దంబు లుత్తరోత్తరముగ నిం
పొదవఁగఁ బరువడి నెలకొను - నది మాలాదీపికాఖ్య మనఁ జనుఁ గృతులన్.

చ. ప్రకటితమైనవిశ్వవిభుపాణికిఁ బుట్టె విభూతి, యా విభూ
తి కసితకీర్తి గల్గె, నతినిర్మలకీర్తికి నుద్భవించె నీ
సకలవికస్వరశ్రుతులు సజ్జనకర్ణవిభూషణంబులై,
యొకనికి నేల యబ్బు నిటు లొప్పెడు నుత్తమనిత్యసంపదల్. ౨౫

సారాలంకారము

తే. పలుకుపలుకున నుత్కర్షబంధసిద్ధి - యుత్తరోత్తరసారమై యొప్పి నమరు,
నయ్యలంకృతి సారనామాఖ్యఁ జెందుఁ - జెవులకింపుగ సుకవులు చెప్పిరేని.
క. దేవతలకు వరుఁడు మహా - దేవుం డద్దేవుమౌళిదెసఁ జరియించున్
దైవాత్మకుఁ డాతనికుల - పావనుఁడు చళుక్యవిశ్వపతి యిల నొప్పున్. ౩౦

యమకములు

క. యమకాదిచిత్రబంధ - క్రమములు బహుళములు, వాని గతి భాషాకా
వ్యములకు నుచితములై చన - నమరింతుం గొన్ని వరుసఁ దగఁ దెలియంగన్.
క. వచ్చినవర్ణంబులు కడు - నచ్చములై మొదల నడుమ నంతమునఁ గవుల్
మెచ్చఁ దదర్థము లలవడి - యచ్చెరువులు గాఁగఁ జెప్ప నగు యమకంబుల్.
తే. ఆది మధ్యాంత గోచరాఖ్యత్రయంబు
నాదిమధ్యగతంబు మధ్యాంతగతము
వరుస నాద్యంతగతము సర్వగము ననఁగ
యమకములు సప్తవిధముల నమరు నండ్రు. ౩౧

ఆది యమకము

తే. ఉక్తశబ్దంబు తుదశబ్ద ముక్తశబ్ద
విధమున నె తోఁచి యర్థంబు వేఱె యగుచు
వినులకు నింపు సొంపును నీనె నేని
నాదియమకంబు నాఁ జను నండ్రు బుధులు. ౩౨
క. వాసవవాసవధూ సువి - లాసములం దెగడి తెగడులలనలమనముల్
భాసించు సాత్త్వగుణముల - భాసురుఁ డగువిశ్వవిభునిపటువిక్రమముల్. ౩౩

మధ్య యమకము

క. హృద్యార్థంబై పరఁగెడు - పద్యమునకు నిట్లు యమకబంధము నడుమం
బ్రద్యోతించిన నది యన - వద్యంబుగ మధ్యయమకవైభవ మెసఁగున్. ౩౪
క. శ్రీకీర్తిచంద్రికల వి - ద్యాకైరవవితతు లలరఁ దలకొలిపెడు నీ
పోకుల పోకులపౌరుష - మా కుముదహితాన్వవాయుఁ డగు భూపతికిన్. ౩౫

అంత్య యమకము

క. పాదము లుత్క్రమగం - పాదితగతి నొప్ప తుదను భావాలంకా
రోదయకరమై యమకం - బాదృత మగునేని యంత్యయమకం బయ్యెన్. ౩౬
తే. లీలఁ జాళుక్య విశ్వభూపాలవరుని
విజయలక్ష్మీకరగ్రాహవేళలందుఁ
జెవుల కింపుగఁ దొడరి ఘోషింపఁ దొడఁగె
గతుల కళ్యాణకళ్యాణగౌరవములు. ౩౭

ఆదిమధ్యయమకము

క. పరపురఁ బద్మాకర మనఁ - బరికల్పిత మగుచుఁ బరఁగుఁ బద్మాకర మై
ధర నెగడు విశ్వభూవరు - వర సదనము బుధులపాలివైభవ పదమై. ౩౮

మధ్యాంత్యయమకము

క. పరగండభైరవుని యరి - వరులును ముక్తాతపత్త్రవైభవు లెపుడున్
పరగండభైరవుని కవి - వరులును ముక్తాతపత్త్రవైభవు లెపుడున్. ౩౯

ఆద్యంత్య యమకము

క. హరిదంబరవిక్రముఁ డనఁ - బరఁగుం జాళుక్యవిశ్వపార్థివుఁ డనుచున్
బొరిఁ బొగడుదు రరినృపతులు - హరిదంబరవిక్రమప్రయత్నయశస్కున్. ౪౦

సర్వయమకము

క. వనవర్గనివసదహితుఁడు - వనవర్గప్రీతదివిజవల్లభుఁడు సక
ద్వనవర్గశివవయస్యుఁడు - వనవర్గార్యుండు విశ్వవసుధేశుఁ డిలన్. ౪౧

పాదత్రయ యమకము

శా. శస్త్రోదంచితుఁ డైన యవ్విభు విపక్షశ్రేణికి న్విభ్రమ
త్స్వస్త్రీతస్ఫుటకంకణధ్వని రణస్థానంబున న్విభ్రమ
త్స్వస్త్రీతస్ఫుటకంకణధ్వని మరుత్సౌధంబుల న్విభ్రమ
త్స్వస్త్రీతస్ఫుటకంకణధ్వని సరిత్సంగంబులం జేకుఱున్. ౪౨

ద్వితీయోపమానగోపనము

సీ. విద్యావిభూతి వివేకసంపన్నత వాణీశ వాణీశ వైభవంబు
శౌచ ప్రతాపాతిసత్త్వసమగ్రత శిఖిమిత్ర శిఖిమిత్ర శీలనంబు
గాంభీర్య భోగ రంగద్రత్నసామగ్రి జలధీంద్ర జలధీంద్ర విలసనంబు
విక్రమ సౌందర్య విపులదర్పోన్నతి బలభద్ర బలభద్ర బంధురంబు
తే. దాల్చి వెలుఁగొందు విష్ణువర్ధనకులాబ్ధి
చంద్రుతో విశ్వభూపాలచంద్రుతోడ
చంద్రధరపాదభక్తినిస్తంద్రుతోడ
నితరనృపునకుఁ దుల్యత్వ మెట్లు గల్గు. ౪౩

నిరోష్ఠ్యము

క. పంచమ వర్గాక్షరములు - వంచించి హితోచితార్థవంతంబులు గా
వించినకబ్బము వీనుల - కంచితమై యది నిరోష్ఠ్య మన నొప్పారున్. ౪౪
శా. చాళుక్యక్షితినాథునూర్జితయశస్సంక్రాంతిచేఁ దూలు లో
కాలోకాద్రిఁ దనర్చుచీఁకటులు, కైలాసోల్లసద్దీధితుల్

సాలం జెల్లనిచాయలం దనరు, నాశాదంతు లంతంతకున్
గాలాకారత నుజ్జగించు ననుమం గాంక్షింతు రత్యుత్కటుల్. ౪౫

గూఢచతుర్థము

క. మొదలిచరణత్రయములోఁ - బదిలముగాఁ గవిత నంత్యభాగాక్షరముల్
గదియం గ్రమమున నిల్పిన - నది గూఢచతుర్థ మనఁగ నద్భుత మయ్యెన్. ౪౬

చ. చతురుఁ బరార్థ్యశీలుఁ గవిశర్వదభీప్సితభూరిదానకున్
వితతభుజానిసర్గబలు విక్రమసన్నుతి సేవితోదయున్
మతి కెదు రెల్ల సేసికొని మాన్యుల కాలము కాని మానుమై
చతురులు విశ్వభూవిభుని సన్నుతి సేయుడు రెల్ల కాలమున్ ౪౭

చతుర్విధకందము

తే. ప్రథమకందంబు రెండవపాదయుగము
నందు రెండవ గణర్థ మాదిగాఁగఁ
గడయు మొదలును వరుసతోఁ గలిపి చదువ
నగుఁ జతుర్విధకందమై యార్యసభల. ౪౮

మొదటికందము

క. చాళుక్య విశ్వవిభునకు - వాలున్ బుధనుతియు సుగుణవర్గము నిధులున్
జాలుటయు నీతినిరతియు - మేలున్ మధురతయు నీగి మీఱినవిధమున్. ౪౯

రెండవకందము

క. బుధనుతియు సుగుణవర్గము - నిధులుం జాలుటయు నీతినిరతియు మేలున్
మధురతయు నీగి మీఱిన - విధముం జాళుక్య విశ్వవిభునకు వాలున్. ౫౦

మూఁడవకందము

క. చాలుటయు నీతినిరతియు - మేలును మధురతయు నీగి మీఱినవిధమున్
జాళుక్యవిశ్వవిభునకు - వాలున్ బుధనుతియు సుగుణవర్గము నిధులున్. ౫౧

చతుర్థకందము

క. మధురతయు నీగి మీఱిన - విధముం జాళుక్యవిశ్వవిభునకు వాలున్
బుధనుతియు సుగుణవర్గము - నిధులున్ జాలుటయు నీతినిరతియు మేలున్.

క. సరసిజముఁ గందయుగళము, - సరి మొదలినవాక్షరముల సమవృత్తముఁ, ద
త్పరమున మణిగణనికరము, - వెరవున రచియింపఁ బంచవిధవృత్త మగున్.

సరసిజవృత్తము

శ్రీవిశ్వేశత్త్వావరు సేవాశ్రితులు వొగడుదురు సిరి వరఁగుటకై
ధీవిద్యాసంభావితదేవున్ ధృతియుతు హితజనదివసదినకరున్
శ్రీవర్ణింతున్ భావనజీవున్ జితరిపు శశికులశిఖరిమృగపతిన్
భావోదంచద్భావితభావున్ బ్రతిదినసముదితబహుతరవిభవున్. ౫౪

ప్రథమకందము

శ్రీవిశ్వేశత్త్వావరు - సేవాశ్రితులు వొగడుదురు సిరి వరఁగుటకై
ధీవిద్యాసంభావిత - దేవున్ ధృతియుతు హితజనదివసదినకరున్. ౫౫

ద్వితీయకందము

శ్రీవర్ణింతున్ భావన - జీవున్ జితరిపు శశికులశిఖరిమృగపతిన్
భావోదంచద్భావిత - భావున్ బ్రతిదినసముదితబహుతరవిభవున్. ౫౬

సవాక్షరవృత్తము

శ్రీవిశ్వేశత్త్వావరు సేవా - ధీవిద్యాసంభావితదేవున్
శ్రీవర్ణింతున్ భావనజీవున్ - భావోదంచద్భావితభావున్. ౫౭

మణిగణనికరము

శ్రితులు వొగడుదురు సిరి వరఁగుటకై - ధృతియుతు హితజనదివసదినకరున్
జితరిపు శశికులశిఖరిమృగపతిన్ - బ్రతిదినసముదితబహుతరవిభవున్. ౫౮

క. తలకట్లు బోడలుం గొ - మ్ములు గలవర్ణములతోడి ముఖ్యపదములన్
గలకబ్బము హ్రస్వస్వర - కలితం బగుఁ గృతుల నరయఁ గవియనుమతులన్.

తలకట్లు

క. వనదఘనవర్యచర్యక - మనవరత ప్రసర దయ నయ క్రమ మఘన
ర్దనకర మనత మనః కం - పన మగయ శశధరవంశభవమహ మగయన్. ౬౦

బోడలు

క. స్థితి నిలిచిరి సిరి నించిరి - ధృతి మించి విరించివిధికిఁ దివిరిరి శ్రితి ని
ర్జితికి నిలియిచ్చిరి మితిని - క్షితి నిగిడిరి గిరిపతాకిరింగటివిభుతుల్. ౬౧

కొమ్ములు

క. ఉరుగుణులుఁ గురులుఁ గకురులు
గురులును బుణ్యులును బుధులుఁ గుతుకులు శ్రుతులున్
సురుచులు సుముఖులు సుఖులును
బురుసుతు లుడురాజవంశ్యుఁ బూన్పుదు రెపుడున్. ౬౨

సరిగమపధనులు

క. నీసరి పని నీసరి ధని - నీసరిమాధారిగరిమ నీసరిగా రీ
నీసరిగా నిగమాగమ - గోసారులునుం జగుత్యకులవిశ్వేశా. ౬౩

గోమూత్రికాబంధము

తే. వర్ణములు నాల్గుపంక్తుల వరుస వ్రాసి
మూలలం దోలి గోమూత్రలీలఁ జదువ
నుక్తపద్యంబు దా నగు చుండెనేని
దనరు గోమూత్రికాఖ్యబంధంబు నాఁగ. ౬౪

మాలిని

వివిధ నయ విధిజ్ఞున్ విద్ధవీరారిగర్వున్
భువి ధనద విధిజ్ఞున్ బుద్ధసారాభిగమ్యున్
ప్రవరగుణ గరిష్ఠున్ భాతవిశ్వేశుఁ గాంతున్
ధవళగుణగరిష్ఠున్ ధాత విశ్వేశుఁ గాంచున్. ౬౫

చక్రబంధము

తే. వలయనవకంబు నాలురేఖలు లిఖించి
యందు శార్దూలవిక్రీడితాక్షరములు
వెట్టి నడుచుట్లఁ గవి కృతి పేళ్లు రెండు
చక్రబంధంబునకు నిడి చదువవలయు. ౬౬

శా. చిత్తోపేతవికస్వరోత్తమగుణున్ శ్రీలంపటున్ సత్క్రియా
విత్తోద్దండును విశ్వభూరమణు నుర్వీకృత్యసత్కృత్యదున్
విత్తాయత్తమతావిధిజ్ఞు మహితున్ వీతిక్రమాతిప్రియా
యత్తుం జూచి నినున్ విశేషవిధుఁగా యాచింపుదున్ దుర్జయా. ౬౭

కుండలిబంధము

క. ఏనుబది పదములుగాఁ - బెనఁ గొని యుపదేశమునఁ దెలియఁ గుండలిబంధం
బనఁజనుఁ దత్పదములఁ జ-క్కని వ్రాలిడి వరుసఁ జదువఁ గబ్బం బమరున్. ౬౮

మ. సతతోద్యత్కరవాలభైరవు విరాజద్రాజతేజస్కుఁ దే
ద్గతసత్యస్వరపూతకావ్య వరదున్ దత్కాలఖేలద్ధ్వజ
ప్రతిభీతద్విడధీశనుత్యచరణున్ భావార్థసారజ్ఞు ను
చ్ఛ్రితసారస్వతభూతిసారవిషయున్ జింతింతు సంతుష్టిలోన్. ౬౯

ఖడ్గబంధము

క. తరతరమ పూసనుండియుఁ - బరుజాలు దట్టాడి మధ్యపద్ధతి ధారా
పరివృతి నుపదేశ క్రమ - పరిచితిఁ బఠియింప ఖడ్గబంధం బయ్యెన్. ౭౦

క. సమరమహీ మధుమత్సమ - సమధికతం ద్రుంచు విమతశతులన్ లీలన్
హిమరుక్కులుఁడు మరుత్వ - త్సమసత్త్వతఁ బేర్చుచుండు సర్వజగములన్. ౭౧

ఆ. ప్రథమ యమక చిత్రబంధాదు లాకొన్ని
తెలుపఁ బడియె బుధులు దెలియవలయు
నుర్విఁ బద్మబంధ సర్వతోభద్రాదు
లంధ్రభాషఁ జెప్ప నరిది యండ్రు. ౭౨

పదదోషములు

మ. ప్రతిభాకంపన మబ్బినం గవులచేఁ బాటిల్లు శబ్దార్థసం
గతదోషంబులు కొన్ని, కొన్ని ధర సత్కావ్యంబులం దైన ను
ద్ధతవేగాకులితాపగావితతిలో డిండీరపిండాకృతిన్,
ధృతి సందర్భముచోట వానిఁ దగ జింతింపం దగున్ సత్కవుల్. ౭౩

క. పద వాక్యార్థ త్రితయ స- ముదితములై వివిధదోషములు చెవి కసుఖా
స్పదము లగు; వాని తెఱఁగులు-మది సుకవుల కెఱుఁగవలయు మఱువక యెపుడున్ ౭౪

సీ. అప్రయుక్తము నపుష్టార్థకంబును నసమర్థకంబును నిరర్థాహ్వయంబు
నపసంస్కృతంబు నేయార్థంబు సందిగ్ధ నష్టప్రయోజన క్లిష్టములును
గాఢపరిక్లిష్ట గూఢార్థకంబులు నప్రతీతికము నవ్యర్థకంబు
నవిమృష్టకవిధేయకాంశంబు నశ్లీల పరుష విరుద్ధార్థభాషితములు

తే. ననఁగఁ బదియేడువిధములై యతిశయిల్లుఁ (౧౭)
గావ్యముల దోషములు పదగతము లగుచు;
వాని నెఱుఁగక రచియించు వట్టికవుల
వేడ్క మెచ్చఁడు చాళుక్యవిశ్వవిభుఁడు. ౭౫

అప్రయుక్తము

క. దైవతుఁడు గాచుఁ గడుసం - భావన నన నప్రయుక్తి పదమునఁ బరఁగున్
వావిరిఁ బుల్లింగత్వము - దైవతపదమునకుఁ దఱచు దనరక యునికిన్. ౭౬

అపుష్టార్థము

ఆ. జగతి నెనిమిదింటిసగములో సగ మగు
భుజము లాహవములఁ బొల్లు లగునె
భూపతులకు నన నపుష్టార్థ, మర్థార
పదము లర్థపుష్టిపదము గామి. ౭౭

అసమర్థము

క. జనపతి వనధర పరివృత - యనఁ జనుధర సేత నవఁగ నసమర్థ మగున్
వనధికి నీవనధరపద - మొనరించుట శబ్దసంపదూనత యగుటన్. ౭౮

అనర్థకము

క. నలి నొప్పెఁ బురుషుఁ డొగిఁ-గడు-నలవడియెం బట్టఁతి యన ననర్థక మయ్యెన్
నలి నని యెడు నది యొగినన్ - పలుకును బూరణము లంధ్రభాషకు నగుటన్.

అపసంస్కృతము

క. స్పర్శన మతివకు సీతకు - దర్శనము మనోహరంబు దరుణికి ననఁగా
ధర నపసంస్కృత మగుఁ డ - గ్గురుత్వ మాద్యక్షరములఁ గూడక యునికిన్.

నేయార్థము

క. వరునిపయిఁ గూర్మి వనితకు - నిరవగ్రహ మెప్పుడు ననిన నేయార్థ మగున్
నిరవగ్రహశబ్దార్థము - తిరముగ నేతవ్యసరణిఁ దెలియుటచేతన్. ౮౧

సందిగ్ధము

క. అవనీభృత్కటకం బు - త్సవపద మెల్లపుడు ననిన సందిగ్ధం
బవరతి మగు నగరట మా - నవపతిపుర సంశయంబు నరుల కొదవుటన్. ౮౨

అప్రయోజనసంశ్లిష్టము

తే. అప్రయోజనసంశ్లిష్ట మగు సమీర - ణాశనారాతికృతకేతనాగ్రజన్మ
శత్రుకటముల నిల్చుర శత్రు లనిన - నేతదర్థంబు గిరులకు నేఁగి రనుట. ౮౩

క్లిష్టగూఢార్థము

తే. కురజకంకేక్షణాలు క్ష్మామగల్లకటలు - ఘనవినష్టార్థికలుఁ జురికాంతఁ లనఁగఁ
గ్లిష్టగూఢార్థ మనఁ జనుఁ గ్లేశసరణిఁ - దత్తదర్థంబు నెఱిఁగడి తలఁపుచేత.

అప్రతీతికము

క. శ్రుతి బాడబులకు మన్యు - స్థితి యుచిత మనంగ నప్రతీతిక మగు వి
శ్రుతబాడబమన్యువులకు - వితతార్థము లెంకుఁ బెక్కువిధము లగుటచేన్. ౮౪

అన్యార్థము

క. అదట నింద్రుని జగదా - హ్లాదంబునఁ జంద్రుఁ డనిన నన్యార్థము సం
పాదిల్లు నియతనామ - ప్రాదుర్భావముల నెన్నఁబడకుండుటచేన్. ౮౫

అవిమృష్టవిధేయాంశము

క. ఉవిదకు మొలనూలు మనో - భవు రెండవ నారివోలెఁ బరఁగె ననంగా
నవిమృష్టవిధేయాంశం - బవు నతనికి రెండునారు లక్షరక యునికిన్. ౮౬

అశ్లీలము

క. వ్రీడామంగళ కుత్సలు - దోడుగ నశ్లీల మనెడుదోషము మూఁడై
జాడపడు గ్రామ్యవచన - క్రీడల; నత్తెఱఁగు కృతుల గేలిం జేయున్. ౮౮

వ్రీడాశ్లీలము

క. జనపతికృప మదయుతులై - చనుకుజనులు సుహ్యాకేశ సన్నిభులును మో
హానరసరుచిపరిపూర్ణులు - నన వ్రీడాశ్లీలదోష మగు వినుచోటన్. ౮౯

అమంగళాశ్లీలము

క. అన్నన కధిపతి యలుకం - గన్నుల నీరొలుక బట్ట గడుఁ దతిపె ననం
గ్లిన్నశ్మశాన మన్న - ట్లన్నెరనిపలు కమంగళాశ్లీల మగున్. ౯౦

జుగుప్సాశ్లీలము

తే. నాతి గనయంబు వదలింప నాఘమీఁద
నాభిపంకజగంధ మున్నతిఁ జరించె
నన జుగుప్సాభిధాశ్లీల మయ్యె నింతి
కపుడు పాశ్చాలిరోంపికం పర్ర మగుట. ౯౧

పరుషము

క. కుర్కుర కర్కశ బర్బర-తర్కిత మవ్విటునిసురతతంత్రం బనుమన్
శేర్కన్నఁ బరుష మనఁ జనుఁ-దార్కను శ్రుతికటువు ననఁగఁ దజ్జ్ఞులచేతన్.

విరుద్ధము

తే. మిత్రుఁ డుదయింపఁ గువలయోన్మేష మొదవె
నన విరుద్ధంబు శశినకు నవని కైనఁ
గలువలకు నర్కునకు నైనఁ గల్గు మైత్ర్య
కారణం బొక్క నెపమునఁ గానఁబడమి. ౯౩

వాక్యదోషములు

క. ఇవి పదగతదోషంబులు-కవులకు నిట మీఁద వాక్యగతదోషంబుల్
వివరింతుఁ గొన్ని యవియును-వివిధంబులు సూక్ష్మములు వివేకింపఁ దగున్. ౯౪

సీ. క్రమభంగము విసంధికంబును బునరుక్తికంబును వ్యాకీర్ణకంబు నాఁగ
భిన్న వచస్కంబు భిన్నలింగంబు ఛందోభంగ యతిభంగ దోషములును
న్యూనాధికోపమా న్యూనపదంబులు నట సమాప్తికపునరాత్తకంబు
నశరీరకంబును నధికపదంబుఁ బ్ర క్రమభంగము పతత్ప్రకర్షకంబు

తే. ననఁగఁ బరియేనువిధులఁ గావ్యములయందు
వాక్యదోషంబు లుదయించు; వానిఁ దెలిసి
కబ్బములు చెప్ప నుత్తమకవుల మెచ్చు
విష్ణువర్ధనచాళుక్యవిశ్వవిభుఁడు. ౯౫

క్రమభంగము

క. శ్రీవిష్ణువర్ధనాఖ్యా-త్మ్యావరుకీర్తిప్రతాపమహిమలతో రా
జీవేందీవరమిత్రులు-కావింతురు చెలిమి యనఁగఁ గ్రమభంగ మగున్. ౯౬

విసంధికము

క. కులఅంబుజఅర్కుం డిల-బలిఇంద్రఉదారుఁ డనెడుపలుకులలో న
చ్చులు హల్లులతోఁ గూడం-గలయక యుండిన విసంధికం బగుఁ గృతులన్ ౯౭

పునరుక్తము

తే. చక్రి చక్రాయుధుఁడు పోరు సలుపుచోట
ననిన నిది శబ్దపునరుక్త మండ్రు బుధులు
శార్ఙ్గి చాపాస్త్రుఁ డాజి నెసంగునెడల
ననిన నిది యర్థపునరుక్త మగుఁ దలంప. ౯౮

వ్యాకీర్ణము

క. తలల వరాహాంక మురం-బుల నాజ్ఞయుఁ దాల్చి విశ్వభూవిభుఁ గొలువం
దలఁపుదు రరు లని చెప్పం-దొలఁగక వ్యాకీర్ణ మనెడుదోషం బయ్యెన్. ౯౯

భిన్నవచనము

తే. అనిశభంగంబులును నసేవ్యములు నైన
యంబునిధు లట్ల గంభీర మగుమనంబు
వశము గా దన్న నది భిన్నవచన మయ్యెఁ
బెక్కుమాటల నొకమాట భేద్య మగుట. ౧౦౦

భిన్నలింగము

క. చాళుక్యవిభుఁడు వనుపఁ ద్రి-శూలంబునుబోని సేన శూరతచేతం
గూలుదురు వైరు లనిలో-లీలం బొరి నన్న భిన్నలింగం బయ్యెన్. ౧౦౧

ఛందోభంగము

క. ఎందును నీరాజున కే-చందంబున లేరు సరి జగంబుల నెల్లన్
సుందరతను శూరత నన-ఛందోభంగంబు కృతులఁ జను దోషం బై. ౧౦౨

యతిభంగము

క. చెప్పినయెడ నిలువక వడి-దప్పిన యతిభంగ మనఁగఁ జనుఁ దత్కృతి నీ
చొప్ప నెఱుంగుఁడు తెనుఁగున-నెప్పుడును విరామభంగ మెన్నరు కృతులన్.

న్యూనోపమ

తే. చంద్రతారాభిరామమై చదలు పొలిచెఁ
బుండరీకాంకకాసారఖండ మనఁగ,
నట్లు చెప్పిన న్యూనోపమాఖ్య యయ్యె
నుపమ తారాపథంబున నూనమగుట. ౧౦౪

అధికోపమ

తే. వికలముఖులైన యరివధూటికలు గ్లాంత
నలినకైరవ లగు గ్రీష్మ నదులభంగి
నైరి నా నధికోపమ యయ్యె నగయ
నందుఁ గైరవ ముపమకు నధిక మగుట. ౧౦౫

న్యూనపదము

క. పరగండభైరవుని శ్రీ-చరణంబుల కెరఁగ కున్న సమకూఱె దనే
చరత యన న్యూనపద మగు-పరునకు నరిపదముఁ గవితఁ బతితము గామిన్.

సమాప్తపునరాత్తము

క. అవనీశునియశము గుణమణి-నివహంబులు నెగడ నెగడె నిఖిలము నిండెన్
గవివినుతులచే ధవళిత-భువనం బనఁగా సమాప్తపునరాత్త మగున్. ౧౦౭

అశరీరము

క. కుశలుఁ డగునృపతి సతతము-కృశకులధర్ములను సహజకృత్రిమగుణులన్
వికలుల నని మును పలుకఁగ-నశరీరము నిగ్రహించు నను క్రియ నిడమిన్. ౧౦౮

అధికపదము

క. కరవాలభైరవునిచే-నరుగును రవి లర్కమండలాకారములో
సురిఁగి యన నధికపద మగు-నరయుఁగ నాకారశబ్ద మధికం బగుటన్.

ప్రక్రమభంగము

క. నారలు చీరలు మధురా-హారంబులు కూర లడవి యాలయ మనఁగాఁ
గూడం బ్రక్రమభంగము-వారక వనగృహము లేకవచనం బగుటన్. ౧౧౦

పతత్ప్రకర్షము

తే. ఏచి మార్కొనుఁ బలుఁ గ్రొవ్వెసఁగుకరులఁ
శాఱు మృగములఁ ద్రుంచు సిధటుఁ డనంగ
నడరి విపరీతగతిఁ జెప్ప నగుఁ బతత్ప్ర
కర్షదోషంబు దగ దీనిఁ గానవలయు. ౧౧౧

అర్థదోషములు

క. ఇవి వాక్యజాతదోషము-లవిరళముగఁ దెలియఁ దింక నర్థక్రమసం
భవము లగుదోషములఁ దగఁ-జెవులకుఁ జవు లూరఁగ నోలిఁ జెప్పెద నొప్పన్.

సీ. పరుస నపార్థంబు వ్యర్థంబు హీనాధికోపమంబులు సంశయోక్తికంబు
నతిమాత్రకంబు నేకార్థంబు భిన్నంబు నపదక్రమమును బరుషకంబు
నసదృశోపమమును నప్రసిద్ధోపమ మును హేతుశూన్యార్థమును దనర్చు
విరసాహ్వయంబును నిరలంకృతియు విరుద్ధంబు నసంగతత్వం బనంగఁ

తే. గబ్బముల సప్తదశదోషఘటన లూదవుఁ
బ్రౌఢి వానికిఁ బాసి సత్ప్రభువు లైన
యుభయభాషాకవీంద్రుల కొసఁగుఁ బొసఁగఁ
జారుతరకీర్తి విశ్వేశచక్రవర్తి. ౧౧౩

అపార్థము

క. ధనదునకు నెందఱంగన?-లనుములు నాకమునఁ బండు నా? పాతాళం
బునఁ బాము లెన్నిగలవో?-యనఁగ నపార్థంబు వాచికార్థము గామిన్. ౧౧౪

వ్యర్థము

తే. 'వీరు పెద్దలు, కులమును బౌరుషంబు
విశ్రుతంబులు, గుణము లీవితతు, లేల
యధిపుఁ గొలువరు దా?' రన వ్యర్థ మయ్యెఁ
దొలుతఁ బలుకులు భజనహేతువులు గామి. ౧౧౫

హీనోపమ

క. తుక్కులనుబోలె దనుజులు
మిక్కుటముగఁ గదుర సురలు మృగములభంగిన్
దిక్కులు చెడి పాఱిరి నాఁ
దక్కక హీనోపమాభిధానం బయ్యెన్. ౧౧౬

అధికోపమ

క. అకుటిలగతిఁ గొలఁకులలో-బకములు మునివరులుఁబోలెఁ బరఁగె ననంగాఁ
బ్రకటిత యగు నధికోపమ-సుకవిత నీరెండుఁ బొనుప శూన్యం బయ్యెన్. ౧౧౭

సంశయము

క. నీ వన్నపలుకు చెప్పిన-నావెలఁదికి నలుగ నేల యన సంశయ మై
భావింపంబడు నీ వను-నావెరవున నన్న గామి నవ్యర్థం బై. ౧౧౮

ఏకార్థము

క. మలయసమీరము మలసెను-మలఁగొనియెఁ బటీరశైలమారుత మనుచుం
బలికిన యర్థమ క్రమ్మఱఁ-బలుకుట యేకార్థ మండ్రు ప్రతిభావంతుల్. ౧౧౯

అతిమాత్రము

క. అతిమాత్రం బగు నతిభా-షితమున నేకోదకమునఁ జెడు జగ మనుచున్
మితముగ నరిసతు లేడ్చినఁ-బ్రతతాకృతి నదులు వర్వె బాష్పజలములన్. ౧౨౦

భిన్నసంబంధము

క. నలువ భవదహితకీర్తులు-నలుపులు గావించుతలఁపునం జేసి సుధీ
మలినత్వము కుజనమనః-స్థలముల నిడె ననఁగ భిన్నసంబంధ మగున్. ౧౨౧

అపక్రమము

తే. పురుషుఁ డొక్కండు పరిణయంబునకు మున్న
వరుస సమకూర్చె సీమంతపరికరములు
అన నపక్రమ మండ్రు కృత్యంబు గడచి
యవలిపని సేయు నని చెప్పనట్టికృతుల. ౧౨౨

పరుషము

క. వేఁడెదు నర్థులఁ గనుఁగొన-వాఁడికుఠారమునఁ జెంపవలదా యను నీ
సూఁడరిమాటల పరుషము-పోఁడిమి చెడు నట్టియర్థములఁ గబ్బములన్. ౧౨౩

అసదృశోపమ

క. వసుధాపతి కోపాగ్ని-ప్రసరంబులచేత రజతపర్వతభంగిన్
వెస వెలిఁగెఁ బోర ననఁగా-నసమత నిగి యసదృశోపమాహ్వయ మయ్యెన్.

అప్రసిద్ధోపమ

తే. బాష్పకణకీర్ణ మై యొప్పెఁ బణఁతిమోము
మంచు నిండినతొగపువ్వుమాడ్కి ననిన
నప్రసిద్ధోపమార్థమై యాడరు నండ్రు
కుముదముఖముల కుపమాప్తి గూడ దనికి. ౧౨౫

హేతుశూన్యము

తే. ధర్మ గోరక్షణార్థంబు చంపుఁ బులుల
ననక మిన్నక పులివేఁట లాడు నృపుఁడు
శూరుఁ డై యున్న నది హేతుశూన్య మయ్యె
నిష్ప్రయోజనకథన మై నివ్వటిలుట. ౧౨౬

విరసము

క. తలఁ పవుచూపులు నిద్దపు-టెలనగవులు నింత యొప్పవే భయమున ని
చ్చలు చను నరిసతులకు నన-విలసనసమయంబు గామి విరసం బయ్యెన్. ౧౨౭

సిరలంకృతి

క. నీచుఁడు సభలోపల దు-ర్వాచాలత నాత్మదోషవంచితుఁ డగు నా
నేచును నిరలంకృతి యై-యాచంద మలంకృతులకు నెక్కుక యునికిన్. ౧౨౮

విరుద్ధము

ఆ. చర్చ సేయ జగదసమ్మత మనునర్థ
మది విరుద్ధ మనఁగ నతిశయిల్లు
దేశ కాల లోక దిక్సమయక విరు
ద్ధాహ్వయములచేత నైదు నాఁగ. ౧౨౯

దేశవిరుద్ధము

క. మరుదేశంబునఁ జెరువులు-పరిపూరితసలిలనదులు పరఁగి పిపాసా
తురులఁ దనియించు నాఁగా-ధర దేశ విరుద్ధ మయ్యెఁ దజ్జ్ఞుల కెల్లన్.

కాలవిరుద్ధము

తే. గ్రీష్మకాలంబు మత్తిలి కేకు లాడె
నింద్ర గోపంబు లిలమీఁద నెల్లఁ బొడమెఁ
జాఁగెఁ బ్రథమాంబువులకు నై చాతకంబు
లనఁగఁ గాలవిరుద్ధసమాఖ్య మయ్యె. ౧౩౧

లోకవిరుద్ధము

క. ఘనగజకుంభంబులలో-మొనయుఁ బ్రవాళంబు వెలయు ముత్తెపుగము ల
య్యనుఁబోతులకొమ్ములలో-నన లోకవిరుద్ధ మయిన యర్థముఁ దలపన్. ౧౩౨

దిగ్విరుద్ధము

క. ఉదగంబుధివీచుల నున్మదుఁడై క్రీడించె దాక్షిణాత్యుఁ డనంగా
మదిలో వినియెడువారల-యెద నించును దిగ్విరుద్ధ మనునర్థం బై. ౧౩౩

సమయవిరుద్ధము

క. అమరఁగఁ బులితోలును మ-స్తమునం బలుజడలు దాల్చి సొగసుఁ డొప్పెన్
హిమకరశేఖరుఁడీ నన-సమయవిరుద్ధార్థ మనుచుఁ జను సత్కృతులన్. ౧౩౪

అసంగతి

తే. శ్రుతము శాంతియు నితనికిఁ బొట్టలనక
దయయు దానంబు నితనికి దయిత లనక

శోధు దప్ప నసంగతి స్తుతి యొనర్పఁ
బద్యములయందు సహచరభ్రంశ మయ్యె. ౧౩౫

క. ఈదోషంబులు మొగి న-గ్నోదితములు పూర్వభాషితోదారశ్లే
షాదిగుణంబులతోడఁ బ్ర-మోదంబునఁ గూడి యొసఁగు ముఖ్యార్థములన్. ౧౩౬

క. శ్రుతిపరుషత మానుటకై-మతిఁ గ్రొత్తవ్యంబు సౌకుమార్యము చెప్పన్
జతురతఁ గాంతి ఘటించుట-వితతగ్రామ్యార్థహరణ విశ్రుతిఁ జేయున్. ౧౩౭

క. కృతుల నపుష్టార్థప్రవి-హతికొఱకై చానుపవలయు నర్థవ్యక్తిన్,
వితతన్యూనాధికపద-యుతిహతికై సమత చెప్ప నొప్పుం గవితన్. ౧౩౮

తే. అనుచితార్థ నిరాకరణార్తికొఱకు
నగు నుదాత్తతఁ గావ్యంబులందుఁ జూనుప.
యుక్తపాదవిసంధివిచ్యుతి యొనర్చు
పనికి నూర్జస్వి కర్జంబు పద్యములను. ౧౩౯

ఆ. తుదిఁ బతత్ప్రకర్ష దోషాపహతికి నై
యుక్తి రీతిఁ గావ్య మొగి నొనర్పు
నప్రతీతిక పరిహారంబు కొఱకు నై
సుప్రసాదగుణముఁ జూనుపవలయు. ౧౪౦

క. చ్యుతసంస్కృతి మానుటకై-యతిమధురసుశబ్దవృత్త మగు నొనరింపన్,
బ్రతత ప్రక్రమభంగా-హతికై సంక్రమతఁ గూర్ప నగు నంద్రుబుధుల్. ౧౪౧

క. ప్రేమోలంకారము దా-శ్రేయం బగుఁ బరుషదోషశిథిలతకొఱకై
చేయఁ దగునూక్తిక్రమము-హేయాశ్లీలంబుఁ దొలఁగ నెగుచుటకొఱకై. ౧౪౨

క. ఇత్తెఱఁగున మఱియు గుణా-యత్తాలంకార సరణు లరసి కవీంద్రుల్
చిత్తంబున సోషాదయ-వృత్తం బెడలించి కవిత విరచింపఁ దగున్. ౧౩౩

చ. విరహితవైరికై భువన విశ్రుత సద్గుణ రత్నహారికై
నిరుపమకీర్తికై యువతి నిర్మథనక్షమ చారుమూర్తికై
విరచితవృద్ధికై సమర వీరవిరాజిత జైత్రసిద్ధికై
పరిచితశక్తికై గిరిశపాదపయోజనిషక్తభక్తికై. ౧౪౪

క. పరగండభైరవునకై-యరిమానసచండడిండిమారావునకై
కరవాలభైరవోర్జిత-బిరుదునకై నతవిమతనిభృతవరదునకై. ౧౪౫

తరలము

సుజనపోషణశాలికై రణశూరతావనమాలికై
రజనినాథకులాగ్రగణ్యవిరాజికై జయవాజికై

గజభుజంగమభారవారణకారికై యవికారికై
విజయవిక్రమధర్తకై మనవిశ్వభూవరభర్తకై. ౧౪౬

గద్యము

ఇది శ్రీమదుమారమణ చరణారవిందవందన గోవిందామాత్యనందన వివిధబుధ
విధేయ విన్నకోట పెద్దయ నామధేయ విరచితంబైన కావ్యాలంకార
చూడామణియను నలంకారశాస్త్రంబునందు విమిశ్రితాలంకార
యమకాద్యనుప్రాసచిత్ర బంధచిత్ర సందర్భ దోష గుణ
నిరూపణ ప్రభృతి పంచమం బన్నది

షష్ఠోల్లాసము.

సప్తమోల్లాసము

ఛందస్సు

క. శ్రీవిశ్వేశ్వరునకు నై-భావితవిశ్వేశ్వరాంఘ్రిపద్మునకై సం
భావితపదవాక్యకళా-కోవిదుకై నయవిశేషగుణవిదునకు నై. ౧

క. ధీయుత పింగళినాగ హ-లాయుధ జయదేవ ముఖ్యు లగునార్యులచే
నాయతమై యామ్నాయ ప-దాయిత మగుఛంద మొప్పిదముగ నొనర్తున్. ౨

క. ఛందోవిభ్రమవిధిలోఁ-బొందిక దా వేదశాస్త్రములు వాగ్వనితా
మందిరము లైన యయ్యర-విందభవునివదనములకు విభవం బొసఁగన్ ౩

శా. పాంతై గౌరవలాఘవప్రకృతమై పూర్వాక్షరస్నిగ్ధమై
యందంబై శ్రుతిసమ్మతప్రకటమై ప్రాపించునానావిధ
చ్ఛందస్సూత్రము లేక లోకములఁ జంచద్వాక్యరత్నావళీ
సందోహంబులు కంఠభూషణము లై సంధిల్లునే యేరికిన్? ౪

క. ఛందము వాఙ్మయవిద్యా-కందము యతిగమకసమకగణావృత్తకృతా
నంద మమందార్థకళా-విందము వాణీకరారవిందము ప్రతిభన్. ౫

క. పటుమతి నట మున్ను మహా-నటుఁ డీశుఁడు వాచకాభినయమునకై యు
త్కటయతిలయమయతాళీ-స్ఫుటవికటచ్ఛంద మందముగ నొనరించెన్. ౬

క. సృజియించి యిచ్చె నజునకు-నజుఁడును భరతునకు నిచ్చె నమ్మునివరుఁడున్
బుజామతి యగుపింగళుఁ డను-భుజగమునకు నిచ్చె భుజగభోజనుఁ డచటన్. ౭

క. ప్రియ యది యేటిది నావుఁడు-బుయిలోడినపలుకురుజలపొల్లలచేతన్
మయరస త భ జ నగణము లు-దయ మొందెన్ ఛంద మొందెఁ దద్గణయుక్తిన్.

క. గురువును లఘువును శంకర-గిరిజాతాకృతులు తత్ప్రకృతములు గణముల్
గరుడునిపై పింగళిఫణి-విరచించిన తెఱఁగు వరుస వివరింతుఁ దగన్. ౯

వ. అవి యెయ్యవి యనిన—ధీశ్రీస్త్రీమ్, వరాహాఁయ్, కాగుహార్, వసుధాస్,
సా తేక్వత్, కదాసజ్, కింవదభ్, సహాసన్: ఇట్లని గరుడభయంబునను దీర్ఘ
గురితస్వభావంబునను సాభిప్రాయశ్లేషయనేయార్థంబుగా గణస్వరూపనిరూపణం
బునకునై పింగళినాగంబుచేత నుచ్చరితంబు లగుతద్వాక్యాంతరంబులం బోల్లు నై
తోఁచు మకార-యకార-రేఫ-సకార-తకార-జకార - భకార - నకారంబులు
గణాభిధానంబులకు నాద్యక్షరంబు లగుటచేత మగణ-యగణ-రగణ - సగణ-త
గణ - జగణ-భగణ-నగణంబులు క్రమంబునం బ్రస్తారోద్ధారంబునం బ్రభవించెఁ.
దత్స్వరూపంబులనుం దదధిదైవతంబులను బరిపాటిం బ్రకటింతు నె ట్లనిన. ౧౦

క. ధీశ్రీస్త్రీ మన మగణము - విశ్రుత, మధిదైవతంబు విశ్వంభర; ని
త్యశ్రీల నొసఁగు మగణ - ప్రశ్రయముఖకవిత చెప్పఁ బని దనుఁ దలఁపన్. ౧౧

క. జగతివరాహా యనఁగా - యగణం బుదయించె నుదక మధిదైవత మై,
యగణప్రయోగములయెడఁ - జగిలించున్ సిరులుఁ దన్నుఁ దలఁపున నిలుపన్.

తే. బ్రమసి కాగుహా రనునట్టి పలుకు రగణ
మయ్యె; నధిదైవతము వహ్ని యయ్యెఁ గానఁ,
గవితముఖమున రగణంబు గట్టునపుడు
వహ్నిఁ దలఁపంగఁ బగఱకు వచ్చుఁ జావు. ౧౩

క. గతికై ఫణివసుధా సని - మతిఁ దలఁచిన సగణ మయ్యె; మారుత మధిదై
వత మండ్రు; సగణముఖ మగు - కృతి పగఱకు మగుడు లేని కీడొనరించున్. ౧౪

క. సాకేత్వ దనుడుఁ దగణము - జాతం బై శూన్య మగుడు, జప లధిదైవం
బై రవరెఁ; దగణముఖకృతి - శ్రీతుం డగునృపుని నైన హీనుం జేయున్. ౧౫

ఆ. తనరఁ బింగళుఁడు కదాస జనన్ జగ
ణము జనించెఁ, దదధినాథుఁ డినుఁడు;
తొలుతఁ గృతిని జెప్పఁ దొణఁగఁ జో నర్కునిఁ
దలఁప నరికి శోకతతులు వొడము. ౧౬

క. ఖగపతి కింవద భన నది - భగణం; బుడురాజు తదధిపతి; భగణాద్యం
బగను కృతి చెప్పనప్పుడు - మృగాంకుఁ దలపంగ నగు సమీహిత కాంతుల్. ౧౭

క. సహస నని పలుక నగణం - బహుతం బగుఁ, దదధిదైవ మగుఁ బ్రాణుఁడు; త
ద్విహితస్మృతి నాయువు గడు - నిహితం బగు నగణముఖ వినిర్మాణములన్. ౧౮

క. గురులఘువులు గలములు; లఘు
గురులు గురులఘువులు నెన్ని కొనవ వహము లగున్;
గురులఘువులు త్రితయము లై
మురిసిన నవి మగణ నగణములు నాఁ బరఁగున్. ౧౯

ఆ. మగణరచన కాదిమధ్యాంతలఘువులు
గలిగె నేని య ర త గణము లయ్యె;
నగణ రచన మొదల నడుమను గడ గురు
వుండెనేని భ జ స లొప్పమిగలు. ౨౦

క. లోవంక వ్రాయ గురు వగు;- నేవంకయు లేనివ్రాఁత యొసఁగును లఘువై;
దైవాత్మకరేఖాయుత - భావజశరనిభము లండ్రు ప్రాజ్ఞులు మతియున్. ౨౧

క. గురువు లగు నొంటిసున్నల - నిరుసున్నల జమిలివ్రాల నెక్కముల నూఁదన్
బొరసినవియును దీర్ఘములు, ని - తరములు లఘువులు గణములు తత్త్రితయంబుల్.

క. ఇందుఁడు గాంతి వపుఃప్రభఁ - గందర్పుఁడు సప్తసప్తి ఘనరుచి ననఁ, జె
న్నొందినయవి గురువులు చె - న్నొందిననిడుపులును నట్లు: యున్నవి లఘువుల్. ౨౩

క. కృతిక్షపులును కృపిద్భృపులును-పితృభృతులును నిలుచు పదముపిఱుఁదనలఘువుల్,
కృతిలో నగణములును దీ-ర్ఘత నొందినయేని రెట్టిగాఁ దగు నెఱుఁగన్. ౨౪

మ. కమనీయంబగు గద్యపద్యమయమై కావ్యంబు; గద్యంబు నా
నమరుం బాదనియంత్రణానియమవిన్యస్తప్రశస్తార్థమై,
రమణీయాంఘ్రిచతుష్టయ స్ఫుట వళిప్రాసాభిరామంబు ప
ద్యము; తత్పద్యము వృత్త జాతు లన రెండై పర్వుఁ గావ్యంబునన్. ౨౫

క. వృత్తం బనఁ జతురంఘ్రి సు-వృత్తం బై వళుల ప్రాల వెలయును; మాత్రా
యత్తగణంబులచేతఁ బ్ర-వృత్తాకృతిఁ బరఁగు జాతివితతులు కృతులన్. ౨౬

తే. విరతి విశ్రామ విశ్రాంతి విరమ విరమ
ణాభిధాన విరామము లనెడిపేళ్లు
యతికిఁ బర్యాయపదము లై యమరుఁ గృతిని;
యుక్తి పదములఁ గృతియందు నునుపవలయు. ౨౭

క. కరి గిరి పుర నిధి శశి ది-క్ప్రిసంఖ్యానంబు గణితపరిభాషలచే
నరసి యతి నిలుపుచోటులు-పరికింపఁగవలయుఁ గావ్యబంధన వెలయన్. ౨౮

వళిప్రాసములు

క. పాదప్రథమాక్షర ము-త్పాదిత మగు వళి యనంగఁ; బ్రాసం బనఁగాఁ
బాదద్వితీయవర్ణము;-పాదచతుష్కమున కివియ ప్రాణము లెపుడున్. ౨౯

వళిభేదములు

క. స్వరజలు వర్గజ లిత రే-తరవర్గజ లనఁగ నేకతరజ లనంగాఁ
బరపారు వళ్లు నాలుగు;-వరుసఁ దెనుంగునకు వాని వలయుం దెలియన్. ౩౦

క. కోరి యకారము మొదలౌ - కారము తుద యైనయచ్చుగమి పంద్రెండున్
వారక యొండొంటికి నిం-పారఁగ వళ్లయ్యె నాల్గునై రును మూఁడున్. ౩౧

అజ్వరము

క. అ ఐ ఔ లత్వమునకు - నీ ఏలును ఋద్వయంబు నిత్వమునకుఁ దా
మూ ఓ లుత్వమునకు వళు - లాయచ్చుల దొరసి యుండ వాల్గుల కెల్లన్. ౩౨

అకారవళి నిరూపణము

తే. అవని ధర్మజాఁబోలు నిత్యార్యచర్య,
నాదిరాజాల దొరయు నిస్త్రైంద్రధూతి,
నరులఁ బ్రహరించు బాహుదండౌగ్ర్యమునకు,
విభుకులాగ్రణి చాళుక్యవిశ్వవిభుఁడు. ౩౩

ఇకారవళినిరూపణము

ఆ. ఇనజుఁ డీగి, భారతీశుండు చతురత,
నేకవీరుఁ డాజి భుజులయందు,
భూజరిపుఁడు సిరి, నహీనుండు భూవహ
నమున విశ్వమనుజనాథవిభుఁడు. ౩౪

ఉకారవళి నిరూపణము

క. ధరణీవరాహలాంఛితుఁ – డురరీకృత సకలవిద్యుఁ డూరీకృత సం
గరజయుఁడు విశ్వభూవరుఁ – డురుకీర్తుల నెగడు నా బిడౌజో విభుఁ డై. ౩౫

2 వర్గవళినిరూపణము

క. తుది నున్న ఙ ఞ ణ న మ ములు – వదలిన యా క చ ట త పల వర్గాక్షరముల్
వాదిఁ డనవంగడములలో – నదికిన సవ్వళులు వర్గజాఖ్యము లరయన్. ౩౬
సీ. కమనీయ రాజశిఖామణి కరిరాజ గర్వమహీధ్రనిర్ఘాతమునకు
చతురయశస్సిత చ్ఛత్రి కాంచనఘన జయదాశ్వధంజళి ఝంపునకును
టంకితరాయకతారిసాళువునకు డంభలాంఛన కోల ఢాలునకును
తత్త్వ పురాణకథా రసవేదికి దాన దయా ధర్మ ధామ మతికి
తే. పశుపతిప్రాప్త సామ్రాజ్యఫలున కబ్జ
బంధుబంధుర తేజోవిభాసునకును
విశ్వవిభునకు సరి లేరు విశ్వజగతి
ననిన నివి వర్గవళ్లకు నచ్చు కృతుల. ౩౭

కాదివర్గమునకు గుణితస్వరవళినిరూపణము

క. కా కై కౌ లట కత్వము – కీ కేలు కృ కౄలు నట్లె, కిత్వము వఱుసై,
కూ కోలు కుత్వమునకును – జేకొను దత్త్యాదిశాంతసిద్ధార్థతతిన్. ౩౮

3 ఇతరేతరవర్గజవళినిరూపణము

క. ఇతరేతరవర్గజవళి – తతికిఁ జవర్గమును శ ష స దగు నొకగమి యై;
కృతులకు న హ య లు నేక–స్థితి నొకవంగళము; న ణ లుఁ జెలఁగు నొకటియై.
చ. చతురచళుక్యవిశ్వవిభుశాసన మెక్కిన రాజమౌళు ల
చ్ఛత మకుటోజ్జ్వలత్స్రగనుషక్తము లై విలసిల్లు నెంతు; నీ
జలనము నీలిమింతులకు సాఁగిన నేమి కొఱంత? సంతతో
ద్ఘృతమదబుద్ధులుం గుశలసిద్ధులు పొందుట లెల్లఁ బోలవే. ౪౦
ఆ. చతురుపాయబాహుశక్తిమూవళిఁ
బాఱ విడిచి చిత్రభానుసాక్షిఁ

శా కై సర్వసిద్ధిపద మేది ధరణీశ
రాహమునకు నోడి రాచకసుపు. ౪౧

చ. అమమల కాస్పదంబు, వినయంబునకుం గుదు, రుల్బులేనివి
ద్యమునకు నాలవాలము, మహాగుణపం క్తికి జన్మభూమి, దా
నమునకు నాదరం, బరిరగా క్రియ కుగ్రనికేతనంబు, నా
నమరుఁ జగుక్యవిశ్వమనుజాధపుచి త్త మమ త్తవృత్తియై. ౪౨

ఏకతరవళినిరూపణము

క. మ ర వ ల అ లేకతరవళు - లరయఁగఁ దమతమక కవులయనుమతి వళుతై
పరఁగుఁ, బదాంతము కారము-పొరిఁబొందినపు ఫు బు భు ము లు పొసఁగినచోటన్

ఆ. మధురవచనుఁ డార్యమాననీయాగ్రణి
రసికవరుఁడు రాజరాజనిభుఁడు
వరుస యొసఁగి సుకవివరులకు నిచ్చిన
లచ్చి విశ్వవిభునిలాగు మెచ్చు. ౪౪

ఆ. బజ్జు లాని యూగి బావడి సభలోన
చేసి పోరి లోన జిచ్చఁ బొలసి
కొన్న మకుగుపుడమి కాంద్ర నేల నుతింప
మనకు విశ్వనాథుఁ డొనరియుండ. ౪౫

5 ముకారవళినిరూపణము

తే పుడమి విశ్వవిభునిభుజమునకుఁ దొడవు
ఫుల్లపద్మాలయ వితీర్ణమునకు బోటి
బుధులు విద్యావివేచనమునకు సాక్షి
భువనములు కీర్తికి నివాసములుః దలంప, ౪౬

6 ప్రాదివళినిరూపణము

క. ప్ర ప రాప స మను సు ప్ర-త్యపి ని ర్దు రధి న్యు పా భ్యు దాజ్వ్యా ర్యవ ప
ర్యుపసర్గ వింశతికి వళు-లు పరస్పరవర్గ యుక్తి నుభయముఁ జెల్లున్. ౪౭
ప్ర - పరా - అప - సమ్ - అను - సు - ప్రతి - అపి-నిర్-దుర్-అధి-ని-ఉప-
అభి - ఉత్ - ఆఙ్-వి-అతి-అవ-పరి:—ఇవి యిరువదియు నుపసర్గలు; ఇందు
అప్యాఙ్ అను నిరూపణ మప్రసిద్ధము.

శా. ప్రారంభించు నశేషధర్మముల సంపాదించు సత్కీర్తులన్,
ప్రారబ్ధంబులు నిర్వహించు ఫలపర్యంతంబుగా నెప్పుడున్,
ప్రారబ్ధ ప్రతిలబ్ధ సంపదలచే రాగిల్లు నుల్లాసియై,
యీ రా జంచు నుతింతు రార్యు లిల విశ్వేశావనీవల్లభున్. ౪౮

తే. రిపుల విశసించు చోటఁ బరేశనాథుఁ
డుర్వి రక్షించుచోటఁ బరోక్ష భుజుఁడు
బహుధనా వాప్తిచో ననపాయబుద్ధి
యంతరరులకు నీ తా నపాయకరుఁడు. ౪౯

చ. స్వయరహితంబు వైభవసమాగమ, మాహవధుర్యశౌర్య మ
వ్యయము, జయంబు విస్మయసమగ్రము, పాదవినమ్ర శాత్రవా
న్వయ పరిరక్షణం బభినవంబు, నయోచిత శాస్త్రవాచకా
న్వయనిపుణంబు చిత్త, మనయంబును విశ్వనరేంద్రభర్తకున్. ౫౦

తే. స్వర్ణగిరిచాపుఁ డర్చింప వలయు వేల్పు
స్వాంత మగుమంత్ర మాప్తపంచాక్షరంబు,
తథ్యమగుధర్మ మెపుడు ప్రత్యక్షకృత్య,
మాత్మ విశ్వేశ్వరునకుఁ బ్రత్యహముఁ దగిలి. ౫౧

సీ. రసభావశీలి నిరంతరశ్రుతిశాలి యర్థావబోధ నిరర్గళుండు
రాజన్యజన్య దురంతవిక్రముఁడు దు రవగాహవిద్యా విహారభూమి
దానార్ద్ర సంపదర్థ్యావాస మాయుర్థాయత వేదశబ్దధ్యయనవేగి
న్యాయతర్కాది నానాశాస్త్రకుతుకి వి న్యస్తపూతార్థ మహోదయుండు. ౫౨

ఆ. ప్రచుర ఫలిత చతురుపాయాభిరాముఁడు
పేంద్రభూపతనయుఁ డింద్రనిభుఁడు
భీమబలుఁడు జగదభీహిత శోభనా
భ్యర్థి విశ్వనాథుఁ డవనివిభుఁడు. ౫౩

క. చంచలత లేక కానో-దంచితుఁ డగువిశ్వనాథ ధరణీశ్వరుచే
మించినసుకవీశ్వరుల దృ-గంచలముల మలయు సిరు లనర్గళప్రీతిన్. ౫౪

చ. వ్యపగతదోషుఁ డవ్యసనవర్గుఁ డుదంచిత మంత్రపంచక
వ్యపగతశత్రుమండలుఁ డయాన్వితుఁ డూర్జిత వైరిభూవర
ద్విపవరమత్తకేసరి యతీంద్రియఖేలనుఁ డార్య చర్యుఁ డ
త్యుపచితశౌర్యశాలి సుగుణోన్నతి విశ్వనరేంద్రుఁ డెప్పుడున్. ౫౫

తే. విశ్వ విశ్వంభరాసమా వేక్షణమున
నడరు నీహార బహుఫలావాప్తు లెల్లఁ;
బ్రజలు లోనరింతు రఖిల పర్యంతనృపులు
నర్థి విశ్వేశ్వరునకుఁ బర్యాయగతుల. ౫౬

7 సబిందువర్గవళి నిరూపణము

తే. ట త ప వర్గాక్షరములకు డాపలించి
కొనర నూఁదిన బిందువు లుండ రేని

వరుసగా నమలు వళు లగు వాని కెల్ల
నవనిఁ గొందఱు సుకవులయనుమతమున. ౫౭

చ. కినుకఁ జళుక్యవిశ్వనృపకేసరి తేనినచోఁ గృపాణదం
డనమునఁ గల్గుఁ బో సురగణత్వము తత్పదవారిజాత వం
దనమునఁ గల్గుఁ బో మనుజనాథత తెద్భటదర్శనావలం
బనమునఁ గల్గుఁ బో గహనమధ్య నివాసము వైరకోటికిన్. ౫౮

౮ ద్వ్యక్షర త్ర్యక్షర ప్లుతాక్షర వళి నిరూపణము

ఆ. మొదలి వ్రాఁత రెండు మూఁడు నక్షరములఁ
గూడెనేని యదియ కూర్చు వళుల,
నంత్యవర్ణము నిడుపయి తెరక్షె భేద ద?
యార్థ మయిన నచ్చు హల్లు వళులు? ౫౯

క. ప్రియకరుఁడు సర్వలోకా-శ్రయ బిరుదోదగ్రుఁ డుగ్రజనవర సేనా
జయలక్ష్మీ సుఖకర సం-శ్రయుఁ డీచాళుక్యవిశ్వరాజేంద్రుఁ డిలన్. ౬౦

తే. ధర్మములు నిత్య సత్య కృద్వ్యాప్తు లెపుడు,
వర్జ్యములు చిత్తమున కసద్వ్యసనచయము,
లర్హ్యములు వర్ణ విభ్రమ ద్వ్యక్తివిధులు
పతికి ననుటయు విశ్వభూపతికి నమరు. ౬౧

క. త్రాసమతి విమతు లడుగులు-డాసిన నీసోమవంశ్యుఁడా రక్షింపం
డీ పుడిగి యుచితగతి వి-న్యాసంబునఁ గొలువవలువదా విశ్వేశున్. ౬౨

మ. కమలోత్పత్తి నిమిత్తముం గువలయాకాంత్యుత్పత్తిపట్టినీ
యము నైనంతన నభ్రవిభ్రమము నేలా సర్వలోకాశ్రయ
క్షమతం బేర్చు చళుక్య విశ్వవిభు శశ్వద్దాన ధారాజలౌ
ఘముతో సాటికిఁ బాటిసేసెదవు ప్రక్రీడాచక్రఁ దర్కింపుమా. ౬౩

౯ ఆదేశవళి నిరూపణము

క. ద్వీపమునకు నాకమునకు-నాపై శాస్త్రోక్తి నచ్చు లాదేశ సమా
సాపత్తి గలుగుటయు వళు-లాపాదింపుదురు కొంద ఱచ్చును హల్లున్. ౬౪

ఉ. ద్వీపులఁ గ్రుంచువిశ్వజగతీపతి యుత్తమశక్తి జాంబవ
ద్వీపమునందు గోవులకు నిమ్ముగఁ జేయుటయున్ బ్రసన్నుఁడై
గోపతిధేను వవ్విభునకుం దినవైభవ మిచ్చెఁ గాక యే
భూపతు లీవదాన్యగుణబుద్ధిఁ బ్రసిద్ధి వహించి రుర్వరన్. ౬౫

క. నీకరవాలముపాలై-నాకంబున కరిగి రాజనారాయణ యా
భూకాంతు లెట్టిచన వో-నాక విటోత్తములఁ దూల నడురుదు లీలన్. ౬౬

క. విను మన్యోన్యపదంబున-కొనరింతురు కవులు గొంద ఱో నో లాయం
బనుబోనియచ్చు కలుగుటఁ-జొనుపుదు రాయచ్చు వళియు సుకవులు కృతులన్.

ఉ. ధన్యుఁడు విశ్వభూవిభుఁడు ధారుణి యేలఁగ భూజనంబు ల
న్యోన్యహితత్వ సంపదల నొందిరి, దంపతు లింపు నింప న
న్యోన్యసుఖానుకూలతల నోమిరి విప్రులు వేల్పుఁబిండు న
న్యోన్య సుపుష్టి తుష్టి కుశ లాకులఁ జెందిరి నాఁడునాఁటికిన్. ౬౮

దేశీయవళి నిరూపణము

చ. కలకరి కల్లడంబు కడుఁ గట్టిఁడి దెమ్మెర లోలమాస గ్ర
ద్బుఱ యొసలారు ఉల్లుఱుకు లాడెడి పీతిఁడి రజ్జులాఁడు గ్రి
క్కిఱియుట నాఁ దెనుంగునకు నీయుభయంబు వళిప్రకారమై
మిఱయఁ గవిప్రయోగమున మేల మెఱింగి రచింప నేర్చినన్. ౬౯

క. చెన్నక్కకుఁ జెన్నక హూ-చన్నన మాఁచన యనంగ నచ్చట వళి గ్గు
చెన్నగు నకార మార్యుల-మన్నన హల్లేని గలుగు మఱియొక్కకచోన్. ౭౦

క. కడలాలుం జవరాలును-జడుఁ డొక్కం డొకఁ డనంగఁ జనునుడువుల న
చ్చిడుటయె తగు వడి హల్లును-వడి సేయుదు రంద్రు కవులు వలసినచోటన్.

క. ఏకైకము సోదర నా-కాకులు ననుబద్ధములకు నొగి నేత్వోత్వా
నీకము వళు లగుఁ గొందఱు-గైకొందురు వృద్ధివళులు కవు లాడఁబడికన్. ౭౨

షడ్విధప్రాసములు

క. భాసురము లగుచు సుకర-ప్రా సానుప్రాస దుష్కరప్రా సాంత్య
ప్రాస ద్వంద్వ త్రితయ-ప్రాసము లన షడ్విధములు పరఁగుం గృతులన్. ౭౩

సుకరప్రాసము

క. సుకుమారము శ్రుతిసుఖదము-నకలంకము నైనవర్గ మాద్యక్షర స్పృ
ష్టికి గెంటవప్రాయి కుటా-సుకరప్రాసం బనంగ సులభము కృతులన్. ౭౪

క. అరవిందహితుఁడు దీధితి-నరవిందోదరుఁడు విద్విడపహరణముచో
నరవిందభవుఁడు చతురత-ఘర ధరణీవరాహ విశ్వధరణిపుఁ డెపుడున్. ౭౫

అనుప్రాసము

క. ఇదు నెడఁ బ్రాసాక్షరములు-బడి తప్పక పాదపదవిభాగములఁ గడుఁ
బెడఁగైన ననుప్రాసం-బడరుం గబ్బముల నెల్ల నమరినతోడై. ౭౬

క. రుంద్రములు సాంద్రములు ని-స్తంద్రములును గుణము లెపుడు ధర సత్యహరి
శ్చంద్రునకుఁ జంద్రవంశ్యన-రేంద్రోర్జితమహిమునకు నుపేంద్రసుతునకున్. ౭౭

దుష్కరప్రాసము

క. పరువడిఁ బాదాదుల ను-చ్చరణాసహ్యాక్షరముల సమకూర్చిన దు
ష్కర మనియెడుప్రాసం బగు-సరసాలంకార మనుచుఁ జను సత్కృతులన్.

క. నుర్గయి విశ్వేశ్వరుగో-ర్దర్గళహతిఁ జన్నరిపుల న వినుతింపన్
స్వర్గవధూకుచకుంభ వి-నిర్గళదంబువులచేత నిర్మలు లగుటన్. ౭౯

అంత్యప్రాసము

క. మొదలిచరణంబుకడ శుభ-పద మయ్యెడివ్రాయి యన్నిపాదంబులకున్
దదనుండి మండనం బ-నది యంత్యప్రాస మనఁగ నమరుం గృతులన్. ౮౦

క. భూజనహితనయశీలున్-బూజింతురు నృపులు విశ్వభూమీపాలున్
రాజితకీర్తివిశాలున్-రాజేంద్ర చ్ఛత్రచామరశ్రీలోలున్. ౮౧

ద్వంద్వత్రిప్రాసము

క. క్రమమునఁ బాదాదులయం-దములను రెండు మూఁడు నక్షరములు చె
న్నమరిన ద్వంద్వత్రిప్రా-సము లనఁగాఁ బరఁగు వానిఁ జనుఁ దెలియంగన్. ౮౨

క. దానంబు పవిత్రకుశలని-దానంబు విశోధరాజ దత్తధనచయా
దానంబు గవులసా మ్మప-దానం బిత్తెఱఁగు విశ్వధరణీపతికిన్. ౮౩

క. శీలనమును దన్నవపరి-లాలనము నశేషశాస్త్రలాలితవిద్యా
ఖేలనము ధర్మధరణీ-పాలనమును విశ్వధరణిపాలున కొనరున్.

లళడబుక్రాంతప్రాసములు.

క. వలసినచో లళములు డల-ములు మఱి బుక్రాంతవర్ణములు ప్రాసము లై
యలవడు సత్కవికృతులన్-నిలుపందగు వానిఁ దెలిసి నియతప్రీతిన్. ౮౫

క. తాళము దాలము నాఁజనుఁ-జోడు జోడు నాఁగ సొంపగు నుగ్ర
వ్యాళి వ్యాడ వ్యాలము-లొలి న సమరూఢిఁ బ్రాసయుక్తిం జెల్లున్. ౮౬

తే. భీకరాకారుఁ డయ్యు సంగీకృతుండు
మేరుక్రోధుఁ డయ్యు ననాదృతుండు
పావనాత్మకుఁ డయ్యు బలావృతుండు
నాఁగఁ బ్రాసంబులకు సమానంబు లెపుడు. ౮౭

వృత్తములు

క. ఇది ప్రాసలక్షణం బిఁక-విదితంబుగఁ బింగళాహివిరచిత మగుచున్
బాదరెడు ఛందోగణ సం. పద యగు వృత్తప్రపంచపద మెఱుఁగఁ దగున్. ౮౮

క. ఆదట నక్షర గణ నో- త్పాదిత గణసంప్రవృత్తితంత్రముచేఁ గా
సోదరుఁడు గరుడునిం బ్ర- చ్ఛాదించుట ఛంద మనఁగ జగతిం బరఁగున్. ౮౯
క. ఇది లౌకిక వైదిక వా- క్పద మై షడ్వింశతిప్రపంచాత్మక మై
పొదలుం. దెలియఁగవలయును- ముదమున నభిధానరూపముల ఛందంబుల్. ౯౦
వ. ఉక్త, అత్యుక్త, మధ్య, ప్రతిష్ఠ, సుప్రతిష్ఠ, గాయత్రి, ఉష్ణిక్కు, అనుష్టుప్పు, బృహతి, పంక్తి, త్రిష్టుప్పు, జగతి, అతిజగతి, శక్వరి అతిశక్వరి, అష్టి, అత్యష్టి, ధృతి, అతిధృతి, కృతి, ప్రకృతి, ఆకృతి, వికృతి, సంకృతి, అతికృతి, ఉత్కృతి, అనం బ్రవర్తిల్లు; నందు నుక్తాదిచ్ఛందంబు లొక్కొ యక్షరంబునుండి యొండొంటికి నొక్కొక్క యక్షరంబుగా షడ్వింశాక్షరపర్యంతంబుఁ బెరుఁగు. అందు నుక్తాచ్ఛందంబునఁ బ్రతిపాదంబున నేకాక్షరం బై శ్రీ యను వృత్తంబయ్యె:

శ్రీ-శ్రీ-కే-యున్.

అత్యుక్తాచ్ఛందః పాదంబు ద్వ్యక్షరం బందు స్త్రీ యను వృత్తం బయ్యె:

స్త్రీరూ-పాయు - గారూ-పారున్.

మధ్యాచ్ఛందంబు త్ర్యక్షరం బై నారీవృత్తంబునకు జనకం బయ్యె:

నారీవృ-త్తారంభంబారు న్యా-కారం బై.

ప్రతిష్ఠాచ్ఛందఃపాదంబు చతురక్షరం బై

కన్యావృత్తము

పొత్తై మాగా-వృత్తిం గన్యా-వృత్తం బయ్యెన్-జిత్తం బారన్

సుకాంతివృత్తము (జగ.)

జగంబులదం-గున్ సుకాం-తి గల్పిత-ప్రగల్భతన్.

సుప్రతిష్ఠాచ్ఛందఃపాదంబు పంచాక్షరం బై

సుందరీవృత్తము (భగగ.)

సుందరి యొప్పుం-జెంది భగా నిం-పొంద నియుక్తిన్-గందుకలీలన్.

ప్రగుణావృత్తము (సగగ.)

సగణాసక్తిం-గగసంయుక్తిన్-బ్రగుణాఖ్యం బై-తగు నింపారన్.

అంబుజవృత్తము (భవ.)

ఇంబగు భకా-రంబును వకా-రంబును జుమీ-యంబుజ మగున్.

విచ్ఛందోధికారము

క. ఇం దుండియుఁ గరణీయ- చ్ఛందోవృత్తముల నర్థ సంక్షితములుగా
నొందింతు గ్రంథవిస్తృతి-క్రందునకుం గాక యర్థగౌరవ మొప్పన్. ౯౩

గాయత్రీచ్ఛందఃపాదంబు షడక్షరంబై

విచిత్రవృత్తము (యయ.)

విచిత్రంబునందుఙ్ - రుచించుఙ్ యయుంబుల్.

తనుమధ్యావృత్తము (తయ.)

ఒప్పఙ్ తయ యుస్తం- జెప్పం దనుమధ్యఙ్.

సురలత (సయ)

సురలతఁ జెప్పఙ్- సొరది నయంబుల్.

ఉష్ణిక్ ఛందఃపాదంబు సప్తాక్షరంబై

విభూతివృత్తము (రజగ.)

స్వస్తి సద్విభూతి దా-రస్థ జస్థగంబునఙ్.

మదనవిలసితము (ననగ.)

మదనవిలసిత-ప్రదములు ననగల్.

కుమారలలిత (జసగ.)

కుమార లలితకుఙ్-సమగ్రజనగముల్.

అనుష్టుప్ఛందఃపాదం బష్టాక్షరం బై

విద్యున్మాల యనువృత్తము (మమగగ.)

శ్రీలలఙ్ రాజిల్లుఙ్ విద్యు-న్మాలాఖ్యం బై మాగాసక్తిఙ్.

చిత్రపదము (భభగగ.)

చిత్రపదం బన భాగా-చిత్రయతిప్రలిపత్తిఙ్.

ప్రమాణి (జరవ.)

జకారముఙ్ రకారముఙ్-వకారముం బ్రమాణికిఙ్.

సమాని (రజవ.)

ఈసమానికిఙ్ రజవ-వ్యాస మొప్పగుం గృతులఙ్.

సింహరేఖ (రజగగ.)

ఈరజాగ్రగా నియుక్తిఙ్-గోరి సింహరేఖ యొప్పుఙ్.

బృహతీచ్ఛందఃపాదంబు నవాక్షరం బై

భుజగశిశుసృతమనువృత్తము (ననయ.)

భుజగశిశురుత మయ్యెన్-బుధా ననయ ములచేతన్.

హాలముఖి (రసస.)

కామితక్రియ హాలముఖీ-నామ మొప్పు రసనలచేన్.

భద్రకము (రనర.)

భద్రకంబు రనరంబులన్-సద్ర విశ్వనృపమన్మథా.

ఉత్సుకము (భభర.)

ఉత్సుక మా భభరంబులన్-మత్సరి మాన విమర్దనా.

క. ఇట నిం దీవల విశ్రమ- ఘటనలు కల్పింప వలయుఁ గబ్బంబుల నె
చ్చట నిలుపంగాఁ దగున-చ్చటఁ దగఁ బరికించి నిలుప శాస్త్రప్రౌఢిన్. ౯౪

పంక్తిచ్ఛందఃపాదంబు దశాక్షరం బై

రుక్మవతి యనువృత్తము (భమసగ, ౬.)

రుక్మవతిం జేరున్ భమసంబుల్-తిగ్మరుచిన్యగ్దీప్త గయుక్తిన్.

మయూరసారి (రజరగ, ౭.)

పద్మ నీరజంబు పై రగంబుల్-సర్వదా మయూరసారిఁ జెప్పన్.

మత్త (మభసగ, ౭.)

శైలక్రాంతిన్ మభసగలోలిం-గ్రాలన్ మత్తాఖ్యము గనుపట్టున్.

శుద్ధవిరాట్ (మసజగ, ౬.)

సక్తం బై మసజద్గ ప్రథా-రక్తిన్ శుద్ధవిరాట నాఁ జనున్.

పణవము (మనయగ, ౬.)

అందం బై మనయగముల్ సొంపిం-పం దప్పింపక పణవం బయ్యెన్.

త్రిష్టుప్ఛందఃపాదం బేకాదశాక్షరం బై

శాలినీవృత్తము (మతతగగ, ౬.)

రాకాధీశాకార రాజన్మతా గా-నీకప్రాప్తిన్ శాలినీవృత్త మయ్యెన్.

ఇంద్రవజ్రము (తతజగగ, ౮.)

ఈ తాజగానిర్మితి నింద్రవజ్రా-నీతాఖ్య వర్తించు వినిర్మలోక్తిన్.

ఉపేంద్రవజ్రము (జతజగగ, 5.)

ఉపేంద్రవజ్రాహ్వయ మొప్పనింపై యుపేంద్రపుత్త్రా జతజోక్తిగాలన్.

ఉపజాతి

ఈయింద్రవజ్రాఖ్య ముపేంద్రవజ్ర-శ్రయంబు గాఁగా నుపజాతి యయ్యెన్.

తోదకము (భభభగగ, 7.)

కామితభద్రయ గాయుత మైవి-శ్రామపుఁదోదకసంజ్ఞితఁ జెందున్.

రథోద్ధతము (రనరలగ, 7.)

రక్తిఁ జేర్చి రనరంబు పైలగం-బుక్త మైనను రథోద్ధతం బగున్.

చంద్రిక (ననరవ, 7.)

సలలితముఁ జంద్రికాహ్వయం-బలరు ననర వాంక మై కృతిన్.

స్వాగతము (రనభగగ, 7)

స్వాగతంబు రనభంబు గగాప్తిన్-సాగు విశ్వనృపనంద్రకులాఢ్యా.

శ్యేని (రవరవ, 7.)

శ్యేనికై రవంబు చెప్పి వైరవం బగానఁ జేము లెల్ల నొప్ప నెప్పుడున్.

వాతోర్మి (మభతలగ, 7.)

తద్వాతోర్మిన్ మభ తంబుల్ లగయుక్-సద్విశ్రామస్థితి సంధిల్లుఁ దగన్.

జగతీఛందఃపాదంబు ద్వాదశాక్షరంబు

భుజంగప్రయాతవృత్తము (యయయయ, 8.)

భుజంగప్రయాతంబు పొందు దారు నందం
బజస్రంబుగా నయ్యయాయంబు లొందున్.

తోటకము (సససస, 9.)

సరసంబయి సాససంభృతమై-విరచించినఁ దోటకవృత్తముగున్.

వంశస్థము (జతజర, 8)

జతంబులం జెంది నజంబు రేఫయుక్-నుతింప వంశస్థ మనుక్రమక్రియన్.

ఇంద్రవంశము (తతజర, 8.)

ఈతాజరాకల్పన నింద్రవంశకా-ఖ్యాతాఖ్య మయ్యెన్ బరగండభైరవా.

తోదకము (నజజయ, 8)

సలలిత మైన నజాయగణంబుల్-విలసిత తోదకవృత్తముఁ జెప్పున్.

ద్రుతవిలంబితము(నభభర,7.)

ద్రుతవిలంబితరూపితవృత్తిచేఁ-బ్రతతమయ్యె నభారగణంబులన్.

స్రగ్విణి(రరరర,7.)

స్ఫారితంబైయపారప్రశోణితో-సార మై స్రగ్విణీచారువృత్తం బగున్.

జలధరమాల (మభసమ,9.

మాద్యత్ప్రీతిం జలధరమాలాభిఖ్యం-బ్రద్యోతించున్ మభసమభద్రవ్యాప్తిన్.

ప్రమితాక్షరము(సజసస,9.)

అమలక్రియాస్ఫూర్తిఁ బ్రమితాక్షర మై-యమరున్ సజస్థసనయంత్రిత మై.

విశ్వదేవి(మమయయ,8)

మాయావర్గం బొప్పం గ్రమన్యాసవృత్తిన్
శ్రీయున్ భూభృద్విశ్రాంతిచే విశ్వదేవిన్

క. అకలంకయతిచ్ఛందో-ధికార మిది దీని నెఱిఁగి తెలియఁగవలయున్.
ప్రకటింతు విపులవృత్త- ప్రకరము ప్రస్తారసరణిరచనీయంబున్.

శా. ఛందశ్శాస్త్రవివక్ష సత్కృతిపరిష్కార క్రియాదక్ష స్వ
చ్ఛందక్రీడకురుప్రతాప కరుణాసంపన్న సల్లాప ని
ష్యందానందితసాధులోక భువనప్రఖ్యాతసుశ్లోక స
ద్వందారుక్షితిపాల పాలనకళాధారేయ ధైర్యోజ్జ్వలా.
రాజేంద్రచరిత్రద్వయ-రాజద్విజ యేందిరాభిరామైశ్వర్యా
రాజాన్వవాయవర్యా-రాజీవ కంబసూర్య రసికాచార్యా.

మాలిని

రథసరణి విశంకా రాజనారాయణాంకా
సభయరిపుశరణ్యా శశ్వదాసన్నపుణ్యా
సభికహితపదార్థా సర్వలోకాశ్రయార్థా
విధృతవిబుధనాథా వీరలక్ష్మీసనాథా.

గద్యము

ఇతి శ్రీమదుమారమణ చరణారవిందవందన గోవిందామాత్యనందన
వివిధబుధవిధేయ విన్నకోట పెద్దయనామధేయ విరచితంబైన
కావ్యాలంకారచూడామణి యను నలంకారశాస్త్రంబు
నందు ఛందోగణ వళి ప్రాస ఛందోధి
కార లక్షణ సముద్దేశం బన్నది
సప్తమోల్లాసము.

Kesari Printing works, Madras.

అష్టమోల్లాసము

ఛందస్సు

భ జ స య ర త మ న గ ల

U|| – |U| – ||U – |UU – U|U – UU| – UUU – ||| – U – |

గలము — లగము

U| |U

(గలమునకు హగణమనియు — లగమునకు వగణమనియు
నామాంతరములు.)

క. శ్రీవిశ్వేశ్వర విశ్వ-క్ష్మావల్లభివంద్యపాదకమల కమలభూ
దేవీకమలసితయశా-శ్రీవిదనుత రాయగండ గోపాలాంకా। ౧

౧౩. అతిజగతీచ్ఛందఃపాదంబు త్రయోదశాక్షరంబు—

అందుఁ బ్రహర్షిణీవృత్తము—(మ-న-జ-ర-గ-౮ యతి.)

ప్రావీణ్యప్రదయొనరం బ్రహర్షిణింబాఁ-గావించున్ మనజరగ ప్రజంబుధాత్రిన్

రుచిరవృత్తము—(మ-త-య-స-గ ౮ యతి.)

క్రమంబుతో జభసజగమ్ములిమ్ముగా-నమర్పఁగా రుచిరసమాహ్వయం బగున్.

మత్తమయూరము—(స-స-ర-స-లగ-౮ యతి.)

సంబోధార్థంబై విలసన్మత్త మయూరా
ఖ్యం బింపొప్పారున్ మతియాత్ర్యాత్త సగాప్తిన్.

మంజుభాషిణి—(స-జ-స-జ-గ-౯ యతి.)

సలయంబుగాఁగ సజసంబుతో జగం-బులు మంజుభాషిణికిఁ బొంకు నంద్రమై.

జలదము—(భ-ర-స-భ-గురు-౧౦ యతి.)

ఈభరసంబుల న్గురు లెక్కుచు నిం-పై భజియించె నేని జలదాహ్వయమా.

ప్రభాతము—(న-జ-జ-ర-గ-౮ యతి.)

మొదల నజారగము ల్ప్రభాతసంజ్ఞం-బొదవఁగఁ జేయు నపూర్వకల్పనోక్తిన్,

౧౪. శక్వరీచ్ఛందఃపాదంబు చతుర్దశాక్షరంబు

అందు వసంతతిలకవృత్తము—(త-భ-జ-జ-గ-గ-౮ యతి.)

స్థాపించినం దభజజంబు నగద్వ్యక విశ్వా-త్మ్యాప వసంతతిలకంబగు గానియుక్తిన్.

అపరాజితవృత్తము—(న-న-ర-స-ల-గ-౯ యతి.)

ననరసలగముల్ దనర్చిన సత్కృతిం-దనరఁగ నపరాజితంబు కవిస్తుతిన్.

వనమయూరము—(భ-జ-స-న-గగ-౯ యతి.)

నందయతితో భజసనవ్రజగగంబిం-పొందిి చదువ న్వనమయూర మగుధాత్రిన్.

సుందరము—(భ-భ-ర-స-లగ-౯ యతి.)

భారసవంబుల నొప్పఁ పద్మజవిశ్రమం-బారఁగ సుందరవృత్తమై బుధవర్ణ్యమై.

ప్రహరణకలితము—(న-న-భ-న-లగ-౮ యతి.)

ప్రహరణకలితంబయి ననభనవల్-బహువిధయతులం బ్రథఁ జెలు వడరున్.

భూనుతము—(ర-న-న-భ-గగ-౧౦ యతి.)

అందమై రనభగతి నంది గగంబుల్-పొందఁగాఁ బదగతిఁగని భూనుతమయ్యెన్.

౧౫. అతిశక్వరీచ్ఛందఃపాదంబు పంచదశాక్షరంబు

అందు మణిగణనికరవృత్తము—(న-న-న-స-౮ యతి.)

సరసత ననన సగణము లెసఁగం-గరియతిఁ గని మణిగణనికర మగున్.

మాలినీవృత్తము—(న-న-మ-య-య-౮ యతి.)

కరటివిరతి నామక్రాంతియాయుక్తితోడన్
మరగి తియగఁ జెప్ప న్మాలినీవృత్తమయ్యెన్

సుకేసరము—(న-జ-భ-జ-ర-౧౦ యతి.)

నజభజరేఫలం గదియ వచ్చు దిగ్యతిన్-సుజనమతి న్సుకేసరము శోభితంబగున్

మణిభూషణము—(ర-న-భ-భ-ర-౧౦ యతి.)

విశ్వభూప మణిభూషణవృత్త మనంజనున్-శశ్వదుక్తరనభారదిశాయతిఁగూడినన్.

మనోజ్ఞము—(న-జ-జ-భ-ర ౯ యతి.)

వరుస మనోజ్ఞమనంగ వచ్చు నజాభర-స్థిరగతిఁ బంకజభూయతిం బ్రతిపన్నమై.

౧౬. అష్టిచ్ఛందఃపాదంబు షోడశాక్షరంబు

అందుఁ బద్మకవృత్తము—(న-భ-జ-జ-జ-గ-౧౧ యతి.)

నభజజద్వయగకార సనాతన విశ్రుతిం- బ్రథవమై పరఁగు సత్కృతిఁ బద్మకవృత్తమై

ప్రియకాంతావృత్తము—(న-య-న-య-స-గ-౧౦ యతి.)

నయనయయుక్తిం దగసగణంబుల్ గురువొందఁగన్

నియతము దిగ్విశ్రమమును నెంచుం బ్రియకాంతన్.

చంద్రశ్రీ—(య-మ-న-న-ర-గ-౧౧ యతి.)

అగుం జంద్రశ్రీ వాహారవిరతులనాయత్తమైనం

బ్రగాఢంబై యొప్పున్ యమనసర బద్ధాగ్రగాప్తిన్.

మేదిని—(న-జ-భ-జ-ర-గ-౧౦ యతి.)

నజభజరేఫగంబునఁ దనర్చు మేదినీవృత్తజనికి మూలమ్మై దిగుదితిస్థ విశ్రమంబై.

౧౭. అత్యష్టిచ్ఛందఃపాదంబు సప్తదశాక్షరంబు

అందు శిఖరిణీవృత్తము—(య-మ-న-స-భ-లగ-౧౩ యతి.)

యమస్వద్విశ్రాంతిన్యమనసభవాలవ్రతగతిం

గవిశ్రేణీరక్తిన్ శిఖరిణియనం గాఁదగుఁ బ్రథన్.

పృథ్వీవృత్తము—(జ-స-జ-స-య-వ-౧౨ యతి.)

జసంబులు జసంబులన్ యవనివృత్తరూపంబులై

సొంపుగఁ బృథ్వీసమాఖ్యయగుఁ బూనవిశ్రాంతితోన్.

హరిణి—(న-స-మ-ర-స-వ-౧౧ యతి.)

హరిణి యనువృత్తం బయ్యెన్ శంకరాత్త యతిప్రథన్

పరినసమరేఫాక్రాంతోపేత స్థలగంబులన్.

మందాక్రాంతము—(మ-భ-న-త-త-గగ-౧౧ యతి.)

పొందంబంబై మభనతతగా భూషితంబై తనర్పన్

మందాక్రాంతాహ్వయమగు శివాముంవిశ్రాంతిచేతన్.

త్వరితపదగతి—(న-న-న-న-న-గగ-౧౧ యతి.)

త్వరితపదగతి యనఁగఁ దగు ననన నానా విరచితయు దశమయతి విలసితయు నైనన్.

నర్కుటము—(న-జ-భ-జ-జ-వ-౧౦ యతి.)

నజభజముల్ జవంబులఁ దనర్చిన నర్కుటక ప్రజనన మొప్పు దిగ్యతిని రాజకులాబ్ధిశశీ.

౧౮. ధృతిచ్ఛందఃపాదం బష్టాదశాక్షరంబు [యతి.)

అందుఁ గుసుమితలతావేల్లితావృత్తము—(మ-త-న-య-య-య-౧౧

స్వశ్రేయస్సిద్ధిన్ మతనయయయుతవ్యాప్తిచేఁ జర్మవాసో

విశ్రామం బొప్పుం గుసుమితలతావేల్లితావృత్తమయ్యెన్.

మత్తకోకిలవృత్తము—(ర-స-జ-జ-భ-ర-౧౧ యతి.)

మత్తకోకిలవృత్తమై దశమప్రవర్తితవిక్రమా
యత్తమై రసజాభరేఫలనవ్యమై కడు నొప్పగున్.

౧౯. అతిధృతిచ్ఛందఃపాదం బేకోనవింశత్యక్షరంబు

అందు శార్దూలవిక్రీడితవృత్తము—(మ-స-జ-స-త-త-గ-౧౩ యతి.)

సంబంధించి దిశేశవిక్రమముతో శార్దూలవిక్రీడితా
ఖ్యంబయ్యెన్ మసజంబులున్ సతతగాయత్తంబులై యుండినన్

మేఘవిస్ఫూర్జితవృత్తము—(య-మ-న-స-ర-ర-గ-౧౩ యతి.)

మృదువ్యస్తార్థంబై దినకరయతి న్మేఘవిస్ఫూర్జితాఖ్యం
బుదాత్తశ్రీఁ జేర్చున్ యమనసరరప్రోతగప్రాప్తిచేతన్.

చంద్రకళ—(ర-స-స-త-జ-జ-గ-౧౧ యతి.)

వ్యక్తరీతి రసాతజజగ్రాయత్తగకారనిరూఢిచే
సక్తదిగ్విరమంబున నొప్పుం జంద్రకళాహ్వయమై ధరన్.

తరలము (ధ్రువకోకిల)—(న-భ-ర-స-జ-జ-గ-౧౧ యతి.)

నభరసంబులు జాగవర్గము నచ్చి యీశ్వరవిక్రమ
ప్రభవమై తరలం బనంజను రాజనందశిఖామణీ!

భూతిలకము—(భ-భ-ర-స-జ-జ-గ-౧౧ యతి.)

భూతిలకం బగు భారసంబులఁ బొంది జాగము లుండినన్
భూతపతిస్ఫుట విక్రమంబున భూప విశ్వనరేశ్వరా!

౨౦. కృతిచ్ఛందఃపాదంబు వింశత్యక్షరంబు

అందు మత్తేభవిక్రీడితవృత్తము—(స-భ-ర-న-మ-య-వ-౧౩ యతి.)

మనమారం బగుసూర్యవిక్రమముగా మత్తేభవిక్రీడితా
హ్వానమయ్యెన్ సభరంబు లన్నమయవన్యాసంబులం జెప్పినన్.

ఉత్పలమాలావృత్తము—(భ-ర-న భ-భ-ర-లగ-౯ యతి.)

పద్మజయుగ్మతిన్ భరనభారలగంబులఁ జెంది పద్మినీ
పద్మవికాసహేతునకు పద్యము నుత్పలమాలయం డ్రిలన్.

అంబురుహము—(భ-భ-భ-భ-ర-స-వ-౧౩ యతి.)

భావభరంబులపై సభలొందుచు భానువిక్రమయుక్తమై
యీభువి నంబురుహంబనఁగాఁ జను నిందువంశనృపాగ్రణీ.

ఖచరప్లుతము—(న-భ-భ-మ-స-స-స-౧౧ యతి.)

నభభముల్ మససంబు లగాప్తి న్నాగవిభూషణయుక్తిగ
శుభదమై ఖచరప్లుత మొప్పు నోసుకులార్ణవచంద్రమా.

౨౧. ప్రకృతిచ్ఛందఃపాదం బేకవింశత్యక్షరంబు

అందు స్రగ్ధరావృత్తము—(మ-ర-భ-న-య-య-య-౭-౭ యతులు.)

మ్రభ్నాయ్యాఖ్యంబుగల స్తిమితరభనయయయామాత్రమై తాదిమాద్య
మ్రభృత్యాప్తిచేవిశ్వేశ్వరనృపతివరా స్రగ్ధరావృత్త మయ్యెన్.

చంపకమాలావృత్తము—(న-జ-భ-జ-జ-జ-ర-౧౧ యతి.)

నజభజజారవర్గము దనర్చి దిశాయతి నగ్ధయుక్తమై
బుధనుతిఁ జెంది సత్కవుల కింపుగఁ జంపకమాల యొప్పునన్.

లాటీవిటము—(స-స-స-స-మ-త-య-౧౨ యతి.)

ససనా మతయంబులు గానుయతి న్నాకంబై లాటీవిటవృత్తం
బసకం బెసఁగున్ రచించిన విశ్వేశా, చాళుక్యక్షితిపాలా!

నవమంజరి—(న-జ-జ-జ-జ-భ-ర-౧౩ యతి.)

తినర నజాజజభాగ్గకారయుతి త్రయోదశయుక్తిగ
వినుతి మాగు నవమంజరినాఁ దగువృత్త మింపెసలారఁగన్.

మణిమాల—(స-జ-స-జ-స-జ-స-౧౦ యతి.)

సరసన్ సజత్రితయము స్థిరస్థ సగణంబుతోడ నొనరం
బరఁగున్ దిగంతవిరతిం బ్రధానపదమై సళుక్యమదనా!

౨౨. ఆకృతిచ్ఛందఃపాదంబు ద్వావింశత్యక్షరంబు

అందు మహాస్రగ్ధరావృత్తము—(స-త-త-న-స-ర-ర-గ-౯-౭ యతులు.)

సకలక్షితీశ భూపా సతతనసరరా సక్తమై యగ్రగాప్తిం
బ్రకటింపన్ వంతిచెల ప్రమురయతి మహాస్రగ్ధరావృత్త మయ్యెన్.

భద్రిణీవృత్తము—(భ-ర-న-ర-న-ర-న-గ-౧౧ యతి.)

భారనత్రయంబు సురు యుక్తమై గిరిశవిశ్రమప్రకటమై
మేదిని నొప్పు భద్రిణికి నందు మేరునగధీర విశ్వనృపతీ.

మానిని—(భ-భ-భ-భ-భ-భ-భ-గ-౭-౭-౭ యతులు.)

కామిని సప్తభకారము తాల గకారముసై పరికల్పితమై
నేమముగా వడి నిల్పినఁ దిక్కులు నిల్పిన మానిని నిక్కముగన్.

తురగవల్గిత—(న-న-న-న-స-జ-జ-గ-౧౪ యతి.)

మెఱయ నననసజజగములను మేలుగా రచియించినన్
వెలయు మనుయతి వలనను దురగవల్గితంబను వృత్తమై.

౨౩. వికృతిచ్ఛందఃపాదంబు త్రయోవింశత్యక్షరంబు

అందశ్వలలితవృత్తము—(న-జ-భ-జ-భ-జ-భ-లగ-౧౩ యతి.)

నజభజము ల్భజంబులకు వచ్చి భప్లగయుక్తమై రవియతిం
బ్రజనితమైన నశ్వలలితంబు రాజకులదీప ధీజనను తా.

కవిరాజవిరాజివృత్తము—(న-జ-జ-జ-జ-జ-జ-వ-౮-౭-౭ యతులు.)

కలయఁగ నేకనకారమునుక్త జకారవకారనికాయవిర
గ్గళగతిచే నలరం గవిరాజవిరాజితవృత్తము రమ్యమగున్.

౨౪. సంకృతిచ్ఛందఃపాదంబు చతుర్వింశత్యక్షరంబు

అందు సరసిజవృత్తము—(మ-త-య-న-న-న-న-స-౧౦-౯ యతులు.)

చాళుక్యక్ష్మాపాలవరేణ్యా క్రియమతయనననినయుయుతనసల్
చాలై యింపై ప్రాలఁ దనర్పన్ సరసిజమగు నిలఁజవులకుఁ గుమర్తై.

క్రౌంచపదవృత్తము—(భ-మ-స-భ-న-న-న-య-౧౦-౮ యతి.)

ప్రాంచిత తేజఃకుంచితవైరీభమసభనననయపరిచితరీతిన్
అంచితమర్త్యం క్రౌంచపదాఖ్యం బనుగతహరిదిభయుగ నభిస్ఫూర్తిన్

౨౫. అభికృతిచ్ఛందఃపాదంబు పంచవింశత్యక్షరంబు

అందు సింధురవృత్తము—(న-న-న-న-స-భ-భ-భ-గ-౧౯ యతి.)

క్రమమున నననన సభభభగగణ క్రాంతివిదినాధిపవిక్రమమై
ప్రమదభరసలయభరితవిరచనన్ బంధురసింధురవృత్తమగున్.

భాస్కరవిలసితవృత్తము—(భ-న-జ-య-భ-న-న-సగ-౧౩ యతి.)

సారసహితయతి సంగతవృత్తి న్నంచితభనజయభననసగంబుల్
పారసకులజలరాశిమృగాంకా, భాస్కరవిలసిత మనవిలసిల్లున్.

౨౬. ఉత్కృతిచ్ఛందఃపాదంబు షడ్వింశత్యక్షరంబు

భుజంగవిజృంభితవృత్తము—(మ-మ-త-న-న-న-ర-స-వ-౭-౧౦)

ధీవైదగ్ధ్యశ్రీవిక్రాంతాదిగిభదళమపదవిరతిన్ భుజంగవిజృంభితం
బై విక్రాంతుల్ రైవాలం బెన్నఁగమమతననరగ పాటిన్తై లగసంయుతిన్.

మంగళమహాశ్రీవృత్తము—(భ-జ-స-న-భ-జ-స-న-గగ-౮-౮ యతి.)

శ్రీనిలయవిశ్వనృపశేఖరకృతస్తుతివశీకరణమంగళమహాశ్రీ
నా నెగడు సద్భజసనంబులతురన్ భజసనంబులు గగంబును దనర్పన్.

క. క్రమమున నిరువదియాఱై-యమరిన ఛందంబులందు నందంబులుగా
సముచిత సమవృత్తంబుల-సముత్కూర్చితి నెఱుఁగవలయుఁ జతురులు మతియున్. ౨

క. అలాగు గాక యుద్ధుర-మాలావృత్తములు నాఁగ మంజులతాలా
వాలములు నధికవర్ణవి-శాలమ్ములు నగుచుఁ బరఁగుఁ జతురుల కెల్లన్. ౩

అందుఁ జత్వారింశన్మాత్రాగర్భితపాదంబు త్రింశదక్షరంబు

లయగ్రాహి—(భ-జ-స-న-భ-జ-స-న-భ-య-౮ పైఁబ్రాసయతి)

పంచినయతిన్ భజసనంబులఁ బునర్భజస-నంబులధియంబులకదంబము లయగ్రా
హిం జెనుప్రసంబుధమతిం బరఁగుఁబ్రాసనికు-రుంబకము పాదముల నింపెసరుమానన్.

అట్ల చత్వారింశన్మాత్రాగర్భితపాదంబు చతుస్త్రింశదక్షరంబు

లయవిభాతియనువృత్తము—(న-స-న-న-స-స-న-స-న-న-స-గ)

నసననసనాకలితనసననసగంబుల వి-లసితతరపాదములఁబొసఁగునలు ప్రాలం
బ్రసరితములై యలరుఁ బసలయవిభాతియన-రసికులకువీనులకు నొసఁగుఁజవులింపై.

అట్ల చత్వారింశన్మాత్రాగర్భితపాదంబు సప్తత్రింశదక్షరంబు

లయహారి యనువృత్తము—(న-న-స-న-న-న-న-న-న-న.న-స-గ

౧౦ పైఁబ్రాసయతి.)

పదునొకఁడు నగణములఁ బొడలి సగణము గురువు
మృదులపదరచనఁ దగి యొప్పఁ బెరిప్రాలన్
ముద మొసఁగు సభల నని చనువుదురు కవివరులు
హృదయములఁ జతురతలు గదుర లయహారిన్.

అట్ల చత్వారింశన్మాత్రాగర్భితపాదంబు చతుస్త్రింశదక్షరంబు

త్రిభంగియనువృత్తము—(న-న-న-న-న-న-స-స-భ-మ-స-గ.)

లలినవననననములు సభమములు నతిసన యూక్తిఁ-జరింపం బ్రసరింపం బాటివహింపం
తెలుపుగ నవకలి నిలుపఁ గదగునెడ దలయుఁ ద్రిభంగి-సురక్తిం బదభక్తిం బ్రాసనియు

మఱియు ననియతపాదంబు - దండకము

కృతినాది నసహంబు లొండెం దకారంబు లొండెం బ్రకల్పించి యాపైఁ దనెల్లం దకార ప్రధానంబు గర్వాంతమై క్రాల నిచ్ఛానురూపావధిం జేర్చి నిర్మించుచో మించి తత్తద్గణవ్రాతముల్ వృత్త్యనుప్రాసధుర్యంబులై యర్థపర్యంబులై హృద్యశార్యంబులై సాధుసారస్యహార్యంబులై రీత్యలంకారవంతంబులై పుష్టిమంతంబులై యింపు లంకింత కింపొంపఁ గల్పింపఁగా దండకంబు న్నమన్నిండుగం బర్యె రాజేంద్రకోటీరకోటీతటీ నృత్యదాజ్ఞాగ్ర్యమాణిక్య విశ్వేశ్వరా విశ్వవిశ్వంభరాధీశ్వరా.

మఱియు నీవృత్తములు స్వస్థానార్థసమవృత్తములుఁ బరస్థానార్థ సమవృత్తంబులు నన రెండుతెఱఁగు లయ్యె నది యెట్లనిన:

క. ఛందోవృత్తంబుల నను-సందర్భము లిడఁపడఁగ సముచితనికల
చ్ఛందఃపాదంబుల సర-విం దప్పక యాభయరూప వృత్తము లయ్యెన్. ౪

క. స్వస్థానార్థసమములుఁ బ-రస్థానార్థసమములును రచనలచేన
గనూలత నిరుదెఱఁగై - సుస్థిరవృత్తములఁ గృతుల సొంపుల నింపున్. ౫

గీ. మొదలిపాదంబు మూఁడవయదియు నరుసఁ-దద్ద్వితీయచతుర్థపాదములు నట్ల
సమకపర్గంబులైన వృత్తములఁ జెప్ప-స్వపదజాతార్థసమవృత్త సంజ్ఞ నడరు.

నారీప్లుతవృత్తము

దానోదారశ్రీయుతా గానియుక్తిం-గానంగఁదాజస్థ గగప్రసక్తిన్
మానై చాళుక్యభూపాలగమ్య-స్థానంబు నారీప్లుత సంజ్ఞమయ్యెన్. ౭

రతిప్రియవృత్తము

ఖ్యాతిశ్రీమనజరగంబులుండఁగాఁ ద-న్గతంబులై జభసజగంబు లొందఁగా
వీతాఘప్రముదితవిశ్వ విశ్వభూపా-కృతిం దలంప నిది రతిప్రియం బగున్. ౮

అతిప్రతాపవృత్తము

సజసాగణావలిఁ బ్రసన్ననభా, గ్రజరపంక్తి నభిరామరూపమై
యజితప్రతాపచెలువారుఁ గృతి,న్విజయవిక్రమా విశ్వభూవరా. ౯

గీ. నలయుతఛందంబు పాదంబుఁ దొలుతనిలిపి-యాలఛందంబుపాదంబు నాల నిలిపి
మొలి గాడవెట్టి యీగతి నొనరఁ జెప్ప-చనఁ బరస్థానసమకార్థవృత్త మయ్యె. ౧౦

అంకమనోహరవృత్తము

చాళుక్యనృపాల తజానములం, గలయున్నసనాపరికల్పితమై
తులొప్పఁగ, జెప్పిన తుదినిలో,విలసిల్లు మనోహరవృత్తమనన్.

కోమలవృత్తము

సలలితరీతి నజాయగణంబుల్, చతుర్థ్యభూప జభసజస్థగస్థితిన్
మలయుచు నర్థసమర్థతచేత, న్వెలుంగఁ గోమల మనువృత్త మొప్పగున్. ౧౧

క. ఏకచ్ఛందోవృత్తా-నీకంబులు రెండురెండు నిలుపుదు రిష్ట
శ్లోకార్థంబుల నోలి వి-వేకులు స్వస్థానవిషమవృత్తంబులకున్. ౧౨

అందు అంగజాస్త్రమనువృత్తము

దానవకేంద్రో దారథమంబుల్, ప్రానిసగాప్తిం బొంపిరినోనన్
జానార నస్మసజంబు గస్థితిం-బ్రైనీషంజము నంగ జాస్త్రమై. ౧౩

వారాంగియనువృత్తము

చతుర్థ్యమంశాజతజల్ గగంబుల్-చెలంగి యర్థంబునఁ జెంది పిదిం
గ్రాలంగఁ దాయత్రిజగానియుక్తిన్-మేలయ్యె వారాంగి సమాహితాఖ్యన్. ౧౪

నదీప్రఘోష మనువృత్తము

భారరమున్మాగిఁ బ్రాసపేతంబులై-సరించుచుంచంజతజస్థరేఫలం
బరత్రిపాదంబులఁ బర్యనోప్పఁగన్-చిరంబుగా మాఁట నదీప్రఘోషమై ౧౫

క. అంవముగ నుపక్రాంత-చ్ఛందఃపాదంబు లౌల సాగినునికిఁ
చ్ఛందఃపాదంబులతో-నందఁ బరస్థానవిషమనువృత్తమగున్. ౧౬

అందు శ్రీరమణమనువృత్తము

ఆరభమువ్యాయత్తసగవ్యా-పారము నాదిమపాదము సెంపన్
జారుధిభాగగసంగతిచేతన్-శ్రీరమణంబని చెప్పిరి మూఁటన్. ౧౭

శరభక్రీడావృత్తము

చతుర్వర్ణాధారాయమనసరగవ్యాప్తినాద్య
ద్వితీయాంత్యాంఘ్రిప్రస్తుతిగతి నతిస్పష్టమైనన్
ఖ్యాతాసక్తిన్ మధనయయ తృతీయాంఘ్రినొప్పన్
బ్రతిప్రేమోత్పత్తిం బరఁగి శరభక్రీడ యయ్యెన్. ౧౮

సర్వపరస్థానవిషమవృత్తంబులలో పీనారచనయనువృత్తము

చాణక్యనయజ్ఞాతయసస్థగంబుల్-పీనారచనకొందు ధుమిందసనానంబుల్
శ్రేణీందజనస్థితభసవీవిత నియతిన్-రాణాల నెలవై భస నజరంబు లోలిగన్. ౧౯

క. ఛందః ప్రస్తారక్రమ-సంద్భృత్తంబైన వృత్తసంఘములో నా
ప్పందము లగుపాదంబులఁ-బొందింపఁగ విషమవృత్తపుంజము లమరున్. ౨౦

ఇది వివిధవిషమవృత్తలక్షణము

క. మాత్రాగణరచనలకుం-జాత్రములై నెగడి యాంధ్రభాషాకవితా
మిత్రములై రసభావా-మత్రములౌ జాతు లెఱుఁగ నుంచిరి కృతులన్. ౨౧

క. అందును గందంబులు నా-నందంబులు భుజసనలగణాఖ్యల చే నా
నిం దగు నెఱుఁగం బ్రాసము-మందుగ నిడి మూఁడు నైదు మూఁడు నైదున్. ౨౨

క. ఆదిమవర్ణము వళి నిడు-పై దొరకినఁ గుఱుచయైన నట్టుల తత్త
త్పాదాదుల నిలుపందగు-గాదిలిగాఁ జెప్పఁదలఁచు కందంబులకున్. ౨౩

క. నిడుదలగు పాదములకును-బడి వాలవగణము మొదల వలయుఁ నిలుప న
క్కడిలను గురువును మూఁడవ-యెడ నలజలలోన నొకటి నిడ జెడఁగపెరున్. ౨౪

క. ఇందుపుర బాణనగముల-కందువ జగణంబు నిలుపఁగాఁ గా దెపుడుం
గందములకు నార్యాదుల-చందం బధికంబు దానిఁ జనుఁ దెలియంగన్. ౨౫

క. కందము వర్ధంబులకుద-నందినగురు వుడుపఁ బత్త్య యగు నాఱవనాఁ
డెందిన జగణము లత్త్వముఁ-బొందిన నది గార్త్యయనఁగఁ బొసఁగుం గృతులన్. ౨౬

క. క్రమమునఁ బథ్యార్యార్ధము-లమరంగా విడుపడిన నది గాథాభే
దము గాఁగం బరఁగు బ్రపం-చము తెనుఁగునఁ జెప్పరంత్రు చతురులు కృతులన్. ౨౭

సీసపద్యలక్షణము

క. భావరసాలంకార-ప్రావిణ్యాంధ్రకావ్యఫణితులకును ర
మ్యావాలము లగుసీసగ-ణావలిలక్షణము తెలుఁగనగుఁ జతురులకున్. ౨౮

క. నలనగసలభరలిగణ-ంబులు నసపాంబులును నసఁగఁ బొలుపగు సీసం
బులు గీతులు వానఁగదా-చలవఱపఁగవలయుఁ గృతుల కందం బరయన్. ౨౯

క. ఒకగురువు రెండులఘువులు-నకలంకత సమము కాన హానములు పములో
నొకఁడొకఁడు విడుపడుచున్-వికటింపక చెల్లు నొక్కవృత్తము తక్కన్. ౩౦

క. అమరంగ విషమసీసము-సమసీసము లనఁగ రెండుచందము లందున్
బ్రమితమగు విషమసీస-క్రమ మెఱుఁగఁగవలయుఁ జతురకవిజనములకున్. ౩౧

గీ. హగణనగణంబు లేడు సర్వాంతమగుచు-విస్తరిల్లిన సుత్సాహవృత్తమయ్యె
దీనికువ గీతియొకఁడు సంధింప విషము-సీస మిత్తెఱఁగెఱుఁగట చెలువుమతికి ౩౨

ఉత్సాహము. ఓసరించుఁ బజ్జ లజ్జ లుజ్జగించు రాజులన్
వేసరించు గర్వపర్వవేషభూషితారులన్
వాసవానుకార వీరవర్య విశ్వభూప నీ
భాసురాసిధేనుకానుభావ మాహవంబులన్. ౩౩

విషమసీసపద్యలక్షణము

గీ. నడిదవర్పఁ బ్రాసవైభవం బలరార-నిట్లు గణనియూధి సెసక మెసఁగఁ
గీర్తి తాలిమధురగీతియొఁ బైఁగట్ట-వదయు విషమసీసమండ్రు కృతుల. ౩౪

సమసీసపద్యలక్షణము

గీ. వెలయుసమసీసములు పంచవిధములయ్యె-నరయ నవకలిసీసాహ్వయంబుఁ బ్రాస
సీస మక్కిలిప్రాససీసాఖ్యసీస-ము వడిసీస మక్కిలివడిసీసమును ననంగ. ౩౫

క. తనపాదంబుల నాలుగు-మొనసిన పైగీతిపాదములు రెండును గా
నినుమూఁడై సీసము దగు-జను నడుగులు వ్రాలు వళ్లు సరి యున్నిటికిన్. ౩౬

ఆవకలి సీసము

క. అలవడిసీసము పాదము-నలుతునుకలు చేసి మూఁటఁ నలనామగణం
బుల రెంటి రెంటి నిడి య-వ్వలితునుక సహంబు లిడఁగ వలయు న్వరుసన్. ౩౭

సీ. సాయంగాఁ జేఁదుల్యభూమీశ్వరులు దనతో సమిత్రులకు సత్త్వముండ
దానంబుచే నతిమానవదానవనాగు-లేర్పడ నక్కజఁ దెర్పుచుండ
క్షేమంబుచేత దుర్దొమ్మనసుహితులం బెంద సంతుష్టి నొందుచుండ
దండంబుచేత నుద్దండమాండలికులాష్ట్రప్రభ మాడల మోడియుండ
విశ్వవసురక్తిఁ జాళుక్యవిశ్వవిభుఁడు-నాలి నసుమతి లీలమై నేలననుచుఁ
జెప్ప నవకలిసీస మిట్లొప్పునండ్రు-ప్రాచి కావ్యకళావేదు లైనకవులు. ౩౮

ప్రాససీసము

క. సీసమునకు నాలుగడుగులఁ-బ్రాసము లిడి యోలి సర్వపంఖండములన్
భాసురముగ వళ్లు లనుపఁ-జెప్పిన నది కృతులఁ బ్రాససీసంబయ్యెన్. ౩౯

సీ. చక్రవాళాచల చంద్రకాంతములకు సంద్రాగ్ర్యత్వంబు చూపి చూపి
చక్రికిలోకసంచరగురుసంతసంబుల వెసఁ బాఱఁ జేసి చేసి
శక్రశిఖికంకరశంకరాచలశిఖ చాయదీధితులపైఁ జాఁగి జాఁగి
చక్రస్తనీఘనసాంద్రచందనరస చర్చలపైఁ గేలి సలిపి సలిపి
విక్రమప్రతాపవిభ్రమతమూర్తియై-విశ్వభూమివిభుని విశదకీర్తి
ప్రక్రమప్రసక్తిఁ బ్రసరించు నని చెప్పఁ-బ్రాససీస మనఁగఁ బరఁగు నెందు. ౪౦

అక్కిలి ప్రాససీసము

క. తుదిగీతి నాలుగడుగుల-నవలక ప్రాసంబు నిలిపి వళ్లింపారం
గదిరినఁ గరుఁకయొన్న-న్నది యక్కిలిప్రాససీస మనఁగాఁ బరఁగున్. ౪౧

సీ. క్రమయుక్తి విద్యల కందువ లెఱుఁగుచుఁ గవులనేర్పారసి గారవించి
సమరసంక్రీడనక్షమసుభటాటోప సంచారములకు నుత్సాహమూఁది
నమితాహితక్ష్మానాథులరాజ్యంబు నానాఁటి కొనర నున్నతముచేసి
ప్రముదితారాతుల భంజించి వేలుపుం బడఁతుల కింపారుపతులఁ జేసి
విమలకీర్తుల దిక్కులు విప్పనేర్చు-నమితవిభవుండు విశ్వేశచక్రవర్తి
సముచితంబుగ నని చాల సన్నుతింప-నమరు నక్కిలిప్రాససీసాహ్వయంబు. ౪౨

వడిసీసము

క. ఏపాదమునకు నైనవడి-యాపాదింపంగఁబడిరో నది ఖండములం
బ్రాపింపఁ జెప్పఁగ వడిని-రూపితసీసంబు నాఁగ రూఢికెక్కున్. ౪౩

సీ. గ్రహదంష్ట్రి సోఁకని గ్రహరాజు ప్రియురాలు కన్నంబు నేర్చినకల్పభూజ
ములఱుఁదూఁపులు కేల నంటని కందర్పుఁ డెమ్మచే నింకని యంబురాశి
కన్నులు పెక్కులు గల్గనియింద్రుండు కాఁకకేది వంగనికనకనగము
తనువర్తి క్రాలెడుధర్మదేవునిఁ గాపుఁ దాల్చినరాజువిద్యావినూతి
నయవిధుండు రాజనారాయణాఖ్యుఁడు విశ్వనాథుఁ డనుచు వర్ణనములు సేయు
పగిది నిట్లు కృతుల వడిసీస మన నొప్పు-నెసఁగు వైభవాలవాలమునను. ౪౪

అక్కిలివడిసీసము

గీ. సీసఖండంబు లిట్లు చెప్పి గీతి-ఖండములు రెంటి కొక్కఁడుగా నొనర్ప
నదియ యక్కిలివడిసీసమం ద్రుకృతుల-లక్ష్యములు చూచి యెఱుఁగుఁ డీలాగు లెల్ల.
క. సీసములకు గీతులకుం-బ్రాసములును వల్లెఁ గలయుఁబడి కవితల ను
ద్భాసిల్లఁ జూచు నియమ-న్యాసస్థితియుఁ గలుగుఁ జెప్పవలసిన చోటన్. ౪౫

గీతిభేదములు

గీ. ప్రవళి నాఁ బ్రసన్నపది నాఁగ గీతులు-సీసములను రెండు చెందుఁ దుదల
నాటవెలఁది యనఁగఁ దేటగీతి యనంగ-నాని పేళ్లు వేఱు వరుసఁ దెలియ. ౪౬

ఆ. సూర్యునగణములు రెండు నలనామ-కములు హగణపంచకంబుఁ గూర్ప
నాటవెలఁది యగును లంబునిఘులపట్ల-ప్రాలు వల్లెఁ జెంది పఱలెనేని. ౪౭

గీ. నగణమొక్కండు ఘటితనలనామకములు-రెండు నగణంబులును దుద రెండునాలు
గడుగులును దేటగీతికి నర్ధవిరతి-వలయు వల్లైన ప్రాసైన వరుస నిలుప. ౪౮

మేలనగీతి

గలము రెండునగణములును గలసి ప్రాస మెఱయఁ
జెలువు దోఁప నెత్తుగీతి వెలయుఁ గృతులయందు
నోలి నగణ మొండె హగణ మొండె నేడుచేసి
నాలుగడుగులందు నిలిపి నలువుదోఁప విరతి
నాలి పంచమస్థ యగుచు నచ్చెనేని యొప్పు
మేలనాభిధాన మైన మేలనగీతి కృతుల. ౪౯

తరువోజ

సలనామకంబులు నగణాంతములుగ నాలుగంఘ్రులయందు నాలుగఁ గూర్చి
నరులు మూఁడేసి వరుసలో నిల్పవలయు మూఁడవగణవర్గంబు మొదల
నిలుపంగ నివ్విధి నిర్మించి విశ్వ నృపతికి నిచ్చిన నింపుసొంపారఁ
సలకొని తగఁ బ్రాలు సంధించి కోటిఁ వరుసలచే సొంపునరఁ దరువోజ. ౫౦

ఇంద్రాదిగణలక్షణము

గీ. ఓలి రెండును మూఁడును నాలుగు గురువులకై నగణము లినసురాధిపేందు
గణము లక్షరోపకరణంబు లవి యాది లఘుగణంబు మొదలు లఘువునిలుప. ౫౧

సూర్యగణములు	ఇంద్రగణములు	చంద్రగణములు	
U I	I I I I	U I U U	I I U U I
I I I	I I I U	I I I U U	U I U I
	I I U I	U U I U	I I I U I
	U I I	I I U I U	U U I I
	U I U	U I I U	I I U I
	U U I	I I I I U	U I I I
		U U U I	I I I I I

* అక్షరలక్షణము

వ. ఇట్టి యంకుర రవీంద్రచంద్రాఖ్యగణంబులలోన సప్తగణకల్పనీయంబైన మహాక్షరంబు, షష్ఠగణకల్పనీయంబైన మధ్యాక్షరంబును, పంచగణకల్పనీయంబైన మధురాక్షరంబును, చతుర్గణకల్పనీయంబైన యంతరాక్షరంబును, త్రిగణకల్పనీయంబైన యల్పాక్షరంబు నానక్షరవృత్తజాతంబులు పంచవిధంబులం బరఁగు నందు ౫౨

---

* అక్షరలక్షణము.

మహాక్కరం బెట్టిదనిన

వారిజాప్తుండు పంచేంద్రగణములు వనజారియును గూడి వెలయుచుండ
నారయ రెండవనాలవచ్చోట్ల సర్వుండయు ననుం దనర్చుచుండఁ
గోరి యవ్వడిపంచమగణమునఁ గూడి మొదల నిలుపంగ నగు
సారమై ప్రాసవడి సప్తగణములు సాఁగ మహాక్కర మతిశయిల్లు. ౫౩

మధ్యాక్కరం బెట్లనిన

వరుసతో దేవేంద్రసూర్యాజిరవుల......
విరచించి నాలవపట్టు విశ్రాంతి సదనంబుచేసి
తరబడిఁ దప్పక చెప్పఁ దగునండ్రు మధ్యాక్కరంబు
కరవాలభైరవు పెంపు గణమట్ట్యమున నుతియింప. ౫౪

మధురాక్కరం బెట్లనిన

తరణివాసవత్రితయంబు ధవళభానుయుతి నొంద
నిరతి విశ్రాంతి నాలవనెలవున నింపుమీఱ
సరసమధురార్థములఁ జెప్పఁ జను మధురాక్కరంబు
వరుసఁ బంచగణములను వాలి కృతుల వెలయు. ౫౫

అంతరాక్కరం బెట్లనిన

కమలమిత్రుండు సురరాజగణయుగంబు-కమలమిత్రునితోఁ జెంది కందళింప
నమరుఁ బ్రావళ్లు వర్థంబునతిశయిల్ల-నముల నగునంతరాక్కర మద్రిసంఖ్య. ౫౬

అల్పాక్కరం బెట్లనిన

సుమనఃపతియుగము సోముండును-నెమకంగఁ బ్రావళ్లు నిండిమీఱ
గమనీయవిభవంబుగాంచునెప్పు-రమణీయ మల్పాక్కరము కృతుల.‡ ౫౭

షట్పది

సురపతులిరువురు సురపతులిద్దఱు-సురపయుగమ్ముతో సోముండును
బరువడిఁ జెప్పఁగ నొనరుదుగ షట్పది-సరిఁ బ్రాసములు దనరారంగను. ౫౮

చౌపద

భసగానలములపైని గరంబు-న్నసఁగఁగ మూఁడవచోడ విరమంబుం
బొసఁగినఁ జౌపదిఁ బొలుచు రసంబుం-గసవరముగఁ దగుఁగదప్రాసంబుల్. ౫౯

---

‡ ఇది గీతద్వయమువలె నున్నది.

త్రిపది

త్రిపదికి నొకయంఘ్రి నింద్రులు నలువురు
ద్యుపతులిద్దఱు సూర్యులిద్ద రొలయ్యుపతిద్వయార్కులు నాల ౬౦

ద్విపది - మంజరి

శక్రత్రయంబును సవితృండుఁ జార-విక్రీడితులు మృదుద్విపదికి నెపుడు
వళియుఁ బ్రాసంబును వలయు దీనికిని-వలదు ప్రాసంబంద్రు వరుస మంజరికి. ౬౧

షట్ప్రత్యయములు

గీ. నచ్చిప్రస్తారసంఖ్యా ననష్టములును-నొలనుద్దిష్టలగకరణాధ్వములును
ననఁగ షట్ప్రత్యయము లిందుఁదనరు వాని-నెఱుఁగ నేర్చుట ఛందంబు నెఱుఁగు నేర్పు

ప్రస్తారము

క. గురుపంక్తి నిలిపి మొదటను-గురువునకుం గ్రింద లఘువుఁ గొని దానిపయిన్
సరిచేసి పిఱుంద గురులిడి-పరువడి లఘ్వంతమైనఁ బ్రస్తారమగున్. ౬౩

సంఖ్యానము

క. గురుపంక్తి మొదల రెండిడి-వరుసను రెట్టింపఁ దుదకు వచ్చిన సంఖ్యా
పరిమాణము తచ్ఛందో-విరచితవృత్తములుగా వివేకింపఁదగున్. ౬౪

నష్టము

గీ. అరసి వృత్తసంఖ్య నర్ధించువో సరి-యైన లఘువు విషమమైన గురువు
గానుచు శేసి నొకఁడుగూడి యర్ధముసేయ-నవధి నష్టవృత్త మబ్బునంద్రు. ౬౫

ఉద్దిష్టము

క. వలసినవృత్తగణాళిమొ-దల నొక్కఁడు నిలిపి తుదకుఁ దగ రెట్టింపం
గలలఘువులపై లెక్కలు-నొలయఁగ మఱియొకఁడుగూడ నుద్దిష్టమగున్. ౬౬

లగకరణము

క. ఎక్కువ యొకఁడుగ వృత్తపు-టక్కరముల దొంతిపేర్చి యట మీఁదటిపై
యొక్కొక్కఁడ విడిచి యున్న-లెక్కలు గురులఘువిమిశ్రలిఖితగణంబుల్. ౬౭

క. ఆలెక్క లన్ని యున్న-వాలత లఘువులును గురువులును గలిగెడు వృ
త్తాలివని గలయఁ గూడిన-నోలిం దద్వృత్తసంఖ్యయును నొనఁగూడున్. ౬౮

అర్థప్రక్రియ

క. వృత్తసంఖ్యనిడుపువెడలుపు రెట్టించి - వానినొక్కఁడొక్కఁడు వరుస నెన్న
నెన్ని యయ్యె నన్ని యొసఁగు నంగుళు లవి - ప్రస్తరింప నిడుపు వరుస విప్ర.

శా. అందంబై శ్రుతిమూలమై విలసదుద్యత్సర్వలోకాశ్రయా
నందంబై సమవృత్తమై వివిధవర్గప్రాప్యమై సద్రస
స్యందంబై బహువిక్రమంబయి భవచ్చారిత్రముంబోలె ని
ఛ్ఛందశ్శాస్త్రము పర్వు నుర్వరను విశ్వక్షోణిపాలాగ్రణీ ౭౦

శా. కావ్యాలంకృతికల్పనక్షమకళాకల్యాణ కల్యాణపూ
ర్ణవ్యాపారసమృద్ధ యోద్ధవినమద్రాజన్య జన్యస్థల
క్రవ్యాదావళిగీయమానవిజయప్రారంభ రంభాదిరం
తవ్యస్త్రీసుఖవృత్తిసుందరసపత్నస్తోత్రపాత్రోదయా ౭౧

క. నిఘ్నాఖిలశోభన వృ-త్రఘ్నమహాస్త్రగవిభూతి రంజితజంఘా
దఘ్నారినస్యజయ ని-ర్విఘ్నోన్నదయసదనువినుత విశ్వాసనిధీ. ౭౨

మాలిని

స్తుతిహిమకరజూటా మాశ్రితత్వత్కిరీటా
ప్రతతగుణపరీటా పంసుధారానుకీటా
సితకరకులదీపా స్నిగ్ధబద్ధప్రతాపా
సతతలసదభీఖ్యా సర్వలోకాశ్రయాఖ్యా. ౭౩

గద్యము

ఇది శ్రీమగుమారుణ చరణారవిందవందన గోవిందామాత్యనందన
వివిధబుధవిధేయ విన్నకోట పెద్దయనామధేయ విరచితంబైన
కావ్యాలంకారచూడామణి యను నలంకారశాస్త్రంబు
నందు ఛందోగణ జన్మశుభాశుభ నిరూపణ విరవళి
ప్రాస ప్రపంచ లక్షణ సమవృత్తజాతికల్పన
వృత్తప్రత్యయాదిప్రస్తారాదిస ముద్దేశంబునం
సప్తమోల్లాసము.

నవమోల్లాసము

వ్యాకరణము

క. శ్రీవిశ్వేశ్వర విజయ-శ్రీవిశ్రీమహార్త్స్యబాహుశిఖర ఋత్తోక్తి
శ్రీవిశ్వగవ్యాకీస్తుతి-శ్రీవిభ్రమరాలయప్రసిద్ధవిభూతీ! ౧

క. భవవనమతి నూతిసుఖ-ప్రవణం బయినట్టి యంధ్రబంధురరుచిమ
త్కావితాస్పద మగుపలుకుల - వివరింతుం దెలియఁ దెక్కువిధములు జగతిన్ . ౨

క. యుక్తివిశేషము శబ్దం - బుక్తివిశేషంబు గాదు యోగ్యునకైనన్
యుక్తివిశేషము సాధ్యం - బుక్తివిశేషం బసాధ్య మూహింపంగన్. ౩

మ. విలసద్భావరసాద్యలంకృతులచే విఖ్యాతి గీర్వాణభా
షల శబ్దంబుల కన్నిమించితినము ల్పంధిల్లు నాచంద మై
నలియుం బ్రాసము వంటి శగ్గలములై వర్తిల్లు సత్కావ్యముం
దెలుఁ గందుం గవిఁ జెట్టలేమి యెదుపం దేఁగల్గునే మాం దిలన్. ౪

క. ధర శ్రీపర్వతకాళే - శ్వరదాక్షారామసంజ్ఞ వరలు త్రిలింగా
కరమగుట నంధ్రదేశం - బరుదారఁ ద్రిలింగదేశ మనఁ జనుఁ గృతులన్. ౫

గీ. త్రిలింగపదము తద్భవంబగుటచేఁ - దెలుఁగుదేశ మనఁగఁ జేటపడియె
వెనుకఁ దెనుఁగుదేశమును నంధ్రుకొందఱు - వ్యాస పంచకులఁ బరఁగుచుండు. ౬

గీ. తెలుఁగు దేశభాష తెలియఁ బ్రాహ్మణులోక - తెలియువలయు మించు తేటపడఁగఁ
దొడవు గాక పసిఁడిఁ దొడిగిన నొప్పునే - కనక మింట నెంత కలిగెనేని. ౭

గీ. విశ్రుతులు హేమచంద్రత్రివిక్రమాదు - లొనరఁ జూపిరి ప్రాకృతంబునకుఁ బ్రోవ
నంధ్రభాషయుఁ బ్రాకృతాహ్వయము కాన - వలయుఁ దల్లక్షణంబులు వరుసఁ దెలియ.

క. స్వరములు నచ్చులు ననఁగా - నరయ నకారాదిసంజ్ఞ నయ్యక్షరముల్
దిరముగ హల్వ్యంజనములు - వరుసఁ గకారాదిపంచవర్గాక్షరముల్. ౯

క. యరలవ లంతస్థలు నా-నురవగు శషసహలు పోలుచు నూష్మ లనంగాఁ
బరువడిఁ బ్రయోగములతోడ - విరచింపుదుఁ దెలియువలయు వీనిఁ దెలుంగుల్. ౧౦

క. భువిలోఁ దత్సమమును దద్భవమును సహజాంధ్రదేశభవమును దేశ్యో
ద్భవమును గ్రామ్యము నాఁ బంచవిధములై తెలుఁగుఁబలుకుజాతము పరఁగున్. ౧౧

తత్సమలక్షణము

గీ. పరఁగ సంస్కృతంబుపైఁ దెనుఁగువిభక్తు లనుపఁబడి పొసంగి యుండెనేని
తత్సమంబు నాఁగఁ దగునంద్రు సుకవులు – తద్విహీనకావ్యతతియు లేదు. ౧౨

చ. పరమవినీతిమంతు లగుపార్థివకోటికి విశ్వమేదినీ
వరుఁడస న్నాగ్రహంబుఁ జిగవైరము సత్యవిహీనవృత్తమున్
బిరుసమదంబుఁ గైతనము భేదవిధానము దుర్గయంబు ను
త్సరమును వర్జనీయ మనఁ దత్సమమై నను సంగ్రహభావకున్. ౧౩

క. వదలక సిద్ధాక్షరములఁ – గూడివినప్గములఁ గూలిసోఁ బలుకఁగ న
ర్థదమై ప్రాకృతనిభ ముగు – నది తద్భవపదము నాఁగ నభినుతి సెయ్యెన్. ౧౪

సీ. యజ్ఞంబు జన్నంబు యత్నంబు జతనంబు చంద్రముఁ డనుపేరు చందమామ
యోధులు జోదులు యోగులు జోగులు భేదంబు బిందంబు పృథివి పుడమి
విష్ణుండు వెన్నుండు వెజ్జు నా వైద్యుండు పుస్తంబు పొత్తంబు ప్రోడ ప్రౌఢ
కుబ్జుండు గుజ్జుండు కుక్క కుర్కురము శయ్యయు సజ్జ నా జాది జాతి
యనెడు పల్కులు తద్భవాఖ్యయము లండ్రు–వీని నిన్నిటి నెఱిఁగి వివేకబుద్ధిఁ
గబ్బములు చెప్పుకవులచక్కదనము మెచ్చు–విపులవిద్యుండు చాళుక్యవిశ్వవిభుఁడు. ౧౫

దేశ్యలక్షణము

క. శ్రేయములై బహుదేశా–నేయములై చక్కఁదనము నెఱపనములునై
యాయానెలవులఁ గవులకుఁ – దీయము లగుపలుకులెల్ల దేశ్యము లరయన్. ౧౬

సీ. వాలాయ మాలంబు వంగడం ముంగడ సోలంబు చొక్కులు సోయగంబు
విన్నన్ను నెన్ను వావిరి నంతి వాగెంగు డెందంబు డిప్పాడి డిల్లపాటు
నెమ్మోము నెత్తమ్మి నెలఁత క్రొన్నెల కొమ్మ లావడి మొత్యార మారజంబు
పొక్కుడు నెవ్వఁగు పొచ్చెంబు మచ్చిక యక్కజం బచ్చెరు వక్కు నిక్కు
వెలఁది చిగు రెల్లి వేనలి వేనవేలు – నాఁగఁ జనుశబ్దములు దేశినామకములు
వీనఁ జెప్పినకవితల వినుచు మెచ్చుఁ – జారుతరకీర్తి విశ్వేశచక్రవర్తి. ౧౭

అచ్చతెలుఁగు లక్షణము

క. ఈ మాఁదు తెలుంగులలో - నేమిటనున్ దొరలకున్న నెల్ల జనులకున్
లో మిగులఁ దెలుపడియెడు - నా మాటల యచ్చతెనుఁగు లన నెగడొందున్. ౧౮

వ. ఎనుములు గుఱ్ఱము లావులు దవ్వు లెద్దులు బంతులు పంతు లుప్పు ప
ప్పనములు గొల్లలాముదము లాకులుఁ బోఁకలు నేయి నూనె యే
వుఁదల శనుసొంపు విశ్వవిభు ప్రోల నవం బగ విన్నవారికిన్
మనమునఁ గేరుగాఁ దెలియనాటలు యచ్చతెనుంగు నాఁ జనున్. ౧౯

గ్రామ్య లక్షణము

క. ఈసడములు గోగడములు - గా సగలిసకలు నైనకట్టెఁడిపలుకుల్
భాసిల్లు గ్రామ్యములు నా - హాసోక్తులఁ దెగడుచోట నవియును నొప్పున్. ౨౦

సీ. ఊసలు వేసలు చేసాలు దోసాలు నోసలు వేవాలు గాసడాలు
బోండలు సుద్దలు బొక్కలు కుండలు గంతలు మొదలైన కారకములు
దాని గొంచారమ్మ కీని గొంటూ బోకు మేనూను నీవూను యేగనలయు
పాడేము సఁనేము పైలురా గాపేను నాపేవు సేసేవు సేసిరాసు
మనెను క్రియలును మొదలైన యట్టి గ్రామ్య-
శబ్దములు శబ్దములు గాఁగఁ జనవు మెఱసి
కవుల మనుకోను నయ్యార్యకవుల కైపు
వినిన నగకున్నె చాళుక్య విశ్వవిభుఁడు. ౨౧

తత్సమశబ్దపరిజ్ఞానము

గీ. వెలయు సంస్కృతంబు తెలిఁగించు తెలుఁగు సం-ధులు విభక్తి ప్రత్యయ విధులు సమాస
తద్ధితములుఁ గ్రియలు తనుభంగి నెఱిఁగింతు - నమరశాస్త్రసరణి ననుసరింప ౨౨

అజంతప్రకరణము

క. నిడు పురుషవలయు సంస్కృత-మెడపక లింగములు మూఁడు నేకాక్షరముల్
విడిచి యజంతాదుల కీ-నడక యశేష్యప్రయోజనము తెనుఁగునకున్. ౨౩

క. బిందువిసర్గంబులు గడ-నందిన హల్లులను దక్కి యాంధ్రవిభక్తుల్
పొందుగ సంస్కృతపదముల - ముందటికిని నిలుప నంపముగఁ దెనుఁగయ్యెన్. ౨౪

క. స్థావరతిర్యక్ప్రదములు - దేవమనుష్యాదికములుఁ దెనిఁగించునెడన్
వానికి నజంతములకుదఁ-గావించు ముకారమును డుకారము ననికిన్. ౨౫

ఆ. దానకల్పకుజము దర్పోగ్రసింహమ్ము — రజనికరుఁడు కాంతి విజయుఁ డాజి
దనర విశ్వనాథుఁ డన నకారాంతశబ్దములఁ దెనుఁగుపఱుచు భంగులయ్యె. ౨౬

క. రవి యరితిమిరాపహతిం — బవి పరగిరివిహతి రసవిభావప్రతిభం
గవి విశ్వేశ్వరుఁ డనఁగా — భువినీద్వయమునకు నిదియుపో తెనిఁగింపన్. ౨౭

ఆ. ఇల నకారాంతపదములఁ దెలుఁగుసేయఁ — గడ వుకారంబునుండు డుకారముండు
రాజనారాయణుఁడు నృపప్రభు వనంగ — విశ్వనాథుండునృపులకు విభుఁడనంగ.

క. మనుకటుపటుశబ్దాదుల — నొనరింప డుకార మెపుడు నుండదు కవిలం
దెనిఁగించి చెప్పుచోటం — దనరు వుకారంబ యర్థదాయక మగుచున్. ౨౯

ఆ. మనువు ధర్మశాస్త్రమతమున మిక్కిలి — కటువు విదురవినుతి కర్ణములకుఁ
జాలఁ బటువు ధరణి సంగీతసాహిత్య — పరణి విశ్వనాథచక్రవర్తి. ౩౦

క. వెలయ ఋకారాంతపదా-దులఁ దెనుఁగుగఁ జేయుచోటఁ దుదినిడుపులు గు
ర్జులు సేయందగు నృపులకుఁ — జలుక్యపతి కర్త భర్త సంహర్త యనన్. ౩౧

క. స్త్రీలింగంబుల నిడుపులు — వాలాయము నడుపఁ దెనుఁగువచనము లగు నం
దాలోల స్త్రీ హ్రీ శ్రీ-ధీ లనులపితములు దక్కఁ ద్రిక్కనపల్లన్. ౩౨

క. స్త్రీలకు మదనుఁడు విజయ — శ్రీలకు రఘురాముఁ డెపుడు హ్రీలకు నుచితా
వాలము నిజపాలితధా — ధీలకుఁ దగుపదము రాజదేవేంద్రుఁ డిలన్. ౩౩

క. శ్రీవిష్ణువర్ధనాఖ్య — క్ష్మావరుభూవిరవపుడును మాకు నెనంగా
భావను నేకాక్షరశబ్దావలి యప్పలుఁగ నొకరుఁ డంటకయున్నన్. ౩౪

క. వనితా యనుచో వనితయు — జననీ యని పలుకుచోట జననియును వధూ
యనుచోట వధువు తెనుఁగున — జను నాయీయూలుదుదలఁ జను పలుకులకున్.

క. ఐకారాంతము లౌకా,రకారాంతములుఁ దెనుఁగు లైనప్పుడు పూ
ర్వాకృతితోడన యుండును — నోకారాంతంబుపై బహుత్వము నొందున్. ౩౬

క. రై వరఁగును నడుగోవున — గోవులు విదుకంగ గ్లానిములనృపతులు ధ
ర్మావిమ్క్రుతిఁ బహయుదు రనఁగా వెలయుఁ గవిప్రయోగగతిఁ దెలియంగన్.

వ. ఇది యజంతంబులు తెనిఁగించు తెఱం గింక హలంతవిధియు నెఱిఁగింతు. ౩౮

హలంతప్రకరణము

క. భూభుగ్విరాడ్వరంబులు — శోభితముగఁ దెనుఁగుపఱుచుచోఁ దుదపొల్లౌ
ప్రాథమికవర్ణములగు — భూభుజులు విరాజు లనఁగఁ బోలుపై యునికిన్. ౩౯

క. బలవన్మతిమత్పదముల - గలుగున్న నకార మెడలుఁ దగఁ దెలుఁగగుచో
బలవంతుఁడు మతిమంతుఁడు - చతుర్గపతి యనఁగ సర్వశాస్త్రములందున్. ౪౦

గీ. ద్విట్పదంబు వేదవిత్పదంబును దిక్ప-దమును బూర్వవర్ణ తను ధరించు
విద్విషుండు నాఁగ వేదవిదుండనఁ - దూర్పుదిశ యనంగ నేర్పరింప. ౪౧

క. చేయు నకారాంతముల దు-కారముఁ దెనిఁగించుచోటఁ గతినాత్ముఁడనన్
దారుణాత్ముఁ డనంగను - మేరుమహీధన్వుఁడన నమృతధాముఁ డనన్. ౪౨

గీ. వలసిన పుంసు శర్మవర్మశబ్దంబుల - పైదుకార మెక్కుఁ బాసిపోవు
రామశర్ముఁ డనఁగఁ గామవర్ముఁడనంగ - వసుధశర్మ యనఁగ వర్మ యనఁగ. ౪౩

సంధిపరిచ్ఛేదము

వ. ఇది సంస్కృతపదంబుల కాంధ్రీకరణం బింక నజంతహలంతసంధు లనంగ రెండు దెఱంగు లయ్యె నందు నజంతసంధి యెట్టి దనిన. ౪౪

గీ. ఆదేశద్వాంతవర్ణంబు సంస్కృతశబ్ద-ములు ద్విపర్ణంబులతోఁ బూనఁ బొత్తుచేయ
సంధి యగుఁగాక క్రియాపంగతములు - పెక్కురూపంబు లవి గానిపింపుఁ దెలియ.

గీ. తెలుఁగుఁబలుకులు బలిగాఁగ దివిజభాష-లమరఁ దెనిఁగించినప్పుడు నచ్చుతోడి
వ్యక్తులై యుండునయ కాని నాతితోడి - వర్గ వర్ణక భావంబు వలను గాదు. ౪౬

క. అచ్చులుడియుచ్చు పట్టున - వచ్చి యకారంబు నిలుచు వలసినచోటం దా
నచ్చయి యిత్వోత్వంబులఁ బొచ్చు బ్రచితార్థవాదనూచక మగుచున్. ౪౭

క. వేయిచ్చుట యావులయెడ - కీయుమనుపమ మురుల యాలము సిదుములయులయం
బాయక యేలుట యేచుట - యీయధిపతి కొనరు నాఁగ నవి లక్ష్యంబుల్. ౪౮

క. పోయితి వపుడప్పుడునీ-వీయని కేతెంచి చేయు మేయు మనంగాఁ
బాయక యేయేయనఁగా - నీయంధియుముఁ జెల్లుఁ గ్రియల నిడ నొక్కచోన్.

గీ. ఒనర సంబుద్ధి నోతండ్రి యనఁగ నోతఁ-డనఁగఁ బూనిన వీని కవర్ణమగున
యర్థమిమ్మమ్మ కొమ్మమ్మ మనెడుచోట-నూఁదు చెప్పఁ దెనుఁగున కుచితమరయ.

గీ. అట నుకారాంతషష్ఠిపై నచ్చు మొదల - నొనరఁ బొల్లు నకారంబు యుండవలయుఁ
బోతునూ రేతుసాలు నాఁబోలుఁగాని - వగియుఁబోతూరు సేతాలు నాఁగఁ జనదు.

గీ. అచ్చుకారాంతషష్ఠిపై నడఁగుఁ బోడిము - నింటి దెంటిది యనఁ జెల్లు నల్లకడల
వర్ధి దర్ధి ది యననొప్పు నంధ్రకవితఁ - గవులయనుమతి నిదియును గానవలయు. ౫౨

క. అచ్చులపై హల్లుండిన - నచ్చుండినఁ దద్ద్వితీయ కపుడు నకారం
బచ్చోటి హల్లులుండిన - మచ్చికమైఁ బోవు నచ్చు మతియుక్తిఁ గృతిన్. ౫౩

క. భువి సైనికగంటి ని కగు-ఋవునకు సంధునకు బిరుదదూరునకారం
బివి అంతంబులపైనిం - దవిలిన బహువచనయుక్తిఁ దనరకయున్నన్. ౫౪

క. ....
.........ంటికి సంధినకారం - బంటు యసన్మార్గమునందు భ్రాంతిములన్. ౫౫

క. నిడుపున జకారభావము - పడసియు హ్రస్వమున నల్లపట్టున నత్వం
బడరు నకారపుఁ బొల్లకు - నిడఁ దగుఁ బూర్వప్రయోగ మెఱిఁగి కవీంద్రుల్. ౫౬

క. సేను బనరింతు నీవలెఁ - గానము విశ్వావనీశు కడ నును సేసిం
దానాకును నభిమతి మను - నానసుఁ గా సేను సేను గా సేకొక్కిన్. ౫౭

సీ. అచ్చు పరమైనపట్టునఁ బ్రాణిపదము - కర్మమగుచోటఁ దిక్కు నుకారయుక్తి
వానికొనరు నకారభావమున దాని - ననుచరింపుదురు కవిత్రయానుమతిని. ౫౮

క. రిపు నోర్చె రిపుని నోర్చెను - రిపునాజి జయించె నుగ్ర రిపుని జయించెన్
నిపుణతఁ జళుక్యవిశ్వ-భుపుఁ డనఁగాఁ దెనుఁగుసంధి తెలుఁగావ్యములన్. ౫౯

సీ. తద్ద్వితీయావిభక్తిపాంతలఁ జరించు - కద్దిగల సున్నసోఁకునఁ గటతపలు
గజడదబలగు నూఁదుటగలుగుఁ గవుల - యనుమతిగాన నొక్క యనసరమున. ౬౦

సీ. జడులఁగరుణించుఁ జతురులఁ జాలఁ బ్రోచు - వాజిపసకాయసంబున నేమి సేయు
భటులఁ బనియించుఁ బ్రజలకుఁ బాటినపు - శ్రీ స్వామి యందు చాళుక్యచక్రవర్తి.

క. అలఁతులఁ గుదిహల్లులకును - నలనపెహామమున నుండి యచ్చోటులచేఁ
బలుమఱుఁ దేలుచు నూఁదుచు - నిలనిల్లుల గలుగు లక్ష్యవిధి నెఱుఁగఁదగున్. ౬౨

క. తనుఁ బొగడుఁ దిమ్మఁ బొగడును, - జనుఁడు జనుండనఁగఁ దన నుఁజాడలఁగలుగున్
మనవాఁడు వీఁడు వాఁగాఁ-జను నిడుపులు పలప దూఁది సత్కృతకోటన్. ౬౩

క. మొల్లమ్ముగ నల్లెపలను - హల్లులపై నిడుపు లగుచు నాయీయేయో
లుల్లసితాకృతి నిలుపం - జెల్లుం బ్రబన్ధునయవిశేషములందున్. ౬౪

క. రారా నాగారీ ము-స్సారే కర్ణాటదాత చిత్రపదాన్యా
దారత విన మందిలు నట - పోరో విశ్వేశు వేడ బుధులన నపుడున్. ౬౫

క. రుచిరముగఁ బిలుచుచోటను - బ్రచురంబుగఁ బ్రథమపొంతఁబడియుండెడున
క్కచటతపంబుల పట్లను - బ్రచురించును గసడదవలు పరిపాటిమెయిన్. ౬౬

గీ. విశ్వవిభుఁడు గడిది వీరుండు సతురుండు - డక్కుద్రిక్కు లేని చొక్కులాఁడు
సత్త్వనిధుఁడు పరవిదారణశీలుండు - ననఁగఁ దెనుఁగు సంధి యలరునిట్లు. ౬౭

క. కులు రునులను నీవర్త తి-తులు నొదలుగఁ గొన్ని గొన్ని తునహల్లులతోఁ
గల మూనెడఁ గూడు విడుచుం - దెలుఁగునకగుసంధి దీనిఁ దెలియఁగవలయున్. ౬౮

గీ. వేడ్కు వేడుక ప్రేల్మిడి ప్రేలుమిడియు - మార్మలసెమ ఋములసెనుమాన్యమాన
ప్రము విరోధము సంక్రాంతిఁ బోలుచునట్టి - సంధిలక్షణ మెంతయుఁ జను నెఱుంగ.

క. ఇది సంధిక్రమమనియుఁగఁ - దను విభసంధానవిధులు దెలుఁగుఁ జిలన్
నిడితవిభక్తులగతిఁ జె-ప్పెదఁ దెలియన్వలయుఁ బూర్వపుసత్కృతసరణిన్. ౭౦

విభక్తి ప్రకరణము

వ. ప్రథమయు ద్వితీయయుఁ దృతీయయుఁ జతుర్థియుఁ బంచమియు షష్ఠియు సప్తమియు సంబోధనంబును నన నెనిమిది తెఱంగుల విభజింపం గారణంబు గాన విభక్తులనం బరఁగుఁ దత్ప్రకారం బెట్టి దనిన. ౭౧

క. తెలుఁగునం బ్రాకృతభంగిన-బలికెడుటచే నేకవచన బహువచనపదం
బులకాని ద్వివచనంబులు-గలుగవు తత్ప్రియులఁ గారకంబులయందున్. ౭౨

క. ముకులు లుఁగలుగుశబ్దము-లవరుం బ్రథమావిభక్తు లవి కర్తలగుం
గను నొసఁగు నిష్టములు ధరఁ-బొసెమినకల్పకము విశ్వసూవిభుఁ డనఁగన్. ౭౩

క. నువిషర్ణంబులు గుది నొం-దిన కర్మపుఁబదము దా ద్వితీయ యనంగాఁ
జనుఁ జాటుకృసర్ప్రతి-ష్ఠుని పిశ్వేశ్వరుని సిరులు వొందు ననంగన్. ౭౪

క. చేత నను పలుకు గుదవఁ బ్ర-తీపిం బడు నేని యది తృతీయ యగుం బ్ర
ఖ్యాతంబుగ విశ్వేశ్వరు-చేతం బ్రభవిల్లు నెల్లసిద్ధు లనంగన్. ౭౫

క. పలుకులతుదఁ గై శబ్దం-బలపడి నిలిచినఁ జతుర్థి యగు విశ్వనుహీ
లలమనకై యలఘునకై-చెలువారం గృతులు కవులు చెప్పుదు రనఁగన్. ౭౬

క. పదముతుద వలన నని యొదు-పద ముండినఁ బంచమీవిభక్తియు ప్రవ్వ
ప్రపదరుఁ డగు విశ్వవిభుపర-మదనువలనఁ దొలఁగు సకులవ్యానం బనఁగన్. ౭౭

క. అమరి కుశబ్దము పాదాం-తమువం దున్న ని షష్ఠితప్పదు విద్యా
సముదయము విశ్వవసుధా-రమణునకుం బొలుచు నిల నిరంతరము ననన్. ౭౮

క. పలుకుతుద నందు నను న-ప్పలు కుండిన సప్తమీవిభక్తియగు న్వి
శ్చలితచతుర్దశవిద్యా-విలసనములు పొలుచు విశ్వవిభునం దనినన్. ౭౯

గీ. ప్రథమగావించు మొదలను బాయఁ బెట్టి-కట్టెదుగఁ బల్కు సంబుద్ధి కడుఁదనర్ప
విక్రమార్క చాళుక్యవిశ్వభూప-పటుగుణావాల గండగోపాల యనిన. ౮౦

క. కారి ముకారముమీఁద డు-కారముపట్టునను దగ లుకారము నిడఁ జెం
పారుఁ బహువచనంబులు-హారము లంగములు విబుధు లమరు లనంగన్. ౮౧

క. కడల ముకారడుకారము-లుడుపఁగఁ బను వచ్చు తెనుఁగుటుక్తులయందుం
గడ గడలు గొడుగు గొడుగులు-బడుగు బడుగు లేకవచనబహువచనములన్. ౮౨

క. చింతింపఁగ నివ్విధిని హ-లంతంబులు చెల్లు నిలఁ బ్రగల్భాంతులు శ్రీ
మంతులు ధీమంతులు గుణ-వంతులు భూభుజులు వైరివర్గవిదు లనఁగన్. ౮౩

క. ధర వాలుమీఁదిడుత్వము-పరువడి రుత్వంబునొందు బహువచనము బా
లురు భూపాలురు కరుణా-పరిలోలు రనంగఁ దగునుదాహరణంబుల్. (?) ౮౪

గీ. వాఁడు వీఁడను నవి బహువచనములను-వారు వారలు వాండ్రును వీరు వీండ్రు
వీరలును నాఁగ నెందును విస్తరిల్లు-గాఁడునకు గారు గాండ్రును గలుగు నండ్రు. ౮౫

గీ. కాలును నేలను మ్రానును గాల నను నివియెల్ల-బహువచనోక్తిఁ బరఁగునట్టు
వెలయఁ దత్పదములఁ గలు జనియించుఁ బై-వరుస నచ్చు తెనుఁగువచనములకు. ౮౬

క. కాలఁకులు నేలఁకులు మ్రాఁకులు-జాలుఁగాలఁకులు నయ్యెఁ బేను జేనును మీనుం
గొలుపేలఁ జేలు మీలన-నురువగు నిల నచ్చ తెనుఁగు లూహింపంగన్. ౮౭

క. పల్లు విల్లిల్లు నాఁ జనుపలుకులెల్ల-బండ్లు విండ్లిండ్లు నాఁజను బహుత్వ నొందుపఁ
బాడుఁ గుండేలు గోరనుపలుకులెల్లఁ-బాళ్లఁ గుండేళ్లు గోళ్లు నాఁబడు ధరిత్రి.

గీ. వరుస నేయి చేయి వా యనుపలుకుల-తుదలఁ జెక్కఁ జెప్పఁగలు జనించు
బ్రీతి నేతు లనఁగఁ జేతులు వాతులు-నాఁగఁ జెల్లు నెల్లనాలు సండ్రు. ౮౯

గీ. చేయి తాయి దోయనియెడి వీనిబహుత-నోలిఁ దుద లుత్వ మొనఁగూడు వేలుతాలు
దోలు నాఁ డుత్వమిట్టు నద్దునకు పరికి-నెడ్లు పడ్లును నాఁ జను నెఱుఁగవలయు. ౯౦

క. శ్రీ లేకవచన మరయఁగఁ-బాలును దెమ్మెరలు సహజబహువచనంబుల్
మూలాఖ్యయున్నగాఁ బే-ర్కొలోపడు నిట్లు ధాన్యకులముల కెల్లన్. ౯౧

గీ. కొల్లలాళ్లు పళ్లు గోదుమ లనుములు-కొల్లు లనెడు వీనికల్ల నిట్ల
ప్రకటితంబు లయ్యె బహువచనంబులు-నేకవచననియతి యెప్పుడు లేదు. ౯౨

గీ. ప్రాణిపదములు కలిగాఁగఁ బ్రథమ యైన-నరయ నొక్కొక్కచో ద్వితీయార్థము లగు
రా బలంకారములు వ్రాసె రాచకొడుకు-వస్త్రములు దాల్చెనన నెందు పఱిగెఁగాన.

క. ఒనరఁ ద్వితీయయుఁ బంచమి-యును సప్తమియును దలంప నుచితనిమిత్తా
ర్థనియతిఁ జెల్లుం దెలియఁగఁ-దనరి విభక్త్యర్థభేదు లైనకవీంద్రుల్. ౯౪

గీ. విశ్వవిభునిచేత విలసిల్లు సిరి కర-వాలధారవాంఛవలనఁ గలుగు
భూరిసిద్ధి రాజనారాయణునియందుఁ-బొడముఁ గవుల కరివిభూతి యనఁగ. ౯౫

క. పోక చతుర్థీషష్ఠులు-నేకార్థమునందుఁ బలుక నిత్తురు విశ్వ
క్ష్మాకాంతునకుం గృతు లరి-భీకరునకు నిత్తు రిల గవులు పృథ్వీతు లనన్. ౯౬

వ. మఱియు సంధ్రభాషావిభక్తులకుం గల నానార్థంబులు తెలింగింతు, స్థావర తిర్యఙ్మనుష్య పదవిభక్తి యను ప్రథమావిభక్తికిం గ్రమంబున ముకారంబును డుకారంబును, ద్వితీయకు నుకారనికారంబులును, తృతీయకుఁ జేత తోడ యనునవియుఁ, జతుర్థికిం గై కొఱ కనునవియుఁ, బంచమికి వలన పట్టి యుండి కంటె యనునవి యును షష్ఠికిం గికుకారంబులును యొక్క లోపల యనుపదములును, సప్తమికి నందు న యనుపదంబులు నయ్యెఁ దత్ప్రకారంబునకు విభక్తినిరూపణంబు లలవరింతు.

క. ద్రుమమే చెట్రుమముఁ జూచెను-ద్రుమముచేఁ జెప్పె నరుఁడు ద్రుమమునకై యా
ద్రుమమువలన ఫలము ల్లెను-ద్రుమమున కన లేదు పువ్వు ద్రుమమునం దొప్పన్. ౯౭

వ. ఇది యేకవచనవిధి. ౯౯

క. ద్రుమములు ద్రుమములఁ గదిసెను-ద్రుమములచే నీడగలిగె ద్రుమములకై గం
ధము మరి ద్రుమములవలనన్-ద్రుమముల కెలర్చె జాను ద్రుమములయందున్.

వ. ఇట్లు తిర్యక్పదంబులకు యోజించునది. ౧౦౧

క. తనయుఁడు తనయుని గనియెను-తనయునిచేఁ దనయుఁ గొఱకుఁ దనయునివలనన్
దనయునకు ధనము దొరకెను-తనయునియందెల్ల సంచితములు గలుగున్. ౧౦౨

క. తనయులు తనయులఁ బడసిరి-తనయులచేఁ దనయులకయి తనయులవలనం
దనయులకు మేలుగలిగెను-తనయులయం దనఁగ నివి యుదాహరణంబుల్. ౧౦౩

క. కవి యొప్పుఁ గవి భజింతురు-కవిచేఁ గృతు లొప్పు సిరియుఁ గవియా గవులకై
కవివలనఁ గల్గుఁ గీర్తులు-కవితలకుం జెరువులయుఁ గవిపరునందున్. ౧౦౪

క. కవులు నుతింతురు కవులం-గవులచేత (?) గవులకొఱకుఁ గవులవలనఁ ద
త్కవులకుఁ బ్రసిద్ధి యలవడుఁ-గవులందుం గాక కావ్యకల్పన గలదే. ౧౦౫

క. గురుఁ డధికుఁడు గురుఁ దలఁపుము-గురుచేతం దెలిసి భక్తి గొలువు గురునకై
గురువలన మేలు చేకుఱు-గురునకు సరిలేదు విద్య గురునందుండున్. ౧౦౬

క. గురువులుఁ గురులను గొల్తురు-గురువులచే గురులకొలుపు గురువులవలనన్
గురులకు భక్తి దనర్చును-గురువులయందుండు సకలగుణములు నెపుడున్. ౧౦౭

వ. ఇత్తెఱంగున ననుక్తపదంబులయం దొడఁగూర్చునది. ౧౦౮

క. స్థావరతిర్యక్పదములు-వావిడిచి తృతీయమొదలు పురుషాఖ్యలపైఁ
బైవర్ణములో నుత్వము-నావల నిత్వము విభక్తులైదును జెందున్. ౧౦౯

క. సుతుచేత సుతునిచేతను-సుతుఁగొలుచును సుతునికొలుచు సుతువలనం ద
త్సుతునివలన సుతుకొదవును-సుతునికొదవు సుతునియందు సుతునం దనఁగన్. ౧౧౦

గీ. పరఁగఁ గూఁతురుశబ్దంబుపై గుకార-మొక్కపలుకున పైనైన నుండుఁ బాయుఁ
జెక్కుపలుకులపైనైనఁ దక్కి పోవుఁ-గూఁతురుకుఁ గొందఱు గూఁతుగాఁ గోరెనఁగ.

క. కూఁతులచేఁ గూఁతుకిచేఁ-గూఁతుల్కై కూఁతుకొలుచుఁ గూఁతులవలనం
గూఁతులకుఁ దగవు లొసఁగును-గూఁతులయందుండుఁ బ్రీతి గుణవంతులకున్ ౧౧౨

క. ఓకారాదిపదంబులతుదఁ-బాయని నిలుపు పుడిసి తగవిభక్తులు ననుప ము
న్నే యనువునఁ బలింగని-కాయమునకుఁ జెప్పి గల్లకన్నులొలిన్. ౧౧౩

గీ. కడుఁ దుకారమున్న నొవ్వు తెల్లి సంబుద్ధి-ప్రాస్యమైన దీర్ఘమైన నగును
వీరవరుఁడ, సమరవీరుఁడా యనఁగ నా-నిని యనంగ వానినీ యనంగ. ౧౧౪

క. దులు బహువచనంబులయొప్పు-నొలఁగు సంబోధనమున నొజ్జలారా,
బలిభోజనవిధులారా-బాలలారా మిమ్ము జముఁడు గావఁ డనంగన్. ౧౧౫

గీ. ఉవర యూష్మదస్మదుక్తుల నేకవ-చనబహువచనములు సంభవించు
మెఱయు నీవు నేను మీరు మేము నను నా-దేశములు ప్రకృతిఁ గలియునెడల. ౧౧౬

క. నియతుఁడవు నీవు నిన్నును-నియమింతురు సభము లోలయు నీచే నీకై
జయమగు నీవలన దయో-దయమున సిరి నీకు శుభము దగు నీయందున్. ౧౧౭

క. మీ రనఘులు మముఁ గొలుతురు-నేనము మీచేత నురులు చెలువను మీకై
ప్రేమ మొదవు మీవలనను-శ్రీ మీకలరారి యుల్లసిలు మీయందున్. ౧౧౮

క. నేరమ్ముఁ డెసనఁ బలుకుదురు-నారులు నాచేత నెగడె నాకై ప్రియమా
ధారణి నావలనం జెం-పారెను నాకొసఁగుఁ బ్రియము లవి నాయందున్. ౧౧౯

క. మేమెఱుఁగము మము మెచ్చిరి-భామలు మాచేత బ్రదుకఁబడె మాకై ము
న్నేమీరు మావలన వల-దా మక్కువనేయ మాకుఁ దగ మాయందున్. ౧౨౦

సమాసప్రకరణము

క. మొదలిపదాంతవిభక్తిని-విడలుచుఁ దుదిపదము మొదలివర్ణముతోడం
గదిసిన నదికిన శబ్దము-జదువులను సమాస మనఁగఁ జనునంద్రు బుధుల్. ౧౨౧

వ. అది తత్పురుషంబును, కర్మధారయంబును, బహువ్రీహియు నన మూఁడు తెఱంగులం
బ్రవర్తిల్లు, నంధ్రభాషాప్రయోగంబుల నందుఁ దత్పురుషంబులకు నొక్క తెఱం
గెఱింగింతు. ౧౨౨

క. రాచిలుకలు విగడాములు-రాచకొడుకు లంపగములు రాయంచలు నా
రాజనయట్టిసమాసము-లేచుం దత్పురుష మన ననేకం బగుచున్. ౧౨౩

క. వెలిదమ్మి కమ్మఁ దెమ్మెరలు-నలకే లెడకాలు నీలవర్ణము నవపా
టలకుసుమలచే సమాసము-లవవిశేషణ కర్మధారయములు దనరుఁగునన్. ౧౨౪

గీ. ప్రాఁపుఁబోఁడి తలిరుఁబోఁడి ప్రాపిల్లుండు-వాలుఁగంటి సాటివాఁడి మించు
మొలక మాచ్చెకంటి ముక్కంటి యన బహు-వ్రీహి పెక్కునిగుల విస్తరిల్లు. ౧౨౫

వ. మఱియు వీనికి సాధారణలక్షణంబు లొకకొన్ని యెఱింగింతు. ౧౨౬

గీ. కుణిసి యంబుచెప్పఁ గొలలు విశేష-పదముపై నిడగ నుడువుఁ బాయు
నాలుకల్ల నాఁడు నల్లనికనుఁగవ-నల్లకన్నుఁగవ యనంగ నరస. ౧౨౭

క. విదితవిశేషపదాంతము-గదిసి ప్రకారంబు నిలుచుఁ గడ వాల్గన్నుం
బడసి యచ్చుగుండెవఁ బాటు-లాడవు ముకారంబుఁ ద్రోపి యోలిం గృతులన్.

క. గాఢపుమంత్రంబులు నతి-గాఢపుఁగర్మములు సోయఁగపుమాటలు నా
రూఢపుటాలాపంబులు - ప్రౌఢములగు నీసమాసఘటితులయందున్. ౧౨౯

క. ఇలఁ బల్లు ముల్లు విల్లను-హలంతములను నడుమనోట నడఁగును జడ్డల్
పలునరుసయు ములుమోదును - విలుకాఁడు ననంగ నెందు విశ్రుతమగుటన్. ౧౩౦

గీ. వెన్ను కన్ను సన్ననియెడు వీసజడ్డ - లుడుపుఁబొట్టొప్పు సమాసనియోజనములఁ
దనర వెనుగాఁడి కనుదోయి సనుములకలు - నాసమాసంబులొప్పు నానావిధముల.

క. ఆసిట నా నీ తన యను - చో దుత్వము గలుగు షష్ఠి చూపెడునెడలన్
నాదు కళాసంపదయును - నీదువివేకంబుఁ దనదు నిపుణతయు ననన్. ౧౩౨

క. నా నీ తన యనుపలుకుల-తో నడుకు దుకార మపుడు తొలఁగిన దొలఁగుం
బూని సమాసము సంస్కృత-మైనను షష్ఠ్యర్థహేతువై సత్కృతులన్. ౧౩౩

మ. తనసత్యవ్రత శీలంబుఁ దన విద్యాశిల్పనిర్మాణముం
దనవిశ్రాణనకీర్తనంబుఁ దనసత్ప్రస్తుత్యసంతానముల్
తన తేజోమహిమోదయంబుఁ దనయుద్యత్కీర్తివిస్ఫూర్తియుం
దనరం జేర్చెఁ జళుక్యవిశ్వనృపమందారంబు నాఁ జెల్లెడన్. ౧౩౪

క. శ్రీరాజ్ఞవమూఁటురు సం-సారార్ణవఘోష శుభము లొసఁగు మీకనఁగా
వైరిపదం బగుఁ దెనుఁగున-గూరని సంస్కృతముఁ దెనుఁగుఁగూర్పుల చేతన్. ౧౩౫

గీ. అరయ నానీలు హల్లుతో నడుచోట - నొసర నుగ్గును నిసుపయియున్న నుండు
గవులయనుమతి నిజకృతిఁ గానవలయుఁ - జాలవర్ణంబుగఁ జేసిన జడ్డియగును. ౧౩౬

క. అకరి యుక్కరి యనఁగా - నాకర నుక్కరము నాఁగ నక్కరకసకం
బాకీకసకం బన భా-షాకరము పనాసముల కుదాహరణంబుల్. ౧౩౭

గీ. సంస్కృతము లరయ్యఁ దెనుఁగులై వాఁగుఁ గొన్ని
శబ్దములు వానిచందంబుఁ జను నెఱుంగఁ
బనసపండును గుండెలోపలనసంగఁ
గందసుంపలు నాశీరకస్తురినఁగ. ౧౩౮

క. సుమతి నికారోకారాం-తముపై సంస్కృతపదంబు తెనుఁ గూర్పఁగ వే
డిమరీములు వాఁడిశిరం - బమరు మనుష్యాంపుఁ జేర్చు నశ్వంబనఁగన్. ౧౩౯

క. తెనుఁగూర్ప నికారాంతం-బగుసంస్కృతపదము మీఁద నచ్చ తెనుఁగున
న్నిగుడారు పంతికొమ్ములు - జగమెఱుఁగు నరాతిపోరు పంపింబనఁగన్. ౧౪౦

గీ. అత్రిమాము నాఁగ నాలుఁగుగం పనఁ - గొడుకుగోపాలనఁగఁ గొఱను జీలు
నాఁగ రాత్రిపగలు నాఁగ నిట్టి సమాస-ములును గానఁ గవులు తెలియవలయు.

తద్ధితప్రకరణము

క. అది యిడి కాఁ గాఁడఱయన - గరలో నొకకొన్ని చెల్లుఁ దద్ధితపదముల్
పరువడి వాని నెఱుంగుట-పరిపరిజ్ఞాన మంద్రభాషాకవితన్. ౧౪౧

సీ. సూఁడరి ముండరి తూఁపరి కల్లరి కాలరి క్రేలరి కష్టుఁ బనఁగ
నుప్పిఁడి ప్రాయిడి చప్పిడి క్రేసిడి తన్నిడి చిక్కిడి చాకయనఁగ
నీటుకాఁ డడకాఁడు పోటుకాఁ డుదురులాఁ డించులాఁ డెప్పుడు నీరఁ బనఁగఁ
దక్కులాఁ డెక్కువ నిక్కులాఁ డదరులాఁ డెత్తుడు దురాత్మకుం డీలఁడనఁగఁ

దనరు దిత్వము చెందుచుండుటయునంగఁ - బరఁగు పలుకులు తద్ధితపదములయ్యెఁ
దెనుఁగునను వీనిచందంబుఁ దెలియుకవుల-నాద్యగులఁ జేయు రాజనారాయణుండు.

క్రియాప్రకరణము

గీ. అరయవాక్యకదంబోత్తమాంగమునకు - నమితవృత్తులుజగతిఁ గ్రియాపదములు
వాని తెలుఁగులుకవులకు వలయుఁదెలియఁ - గడఁగికాలత్రయప్రసంగములనలన. ౧౪౪

క. ధరఁ బ్రథమమధ్యమోత్తమ - పురుషాఖ్యలఁ గ్రియలు మూఁడు పొలుచుం గాల
స్ఫురణాలను వర్తమానాం - తరభూతభవిష్యదర్థతలఁ ద్రివిధంబుల్. ౧౪౫

గీ. ప్రథమపురుషాఖ్యయన్యార్థపటిమఁ జెప్పు - నగ్రసంస్థితుఁ జెప్పు మధ్యమపురుషము
దగిలి యుత్తమపురుషంబు తన్నుఁ జెప్పు - నేకబహువచనంబుల నెల్లకడల. ౧౪౬

గీ. అగుచున్నకర్తయగు వర్తమానంబు - భూత మనఁగ నయినపూర్వకృత్యము
కడఁగి యంత మీఁదఁ గానున్నయది యగు భవిష్యదర్థమనఁగ విస్తరిల్లు. ౧౪౭

క. ఉచితవిధి విధియు నాశీ-ర్వచనమునను క్రియలు రెండుఁ బ్రథనోక్తిరయి
ప్రచురించుం బురుషత్రయ-వచనంబుల వీని తెలుఁగు వలయుం దెలియన్. ౧౪౮

క. తెలుఁగు క్రియాపదములకును - నలకొను ధాతువులు జనపదవ్యవహారో
క్తులు కాన వానిఁ బేర్కొన-వలదు ప్రయోగములఁ దెలియవలయుఁ దెలుపుదున్. ౧౪౯

వ. ప్రథమపురుషంబునకు వర్తమానార్థంబునందు నేకవచనబహువచనంబులందు నెడి నెద
రులును మధ్యమపురుషంబున నెదవెదరులును, నుత్తమపురుషంబున నెద నెదములును
క్రమంబున నాదేశంబులయ్యెఁ దన్నిరూపణంబు తెలంగింగు. ౧౫౦

క. అరిగెడి నరిగెద రనఁగాఁ - నరిగెద వరిగెద రనంగ నధిపతిపురికై
యరిగెద నరిగెద మనఁగా - బరుసడి నిదివర్తమానఫణితార్థములన్. ౧౫౧

వ. ప్రథమపురుషంబునకు భూతార్థంబునందు నేకవచనబహువచనంబుల నెన్నిరులును
మధ్యమపురుషంబునకు తివి తిరులు, నుత్తమపురుషంబునకు తినితిములును నాదేశంబు
లగుఁ దన్నిరూపణంబు తెల్పెనిన. ౧౫౨

క. చేసెం జేసి రనంగాఁ - జేసితి చేసితి మీరు సిరి నూ కనఁగాఁ
జేసితిఁ జేసితి మనఁగా - భూసురభూతార్థకథనభజన మ్మయ్యెన్. ౧౫౩

వ. ప్రథమపురుషంబునకు భవిష్యదర్థంబునందు నేకవచనబహువచనంబులకు నుదురులును
మధ్యమపురుషంబునకు వుదువురులును, నుత్తమపురుషంబునకు దునుదుములు నపరస
నాదేశంబులయ్యెఁ దన్నిదర్శనం బెట్టిదనిన:— ౧౫౪

క. చేయుం జేయును రనఁగాఁ - జేయుదు చేయుదురు మీరు చిత్తంబలరం
జేయుదుఁ జేయుదు మనఁగా - నాయతముగ నివి భవిష్యదర్థముఁ జెప్పున్. ౧౫౫

క. మొదలం జెప్పిన యది తుద - యది గూడ దేశంబు విధికి నవ్వానములం
బొదలి ప్రథమమధ్యములకుఁ - దుక నుత్తమపురుషమునకుఁ దొంటట్లయగున్. ౧౫౬

క. చేయునది బాధుఁడు ధర్మము - సేయునది బుధులు విశేషసిద్ధక్రియలం
జేయునది నీవు ధర్మము - సేయునది తపంబు మీరు శివునకు ననినన్. ౧౫౭

గీ. ఉనుదురులకుమీఁద నొగిఁ గాఁతయున్న నా-శీర్వచనమునకును జెల్లునరయ
శివము చేయుఁగాత శివుఁడు శోభనము చే-యుదురుగాత మీకుఁ ద్రిదశులనఁగ. ౧౫౮

క. కారయితృ సేయుకృతి నల-రారు ణిజంతంబు దాని కాదేశంబుల్
ధారిణి నింపును నించును - సారముగా నేకవచనపరతికి నయ్యెన్. ౧౫౯

క. తుదబహువచనమునకు నిం-పుదురును నింతురును నయ్యెఁ బాడమియొడల నిం
చుదురును గలుగున్ బ్రబంధా-స్పదములు దేశీయసరణిఁ జనుఁ దెలియంగన్. ౧౬౦

సీ. శ్రీవిశ్వభూపతి చేయించుఁ గ్రతువులు సేయింపుదురు తత్సాత్రిములు సురలఁ
బండంగ నింద్రుండు పరఁగించు వానలు హాలికులు పరగింతురు రథనయము
నెసఁగించు స్థిర శ్రీల నేపారు తద్వృత్తి నరభటు లెసఁగింపుదురు జయంబు
వెలయింపుకీర్తి యవ్విధిని యింపుదు రర్థులెల్లెడఁ బ్రతాపాతిశయము
ననెడు పల్కులచేతి ణిజర్థములకు - నేకవచనబహువచనవాక్యమెఱుఁగ
వలయు నవి పెక్కువిధముల వసుధఁ దెలియ - నఖిలభాషావివేకులై నెగడుకవులు.

క. మహితస్థావరతిర్యగ్ - స్మహిశాదిక్రియలవర్తమానార్థమున
న్విహితమగు నదుదుకారము - సహజంబుగ నేకవచనసంజ్ఞలచోటన్. ౧౬౨

క. పండును భూజము పరువులు - పండెడు రాచిలుక యొప్పఁ బలికెడుఁ జిలుకల్
గండాడెను సతిపతిపైఁ - బండెడుఁ జెక్కింట పతులు పండెడు ననఁగన్. ౧౬౩

క. నిగుడును భూజము సింగము - భగడెదు విటు నాగవనిత పిలువ ననెడుచోఁ
దగుభూతార్థంబున నదు-లగు నాదేశంబు క్రియల నయ్యైయెడలన్. ౧౬౪

గీ. ఒనర నింపు నించు ననియెడు పీనిపై - నుటతలాందనేని నొక్కచోటఁ
బరఁగుఁ గారకాఖ్యపదములై తెనుఁగున - వాని తెలుఁగు లెఱుఁగవలయు బుధులు.

క. కోపింపు కోపించుట - కాపించుట - పసుల నొప్పఁ గాయించుట నా
నేపారు నిట్టిపలుకులు - లోపుగ బహుళములు జగతిలోఁ దెలుఁగఁదగున్. ౧౬౬

గీ. తెలుఁగుఁబలుకులు పునరుక్తిఁబలుకుచోట - గదిసి రెండవపదమున మొదటివ్రాలు
వదలి గిత్వంబు ప్రాసంబు దప్పకుండ - వర్ణములు దీర్ఘహ్రస్వప్రవర్తులనుచు. ౧౬౭

క. పులిగిలి యనఁ గరిగిరి యన - నలిగిలియన నొంటిగింటి యనఁగా బరఁగున్
నలులు గిలు లనఁగ బలసం-తుల మతి గిలవంతు లనఁగఁ దున పరియనుచున్. ౧౬౮

క. స్మరధర గరవరపదములు - పరఁగఁ గ్రియాపదమునొందు పట్టులనెల్ల
న్వరుస గకారము లోపలఁ - జొరనిత్యముపొందుఁ గాక సొంపమునఁ బోడమున్. ౧౬౯

క. స్మరియించె సంస్మరించెను - హరియించె హరించెఁ బూవునంటఁ జరించెం
జరియించె నల్లభునిపతి - వరియించె వరించె నాఁగ వల్లెయగుఁ గృతిన్. ౧౭౦

క. ఇది తెనుఁగున కల్లను జన - పదవిదితం బైన తెలుఁగుపట్టింగుక యా
ల్లిదముగఁ జెప్పితి నంతయు - మది దెలుఁగుం బొసఁగి గ్రాహ్యంబగు నితరముల్. ౧౭౧

మ. లలితన్యోన్యముఖావలోకనము లీలం జేయఁగా లేని యా
విలసత్ప్రాక్కళానుష్టయము లుర్విం బర్వ నేకస్థలిం
గలిగించెం బదవాక్య వేదియగు నలంకారజ్ఞుఁడున్ భూపతీ
జ్జ్వలవిద్యావిభవోన్నతుండు నగువిశ్వాత్మావిభుం డిమ్ములన్. ౧౭౨

మ. కవినాథ్సల్లకళావరిష్ఠుఁడు జగత్కల్యాణవరిష్ఠుఁ డు
త్సవసంపుష్టసుపర్వగర్వుఁడు జయశ్లాఘాప్రగల్భుఁడు నా
ర్జవశీలాదివిశుద్ధవృత్తుఁడు విరాజద్విక్రమాయత్తుఁ డ
స్ఫవిశాలామలకీర్తిపూరుఁడు సతేజస్స్ఫూర్తి డెల్లప్పుడున్. ౧౭౩

క. శ్రీమన్మరుకస్వామి - ముమ్మడుంపలవిభుఁడు సకలసంగ్రామజయ
శ్రీమంతుఁడు సంతతసత్-సామంతుఁడు కామినీసంతుఁడు లీలన్. ౧౭౪

తరళ. బిరుదమిత్రుఁడు భిన్నశత్రుఁడు పాండ్రపుత్రుఁడు భూమినీ
శ్వరకులేశుఁడు మానవేశుఁడు వాహినీశుఁడు విక్రమ
స్ఫురణరాముఁడు మూర్తకాముఁడు పూర్ణసోముఁడు కీర్తులం
బరఁగుచుండెడు మా సుధాకరభానుతారకవిశ్రుతిన్. ౧౭౫

గద్యము

ఇది శ్రీమదుమారమణచరణారవిందవందన గోవిందామాత్యనందన
వివిధబుధవిధేయ విన్నకోట పెద్దయనామధేయవిరచితంబైన
కావ్యాలంకారచూడామణి యనునలంకారశాస్త్రంబు
నందు నంధ్రభాషావిశేష సంధిసమాసదేశీయ
ప్రయోగక్రియానిరూపణలక్షణ సముద్దేశం
బన్నది నవమోల్లాసము.